LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రెడ్డి

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,206 | పేజీలు -12 | శుక్రవారం - 21 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094




## ఇందిరమ్మ ఇండ్ల రెండో విడతకు వేగంగా కసరత్తు..

## వచ్చే నెల 15 నాటికి ఇళ్ల లబ్ధిదారులకు పత్రాలు

ఒక్కో నియోజకవర్గంలో 2,500 మందికి కేటాయింపులు

హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడత లబ్ధిదారులను సెప్టెంబరు 15 నాటికి ఎంపిక చేసి, మంజూరు పత్రాలు అందించేలా హౌసింగ్ కార్పొరేషన్ ఏర్పాట్లు చేస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే 2.50 లక్షల ఇళ్లను పేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. క్యూర్ పరిధి

మిగతా 2 లో

## 'స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నారు'.. కాంగ్రెస్‌పై అమిత్ షా ఫైర్

1937 నిర్ణయం దేశ విభజనకు బీజం వేసిందన్న అమిత్ షా


2లో

ఆ నిర్ణయంతో ద్విజాతి సిద్ధాంతానికి బలం వచ్చిందని విమర్శ

బంకించంద్రుడి రచనను కాంగ్రెస్ అవమానిస్తోందని షా ఆరోపణ


2లో

## ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే బ్రిడ్జిపై 100 కి.మీ వేగంతో వందే భారత్.. ఇదే తొలిసారి

- చీనాబ్ రైల్ బ్రిడ్జిపై తొలిసారి వందే భారత్ 100 కి.మీ వేగం
- కత్రా-బనిహాల్ మధ్య 111 కిమీ మార్గంలో గరిష్ఠ వేగం
- గతంలో ఈ మార్గంలో గరిష్ఠ వేగం 75-85 కి.మీ మాత్రమే
- వేగం పెరగడంతో తగ్గిన ప్రయాణ సమయం
- కశ్మీర్‌లో పర్యాటకం, వాణిజ్యానికి ఊతం


2లో

## 22ఏ భూముల సమస్యకు ఫాస్ట్‌ట్రాక్ పరిష్కారం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్లు జరిగేలా చూడాలి
- గతంలో రిజిస్ట్రేషన్లు, రికార్డుల్లో వివరాలను సమీక్షించిన తరువాతే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం
- రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేకపోతే దరఖాస్తుదారులకు స్పష్టంగా వెల్లడించాలి


2లో

## గ్రూప్-1పై విచారణకు మేము రెడీ.. డీఎస్సీపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా?

- ★ చంద్రబాబుకు జగన్ సవాల్
- ★ గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల, ప్రిలిమ్స్ టీడీపీ హయాంలోనే జరిగాయని వెల్లడి
- ★ హైకోర్టు ఆదేశాలతోనే మాన్యువల్ మూల్యాంకనం చేశామని స్పష్టీకరణ
- ★ హాయ్‌ల్యాండ్‌లో మూల్యాంకనం జరగలేదని, సిట్ దర్యాప్తుపై విమర్శలు

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. డీఎస్సీ అక్రమాల నుంచి కుమారుడు నారా లోకేశ్‌ను కాపాడుకునేందుకే, ఏపీపీఎస్సీ గ్రూప్-1 పోస్టుల భర్తీపై చంద్రబాబు

## 'శుద్ధీకరణ' ఘటనపై ఖర్గే ఆవేదన.. పార్టీ నేతల మౌనంపై అసంతృప్తి


2లో

హల్ద్వానీ శుద్ధీకరణ ఘటనపై సీడబ్ల్యూసీలో ఖర్గే ఆవేదన

తనకు పార్టీ నేతల నుంచి తగిన మద్దతు రాలేదని అసంతృప్తి



2లో

## దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి.. మన మధ్య బలమైన సహకారం అవసరం

- డ్రగ్స్ రహిత దక్షిణ భారతం కోసం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపు
- ఆర్థిక కూటమిగా ఏర్పడి ప్రయోజనాలు కాపాడుకోవాలని సూచన
- నీట్ రద్దు, డీలిమిటేషన్‌పై హామీ ఇవ్వాలని కేంద్రానికి డిమాండ్

తమిళనాడు: డ్రగ్స్ రవాణాపై ఉమ్మడి పోరాటం, ఆర్థిక కారిడార్ల నిర్మాణం, బ్లూ ఎకానమీ విస్తరణ, దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి ప్రయోజనాల పరిరక్షణ కోసం అన్ని రాష్ట్రాలు సహకారంతో ముందుకు సాగాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పిలుపునిచ్చారు.

## విభజన సమస్యల పరిష్కారానికి

# కేంద్రం చొరవ చూపాలి

### మహాబలిపురంలో జరిగిన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం

- ★ సదరన్ జోనల్ కౌన్సిల్‌లో చంద్రబాబు ప్రసంగానికి దక్షిణాది సీఎంల ప్రశంసలు
- ★ దక్షిణాది అభివృద్ధికి బ్లూప్రింట్ సమర్పించిన సీఎం చంద్రబాబు
- ★ కుప్పం మీదుగా బుల్లెట్ ట్రైన్, గోదావరి-కావేరి అనుసంధానంపై కీలక ప్రతిపాదనలు
- ★ చంద్రబాబు ప్రసంగంపై దక్షిణాది సీఎంల ప్రశంసలు



అమరావతి: కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన మహాబలిపురంలో జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దక్షిణాది రాష్ట్రాల సమగ్రాభివృద్ధికి సంబంధించిన ఒక స్పష్టమైన బ్లూప్రింట్‌ను ఆవిష్కరించారు. సహకారం, సమన్వయంతోనే దక్షిణాది రాష్ట్రాలు ఆర్థికంగా పురోగమించగలవని మిగతా 2 లో

## అక్టోబర్ 1 నుంచి ఎస్‌బీఐ కొత్త రూల్.. ఐదోసారి డబ్బు తీస్తే..!



2లో

అక్టోబర్ 1 నుంచి బీఎస్‌బీడీ ఖాతాలకు కొత్త నిబంధనలు

నెలలో నాలుగు నగదు ఉపసంహరణలు మాత్రమే ఉచితం

ఐదో ఉపసంహరణ నుంచి రూ.15తో పాటు జీఎస్టీ

## విద్యాహక్కు చట్టం కింద

# లక్ష దాటిన ప్రవేశాలు..

### 2022-26 మధ్య ప్రైవేట్ పాఠశాలల్లో 1,04,046 మందికి అవకాశం

ప్రజా ప్రభుత్వ ఘనతన్న మంత్రి లోకేశ్

ప్రజా ప్రభుత్వ పాలనలో విద్యాహక్కు చట్టం కింద ప్రవేశాలు బాగా పెరిగాయన్న మంత్రి

2022-23లో కేవలం 2,203గా ఉన్న ప్రవేశాలు, 2024-25లో 29 వేలకు చేరిక

ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా అడ్మిషన్ల ప్రక్రియ చేపడుతున్నామని వెల్లడి

ఆర్టీఈపై విస్తృత ప్రచారం, అవగాహన కల్పించడమే ఇందుకు కారణమని వివరణ



అమరావతి: రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ) అమలులో గణనీయమైన పురోగతి సాధించామని, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థుల ప్రవేశాలు భారీగా పెరిగాయని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. మిగతా 2 లో


2లో

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ.. దర్శనానికి 18 గంటల సమయం

- శిలాతోరణం వరకు విస్తరించిన సర్వదర్శనం క్యూలైన్లు
- నిన్న స్వామివారిని దర్శించుకున్న 76,464 మంది భక్తులు
- హుండీ ద్వారా రూ. 4.94 కోట్ల ఆదాయం

## రాహుల్ గాంధీకి

# హరీశ్ రావు లేఖ..

- పొంగులేటిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్
- 22ఏ పేరుతో రెవెన్యూ శాఖలో దందాలు, వేధింపులు సాగుతున్నాయన్న హరీశ్
- ప్రైవేట్ ఆస్తులపై కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని మండిపాటు




హైదరాబాద్: తెలంగాణలోని రెవెన్యూ శాఖలో నిషేధిత భూముల (22ఏ) పేరుతో బహిరంగంగా దందాలు, వేధింపులు మిగతా 2 లో

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## గ్రూప్-1పై విచారణకు మేము రెడీ.. డీఎస్సీపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా?

### చంద్రబాబుకు జగన్ సవాల్

మొదటి పేజి తరువాయి

ఏపీపీఎస్సీ గ్రూప్-1 పోస్టుల భర్తీపై చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. గ్రూప్-1 వ్యవహారంపై సీబీఐ విచారణకు తాము సిద్ధంగా ఉన్నామని, డీఎస్సీ కుంభకోణంపై సీబీఐ విచారణకు చంద్రబాబు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. డీఎస్సీపై దర్యాప్తు చేయాలని ఇప్పటికే కేంద్రాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ గురించి వివరించారు. 2019 ఎన్నికలకు ముందు అప్పటి టీడీపీ ప్రభుత్వమే హడావిడిగా ఈ నోటిఫికేషన్ ఇచ్చిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే మే 26న ప్రిలిమ్స్ పరీక్ష కూడా పూర్తయిందని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రిలిమ్స్ ఫలితాలు ప్రకటించి, 2020 డిసెంబర్‌లో మెయిన్స్ నిర్వహించామని తెలిపారు. టీడీపీ హయాంలోనే జరిగిన పరీక్షల్లో ఎంపికైన వారికి ఇప్పుడు రాజకీయ రంగు పులమడం దారుణమని అన్నారు. కోవిడ్ కారణంగా మూల్యాంకనం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో ఏపీపీఎస్సీ కమిషన్ డిజిటల్ మూల్యాంకనానికి నిర్ణయం తీసుకుందని, అయితే దీనిపై కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారని జగన్ వివరించారు. నోటిఫికేషన్‌లో పేర్కొననందున, హైకోర్టు ఆదేశాల మేరకు డిజిటల్ మూల్యాంకనాన్ని పూర్తిగా పక్కనపెట్టి, మాన్యువల్ పద్ధతిలోనే జవాబు పత్రాలను దిద్దామని స్పష్టం చేశారు. ఆ మార్కుల ఆధారంగానే 163 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చామని, ఈ ప్రక్రియ మొత్తం హైకోర్టు పర్యవేక్షణలోనే జరిగిందని తెలిపారు. ఇప్పుడు సంబంధం లేని డిజిటల్ మూల్యాంకనంపై ఆరోపణలు చేయడం కేవలం ఉద్యోగుల జీవితాలతో ఆడుకోవడమేనని విమర్శించారు. గ్రూప్-1 మూల్యాంకనం హాయ్‌ల్యాండ్‌లో జరిగిందంటూ చేస్తున్న ప్రచారాన్ని జగన్ తీవ్రంగా ఖండించారు. అక్కడ ఎలాంటి మూల్యాంకనం జరగలేదని, ఈ విషయాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం నియమించిన సిట్ కూడా హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొందని గుర్తుచేశారు. తమపై బురద జల్లేందుకు దర్యాప్తు బృందాలను వాడుకోవడం చంద్రబాబుకు అలవాటేనని ఆరోపించారు. నాలుగేళ్లుగా ఉద్యోగాలు చేస్తున్న వారిపై విషం కక్కుతూ, వారి భవిష్యత్తును నాశనం చేయాలని చూడటం సరికాదని జగన్ హితవు పలికారు. ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా చివరకు నిజమే గెలుస్తుందని ఆయన అన్నారు.

## శాసనమండలిలో మంత్రి లోకేశ్ ప్రవేశపెట్టిన 5 బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో పలు కీలక బిల్లులకు ఆమోదం లభించింది. రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ 5 ముఖ్యమైన బిల్లులను సభలో ప్రవేశపెట్టగా, మండలి వాటిని ఏకగ్రీవంగా ఆమోదించింది. విద్యా, గ్రంథాలయ, నైపుణ్యాభివృద్ధి రంగాలలో సంస్కరణల లక్ష్యంగా ప్రభుత్వం ఈ బిల్లులను రూపొందించింది. నేడు జరిగిన శాసనమండలి సమావేశంలో మంత్రి లోకేశ్ ఈ బిల్లులను సభ ముందు ఉంచారు. మండలి ఆమోదించిన బిల్లులలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ గ్రంథాలయాల సవరణ బిల్లు-2026, ఏపీ ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ సవరణ బిల్లు ఉన్నాయి. వీటితో పాటు ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ సవరణ బిల్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాసంస్థల (ఉపాధ్యాయుల కేడర్‌లో రిజర్వేషన్) సవరణ బిల్లులను కూడా సభ ఆమోదించింది. రాష్ట్రంలో కొత్తగా ప్రైవేటు నైపుణ్య విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించిన ఏపీ ప్రైవేటు నైపుణ్య విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ బిల్లుకు కూడా మండలి ఆమోదముద్ర వేసింది. ఈ బిల్లులకు సభ్యులందరూ మద్దతు తెలపడంతో ఏకగ్రీవంగా ఆమోదం పొందినట్లు ప్రకటించారు.

## ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే బ్రిడ్జిపై 100 కి.మీ వేగంతో వందే భారత్.. ఇదే తొలిసారి

ఢిల్లీ: ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెనగా పేరున్న చీనాబ్ రైల్ బ్రిడ్జిపై తొలిసారిగా వందే భారత్ రైలు గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించింది. కత్రా-బనిహాల్ రైలు మార్గంలో గరిష్ఠ వేగ పరిమితిని 100 కిలోమీటర్లకు పెంచేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ఈ వేగంతో రైలు నడిచింది. జమ్మూ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఉచిత్ సింఘాల్ గురువారం ఈ విషయాన్ని వెల్లడించారు. వేగం పెరగడంతో ప్రయాణ సమయం తగ్గడంతో పాటు జమ్మూ-కశ్మీర్ మధ్య రైలు కనెక్టివిటీ మరింత మెరుగుపడుతుందని తెలిపారు. శ్రీ మాతా వైష్ణోదేవి కత్రా నుంచి బనిహాల్ వరకు ఉన్న 111 కిలోమీటర్ల కొత్త బ్రాడ్‌గేజ్ రైలు మార్గంలో రైళ్లను గరిష్ఠంగా గంటకు 100 కిలోమీటర్ల వేగంతో నడిపేందుకు అనుమతి లభించింది. ఇంతకుముందు కత్రా-సంగల్దాన్ మార్గంలో గరిష్ఠ వేగం 85 కిమీ, సంగల్దాన్-బనిహాల్ మార్గంలో 75 కి.మీగా ఉండేది. అన్ని నిర్దేశిత భద్రతా ప్రమాణాలను పరిశీలించిన తర్వాతే వేగాన్ని పెంచేందుకు అనుమతి ఇచ్చినట్లు నార్తర్న్ రైల్వే తెలిపింది. కొత్త వేగ పరిమితితో కత్రా నుంచి బనిహాల్ మధ్య ప్రయాణ సమయం మరింత తగ్గనుంది. దీంతో ప్రయాణికులకు వేగవంతమైన, సురక్షితమైన, సౌకర్యవంతమైన రైలు ప్రయాణం అందుబాటులోకి వస్తుందని రైల్వే అధికారులు తెలిపారు. రైలు కనెక్టివిటీ మెరుగుపడటంతో పర్యాటకం, వాణిజ్యం, స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు కూడా ఊతం లభించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. జమ్మూ-కశ్మీర్‌లోని చీనాబ్ రైల్ బ్రిడ్జి ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెనగా గుర్తింపు పొందింది. ఇది చీనాబ్ నదీ మట్టానికి 359 మీటర్లు (1,178 అడుగులు) ఎత్తులో నిర్మించారు. ఈ వంతెన ఈఫిల్ టవర్ కంటే 35 మీటర్లు ఎత్తులో ఉండటం విశేషం. దీని పొడవు సుమారు 1,315 మీటర్లు. ఉక్కు, కాంక్రీట్‌తో నిర్మించిన ఈ ఆర్చ్ బ్రిడ్జి బలమైన గాలులు, భూకంపాలను తట్టుకునేలా రూపొందించారు.

## 'శుద్ధీకరణ' ఘటనపై ఖర్గే ఆవేదన.. పార్టీ నేతల మౌనంపై అసంతృప్తి

ఢిల్లీ: ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో తన సభ జరిగిన ప్రదేశాన్ని శుద్ధి చేయడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనను ఖండిస్తూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ)లోని పలువురు నేతలు బహిరంగంగా స్పందించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలను ఉటంకిస్తూ ఎన్డీటీవీ వెల్లడించింది. ఆగస్టు 8న హల్ద్వానీలోని రామ్‌లీలా మైదానంలో ఖర్గే 'విజయ్ శంఖనాద' సభలో పాల్గొన్నారు. రెండు రోజుల తర్వాత ఆగస్టు 10న 'శ్రీరామ్ సేన'కు చెందిన కార్యకర్తలు అక్కడ శుద్ధి హోమం నిర్వహించారు. ఈ ఘటనపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. ఢిల్లీలో బుధవారం జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో ఖర్గే ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు సమాచారం. ఘటన జరిగిన తర్వాత పలువురు సీడబ్ల్యూసీ సభ్యులు తనకు బహిరంగంగా మద్దతు ఇవ్వలేదని ఆయన బాధపడ్డారని పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే ఖర్గే ఎవరినీ ప్రత్యేకంగా పేరుపెట్టి విమర్శించలేదని సమాచారం. కొందరు సీనియర్ నేతలు ఈ ఘటనపై గట్టిగా స్పందించకపోవడంపై ఆయన అసంతృప్తిగా ఉన్నట్లు సమావేశంలో వ్యవహరించిన తీరును బట్టి తెలుస్తోందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ అంశాన్ని ఖర్గే గురువారం రాజ్యసభలో కూడా ప్రస్తావించారు. హల్ద్వానీలో తన సభ వేదికను శుద్ధి చేయడం తనను అవమానించినట్లుగా అనిపించిందని అన్నారు. "నన్ను రక్షించండి అని ఎవరినీ అడగలేదు. నాకు పోరాడే శక్తి ఉంది. పోరాడుతూనే ఉంటాను. కానీ హల్ద్వానీలో వేదికను శుద్ధి చేయడం వల్ల అంటరానితనం బాధను అనుభవించాను" అని ఖర్గే పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులపై అంటరానితనం నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఖర్గే వ్యాఖ్యలపై రాజ్యసభలో కేంద్ర మంత్రి జేపీ నడ్డా స్పందించారు. హల్ద్వానీ ఘటన దురదృష్టకరమని అన్నారు. ఈ ఘటనలో బీజేపీ నేతలు, కార్యకర్తలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. దీనిపై విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు. మరోవైపు కాంగ్రెస్ మాత్రం శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించిన వారికి బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌తో సంబంధాలు ఉన్నాయని ఆరోపించింది. ఈ ఘటన వెనుక దళితుల పట్ల వివక్షతో కూడిన ఆలోచనా ధోరణి ఉందని విమర్శించింది. బీజేపీ మాత్రం ఆ కార్యక్రమానికి దూరంగా ఉంటూ శుద్ధీకరణ చర్యను ఖండించింది.

## రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ.. పొంగులేటిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్

హైదరాబాద్: తెలంగాణలోని రెవెన్యూ శాఖలో నిషేధిత భూముల (22ఏ) పేరుతో బహిరంగంగా దందాలు, వేధింపులు సాగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సంచలన బహిరంగ లేఖ రాశారు. ఈ అక్రమాలకు కేంద్ర బిందువుగా ఉన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. చట్టప్రకారం నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లు అడ్డుకోవాల్సిన 22ఏ నిబంధనను, ప్రైవేట్ ఆస్తులపై కావాలనే కృత్రిమ వివాదాలు సృష్టించి డబ్బులు గుంజడానికి వాడుకుంటున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ నుంచి ప్రారంభించి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో హెచ్ఎండీఏ (ఎవీణూ) అనుమతులు ఉన్న వేలాది ప్లాట్లు, నివాసాలను ఏకపక్షంగా నిషేధిత జాబితాలో చేర్చి సామాన్యులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితమే క్రమబద్ధీకరించిన అర్బన్ ల్యాండ్ సీలింగ్ (ఖూజ) భూములను, క్లియర్ రిజిస్టర్డ్ పత్రాలు ఉన్న ఆస్తులను మళ్లీ నిషేధిత జాబితాలో చేర్చడం తీవ్ర దుర్మార్గమని విమర్శించారు. రెవెన్యూ శాఖలో ఏకంగా 30 శాతం కమీషన్ల రాకెట్ నడుస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. ఒకసారి 22ఏ జాబితాలో పెట్టిన భూములను మళ్లీ తొలగించాలంటే మార్కెట్ విలువలో 30 శాతం కమీషన్లు ఇవ్వాలని దళారులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేకించి ఓఆర్ఆర్ పరిసరాల్లో ఉన్న అత్యంత విలువైన భూములను బ్లాక్ చేసి, రాజకీయ పలుకుబడి ఉన్న బినామీ సంస్థలతో 50:50 జాయింట్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్లకు ఒప్పుకోవాలని యజమానులపై ఒత్తిడి తెస్తున్నారని ధ్వజమెత్తారు. యాదాద్రి జిల్లాలో 40 వేల ఎకరాలను ఈ జాబితాలో పెట్టారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా బయటపెట్టినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 22ఏ జాబితాలో కొత్తగా చేర్చిన, అలాగే తొలగించిన ప్రతి భూమి వివరాలపై హైకోర్టు మాజీ న్యాయమూర్తితో స్వతంత్ర విచారణ, ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించాలని కోరారు. జిల్లాల వారీగా ఈ నిషేధిత భూముల జాబితాను పబ్లిక్ డొమైన్‌లో ఉంచి పారదర్శకత నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఒక అవినీతి మంత్రిని కాపాడేందుకు ప్రజల నమ్మకాన్ని పణంగా పెడుతున్నారని, రాహుల్ గాంధీ వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# విభజన సమస్యల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలి



అమరావతి: కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన మహాబలిపురంలో జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దక్షిణాది రాష్ట్రాల సమగ్రాభివృద్ధికి సంబంధించిన ఒక స్పష్టమైన బ్లూప్రింట్‌ను ఆవిష్కరించారు. సహకారం, సమన్వయంతోనే దక్షిణాది రాష్ట్రాలు ఆర్థికంగా పురోగమించగలవని ఆయన ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఏపీ, కర్ణాటక, తమిళనాడును అనుసంధానిస్తూ కుప్పం మీదుగా బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అమరావతి-బెంగళూరు-చెన్నై నగరాలను కలుపుతూ సమగ్ర రవాణా వ్యవస్థ, దక్షిణాది రాష్ట్రాల మధ్య ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్ అవసరమని సూచించారు. దేశ జీడీపీలో దాదాపు 31% వాటా ఉన్న దక్షిణాది రాష్ట్రాలు, 'వికసిత్ భారత్' నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని, 2047 నాటికి 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తిరుపతి నుంచి కాశీ, అయోధ్య, చార్‌ధామ్ వరకు ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని కూడా కోరారు.

గోదావరి-కావేరి అనుసంధానంపై కీలక సూచన

గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో 500 టీఎంసీల నీటిని మళ్లించవచ్చని, తద్వారా తమిళనాడు తాగు, సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చంద్రబాబు వివరించారు. ఈ విషయంలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నదుల అనుసంధాన ప్రాజెక్టులకు కాలపరిమితితో కూడిన డీపీఆర్‌లు, అనుమతులు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరారు.

విభజన సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి

అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను కూడా ఆయన కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. 12 ఏళ్లుగా విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సంస్థల విభజన పూర్తికాలేదని, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం వేగంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం, సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి ప్రాజెక్టులకు కేంద్రం అందిస్తున్న సహకారాన్ని ప్రస్తావించారు. దుగరాజపట్నం పోర్టు, రిఫైనరీ, విశాఖ-విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగంపై ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి. "సీనియర్ నాయకుడిగా చంద్రబాబు విశాల దృక్పథంతో అన్ని రాష్ట్రాల అభివృద్ధి గురించి మాట్లాడారు" అని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కొనియాడారు.

## 'స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నారు'.. కాంగ్రెస్‌పై అమిత్ షా ఫైర్

ఢిల్లీ: వందేమాతరం విషయంలో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. పార్టీ కార్యక్రమాల్లో వందేమాతరం తొలి రెండు చరణాలనే పాడాలన్న నిర్ణయంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇది సాధారణ నిర్ణయం కాదని.. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను అవమానించడమేనని ఆరోపించారు. 1937లో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాన్ని మళ్లీ అమలు చేయడం ద్వారా అప్పటి తప్పిదాన్ని పునరావృతం చేస్తోందని విమర్శించారు. "1937లో ముస్లిం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ వందేమాతరాన్ని రెండు భాగాలుగా చేసింది. అదే దేశ విభజనకు బీజం వేసింది. అక్కడి నుంచి ద్విజాతి సిద్ధాంతానికి బలం వచ్చింది. చివరకు దేశం విడిపోయి పాకిస్థాన్ ఏర్పడింది" అని షా ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ మళ్లీ అదే నిర్ణయాన్ని అమలు చేస్తోందని అన్నారు. బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిందని షా పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ బంకించంద్రుడి గొప్ప రచనను మాత్రమే కాదు.. "వందేమాతరం" అంటూ ఉరికంబాలు ఎక్కిన లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధులను కూడా అవమానిస్తోందని విమర్శించారు. ఎన్నో ఏళ్లు జైళ్లలో గడిపిన వీరుల త్యాగాలను కూడా విస్మరిస్తోందని అన్నారు. వందేమాతరం రచనకు 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చారిత్రక తప్పిదాన్ని సరిదిద్దే ప్రయత్నం చేసిందని షా తెలిపారు. దేశ ఐక్యతను మరింత బలోపేతం చేసేందుకు పూర్తి వందేమాతరాన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో పాడేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. దీనికి అధికారిక మార్గదర్శకాలు కూడా జారీ చేశామని వెల్లడించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ మాత్రం పార్లమెంట్ నిర్ణయాన్ని కాదని.. 1937 నాటి పార్టీ తీర్మానాన్ని అమలు చేస్తోందని షా విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ బుజ్జగింపు రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. దేశ ప్రజలు ఈ నిర్ణయాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన 80 ఏళ్ల తర్వాత కూడా ఇలాంటి నిర్ణయాలను దేశ ప్రజలు సహించబోరని అన్నారు. కాగా, కాంగ్రెస్ మాత్రం తమ నిర్ణయాన్ని సమర్థించింది. 1937లో మహాత్మా గాంధీ, నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్, సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్ తదితర అగ్రనేతలు ఉన్న సమయంలో తీసుకున్న నిర్ణయాన్నే ఇప్పుడు పాటిస్తున్నామని కేసీ వేణుగోపాల్ తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో తొలి రెండు చరణాలనే పాడతామని స్పష్టం చేశారు. వందేమాతరం, జాతీయ గీతం తమకు భావోద్వేగ అంశాలని.. బీజేపీ మాత్రం దీనిని రాజకీయ అంశంగా మార్చిందని విమర్శించారు.

## అక్టోబర్ 1 నుంచి ఎస్‌బీఐ కొత్త రూల్.. ఐదోసారి డబ్బు తీస్తే..!

ఢిల్లీ: ఎస్‌బీఐలో బేసిక్ సేవింగ్స్ ఖాతా ఉందా? అయితే అక్టోబర్ 1 నుంచి నగదు తీసుకునేటప్పుడు లెక్క చూసుకోవాల్సిందే. నెలలో నాలుగు సార్లు మాత్రమే ఉచితంగా నగదు తీసుకోవచ్చు. ఐదోసారి తీసుకుంటే రూ.15తో పాటు జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. ఈ కొత్త నిబంధన సాధారణ సేవింగ్స్ ఖాతాలన్నింటికీ కాదు. ఎస్‌బీఐ 'బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్' (బీఎస్‌బీడీ) ఖాతాదారులకు మాత్రమే వర్తిస్తుంది. నాలుగు ఉచిత నగదు ఉపసంహరణల్లో ఎస్‌బీఐ ఏటీఎంలు, ఇతర బ్యాంకుల ఏటీఎంలు, బ్యాంకు శాఖలు, ఏఈపీఎస్ ద్వారా తీసుకునే నగదు కూడా లెక్కలోకి వస్తుంది. మొత్తం నాలుగు సార్లు ఉచితంగా తీసుకున్న తర్వాత, అదే నెలలో మరోసారి నగదు తీసుకుంటే రూ.15తో పాటు జీఎస్టీ వసూలు చేస్తారు. కొత్త నిబంధనలు 2026 అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయని ఎస్‌బీఐ తెలిపింది. ఇప్పటివరకు నాలుగు ఉచిత లావాదేవీల లెక్కలో డిజిటల్ లావాదేవీలకు మినహాయింపు ఉండేది. తాజా మార్పుతో ఆ మినహాయింపును తొలగించారు. దీంతో బీఎస్‌బీడీ ఖాతాదారులు నెలవారీ లావాదేవీలపై మరింత జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. బీఎస్‌బీడీ ఖాతాకు కనీస నిల్వ నిబంధన లేదు. చెక్‌బుక్ సదుపాయం ఉండదు. రూపే ఏటీఎం-కమ్ డెబిట్ కార్డు ఉచితంగా ఇస్తారు. ఈ ఖాతా ఉన్నవారు ఎస్‌బీఐలో మరో సేవింగ్స్ ఖాతా కలిగి ఉండరాదని బ్యాంకు స్పష్టం చేసింది.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ.. దర్శనానికి 18 గంటల సమయం

తిరుపతి: తిరుమల శ్రీవారి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లన్నీ పూర్తిగా నిండిపోవడంతో, సర్వదర్శనం క్యూలైన్లు వెలుపల వరకు విస్తరించాయి. ప్రస్తుతం క్యూలైన్లు శిలాతోరణం వరకు చేరుకోవడంతో తిరుమల కొండపై భక్తుల రద్దీ ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతోంది. టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు శ్రీవారి దర్శనం లభించేందుకు సుమారు 18 గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉంటున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టీటీడీ యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేస్తోంది. భక్తులకు తాగునీరు, అల్పాహారం వంటి సౌకర్యాలను సిబ్బంది నిరంతరం పంపిణీ చేస్తున్నారు. మరోవైపు, నిన్న (బుధవారం) శ్రీవారిని మొత్తం 76,464 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 36,913 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. ఒక్కరోజే శ్రీవారి హుండీ ద్వారా రూ.4.94 కోట్ల ఆదాయం సమకూరినట్లు టీటీడీ అధికారులు తెలిపారు. వారాంతం సమీపిస్తుండటంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## 22ఏ భూముల సమస్యకు ఫాస్ట్‌ట్రాక్ పరిష్కారం

హైదరాబాద్: నిషేధిత జాబితా 22ఏ లోని భూముల సమస్యలను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరిస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం వివరాలను వెల్లడించింది. ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. రెవెన్యూశాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లను ఫోన్లో సంప్రదించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్లు జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు. 22ఏ జాబితాలో చిక్కుకున్న ప్రైవేటు భూములకు సంబంధించి.. ప్రస్తుత వాస్తవ పరిస్థితి, హక్కుదారుల వద్ద ఉన్న పత్రాలు, గతంలో రిజిస్ట్రేషన్లు, రికార్డుల్లో వివరాలను సమీక్షించిన తరువాతే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేకపోతే దరఖాస్తుదారులకు స్పష్టంగా వెల్లడించాలని మంత్రి ఆదేశించినట్లు తెలిసింది. మరోవైపు.. సమస్య పరిష్కారమైన చోట సబ్‌రిజిస్ట్రార్లు ప్రజలకు ఫోన్ ద్వారా సమాచారమిస్తూ.. వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచిస్తున్నారు.

### బాలానగర్ పరిధిలో...

'బాలానగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని సర్వే నంబర్లు 101/1, 101/2, 102, 108, 109, 112, 81లో 3 వేల చ.మీ. స్థలంపై 22ఏ నిషేధం తొలగిపోయింది. ఈ సర్వే నంబర్లలోని భూములకు రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు' అని బాలానగర్ సబ్‌రిజిస్ట్రార్ వెల్లడించారు.

### పోచారం గ్రామంలోని సర్వే నం.50లో...

'పోచారం గ్రామంలోని సర్వే నం.50ను ఏపీ హౌసింగ్ బోర్డు భూమిగా పేర్కొంటూ గతేడాది డిసెంబరులో 22ఏలో చేర్చడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఇటీవల కలెక్టర్ నుంచి క్లియరెన్సు రావడంతో రిజిస్ట్రేషన్లు చేస్తున్నాం' అని నారపల్లి సబ్‌రిజిస్ట్రార్ సునీల్ తెలిపారు.

### కూకట్‌పల్లి అడ్డగుట్ట సొసైటీలో..

తమ సొసైటీలోని 300 ప్లాట్లను నిషేధిత జాబితా నుంచి తొలగించిట్లు అధికారులు వెల్లడించారని కూకట్‌పల్లి అడ్డగుట్ట సొసైటీ చక్రపాణి తెలిపారు. "సొసైటీలోని నంబరు 80సీలోని 250 గజాల స్థలాన్ని నెలరోజుల క్రితం కొనుగోలు చేశా. రిజిస్ట్రేషన్‌కు వెళ్తే 22ఏలో ఉందని తిరస్కరించారు. ఇప్పుడు దానికి ప్రభుత్వం పరిష్కారం చూపడంతో... మంగళవారం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ఫోన్ వచ్చింది. బుధవారం రిజిస్ట్రేషన్ పూర్తయింది' అని వివరించారు.

## 'ఇందిరమ్మ' రెండో విడతకు వేగంగా కసరత్తు

మొదటి పేజి తరువాయి

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే 2.50 లక్షల ఇళ్లను పేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. క్యూర్ పరిధి మినహాయించి రాష్ట్రంలోని 100 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 2,500 చొప్పున ఇళ్లను నిర్మించి ఇవ్వనుంది. రాష్ట్రవ్యాప్తంగా 50 వేల మంది వరకు గుడిసెల్లో నివసిస్తున్నట్లు అధికారుల సర్వేలో తేలింది. రెండో విడతలో వీరందరికీ మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అలాగే, 'రూఫ్ పునఃప్రారంభం' అనే కొత్త పథకం పేరుతో నియోజకవర్గానికి 700 చొప్పున 70 వేల ఇళ్లు మంజూరు చేయనున్నారు. తుది జాబితాను కలెక్టర్ పరిశీలించిన తర్వాత దస్త్రం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వద్దకు వెళ్తుంది. మంత్రి ఆమోదించాక లబ్ధిదారుల పేర్లను అధికారికంగా ప్రకటిస్తారు. ఈ ప్రక్రియ అంతా సెప్టెంబరు 15 నాటికి పూర్తయ్యేలాకసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వం రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.10,400 కోట్లను కేటాయించింది. ఇందులో 1.80 లక్షల ఇళ్లకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున రూ.9 వేల కోట్లను, రూఫ్ ఆధునికీకరణలో భాగంగా 70 వేల ఇళ్లకు రూ.2 లక్షల చొప్పున రూ.1,400 కోట్లను అందించనుంది.

మహిళా సంఘాల ద్వారా రూ.లక్ష

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.5 లక్షలను నాలుగు దశలో ఇవ్వనుంది. పునాది దశ దాటిన తర్వాత మొదటి విడత రూ.లక్షను అందిస్తారు. అయితే ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడతలో భాగంగా చాలామంది పేదలు పునాది వరకు ఇళ్లను నిర్మించుకోవడంలో ఆర్థికంగా ఇబ్బంది పడ్డారు. ఈసారి ఆ పరిస్థితి తలెత్తకుండా మహిళా సంఘాల ద్వారా లబ్ధిదారులకు రూ.లక్ష రుణం ముందే ఇచ్చేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పునాది దశ దాటిన తర్వాత ప్రభుత్వం నుంచి జమయ్యే రూ.లక్షను లబ్ధిదారులు మహిళా సంఘానికి తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

## విద్యాహక్కు చట్టం కింద లక్ష దాటిన ప్రవేశాలు.. ప్రజా ప్రభుత్వ ఘనతన్న మంత్రి లోకేశ్



అమరావతి: రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ) అమలులో గణనీయమైన పురోగతి సాధించామని, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థుల ప్రవేశాలు భారీగా పెరిగాయని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నేడు శాసనమండలిలో ఆర్టీఈ ప్రవేశాలపై సభ్యులు కావలి గ్రీష్మ, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పేరాబత్తుల రాజశేఖర్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి ఈ గణాంకాలే నిదర్శనమని పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "విద్యాహక్కు చట్టం సెక్షన్ 12(1)(సి) కింద ప్రైవేట్ పాఠశాలల్లో బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించే ప్రక్రియను ప్రజాప్రభుత్వం పటిష్ఠంగా అమలు చేస్తోంది. దీని ఫలితంగా 2022-23 నుంచి 2026-27 విద్యా సంవత్సరం వరకు మొత్తం 1,04,046 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పొందారు. పూర్తి పారదర్శకత కోసం అడ్మిషన్ల ప్రక్రియను ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తున్నాం" అని వివరించారు. గత ప్రభుత్వ హయాంతో పోలిస్తే ప్రవేశాల సంఖ్యలో భారీ వ్యత్యాసం కనిపిస్తోందని లోకేశ్ గణాంకాలతో సహా వివరించారు. "2022-23 విద్యా సంవత్సరంలో కేవలం 2,203 మంది విద్యార్థులు మాత్రమే ఆర్టీఈ కింద ప్రవేశాలు పొందారు. కానీ, ప్రజాప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదే, అంటే 2024-25లో, ఈ సంఖ్య ఏకంగా 29,000కు పెరిగింది. అదేవిధంగా, 2026-27లో 28,742 మంది విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లలో సీట్లు లభించాయి. ఇది మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం" అని అన్నారు. విద్యాహక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టిందని, దాని ఫలితంగానే అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు పెరిగాయని మంత్రి తెలిపారు. సమాజంలోని ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ఆర్టీఈ చట్టాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి.. మన మధ్య బలమైన సహకారం అవసరం

మొదటి పేజి తరువాయి

పరిరక్షణ కోసం అన్ని రాష్ట్రాలు సహకారంతో ముందుకు సాగాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పిలుపునిచ్చారు. చెన్నైలో 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. దేశ జీడీపీలో 30 శాతానికి పైగా వాటా కలిగిన దక్షిణాది రాష్ట్రాలు తయారీ, ఎగుమతులు, సేవల రంగాల్లో కేంద్రంగా నిలుస్తున్నాయని ఆయన గుర్తుచేశారు.

### ఆర్థిక కూటమిగా ఎదగాలి

తయారీ జోన్లు, లాజిస్టిక్స్ పార్కులు, ఫ్రైట్ కారిడార్ల ద్వారా దక్షిణ ప్రాంతం ఒక సమీకృత ఆర్థిక కూటమిగా పనిచేయాలని సీఎం విజయ్ ఆకాంక్షించారు. బెంగళూరులోని బొమ్మసంద్ర నుంచి హోసూర్ వరకు మెట్రో రైలు విస్తరణను స్వాగతించిన ఆయన, ఇది అంతర్రాష్ట్ర సహకారానికి ఒక నమూనా అని అభివర్ణించారు. ఈ పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. 'డ్రగ్స్ రహిత దక్షిణ భారతం' కోసం మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై నిఘా సమాచారాన్ని పంచుకుంటూ, కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలపై నియంత్రణ, అనధికార పంపిణీపై చర్యలు తీసుకోవాలని కోరారు.

### సముద్ర తీరంతో అభివృద్ధి

దక్షిణాది అభివృద్ధిలో బ్లూ ఎకానమీకి ప్రాధాన్యత ఇవ్వాలని విజయ్ అన్నారు. 1,076 కిలోమీటర్ల తీరప్రాంతం ఉన్న తమిళనాడు.. పోర్టులు, తీరప్రాంత నౌకాయానం, మత్స్య పరిశ్రమ, సముద్ర ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం వంటి రంగాల్లో ఇతర రాష్ట్రాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఆర్థిక సమాఖ్య విధానంపై మాట్లాడుతూ.. రాబోయే ఫైనాన్స్ కమిషన్ నిధుల కేటాయింపులో రాష్ట్రాల అవసరాలు, పనితీరు రెండింటినీ పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. జనాభా నియంత్రణలో విజయవంతమైన రాష్ట్రాలకు నష్టం జరగకూడదని, జీఎస్టీ తర్వాత పన్ను రేట్లను నిర్ణయించుకునే స్వేచ్ఛ రాష్ట్రాలకు ఉండాలని అన్నారు.

అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులు, ట్రైబ్యునల్ అవార్డులను అమలు చేయడం ద్వారా దిగువ రాష్ట్రాల హక్కులను కాపాడాలని విజయ్ డిమాండ్ చేశారు. కావేరీ జలాల విషయంలో ఆదేశాలను సకాలంలో అమలు చేయాలని, ముల్లపెరియార్ డ్యామ్ భద్రత, నీటి నిల్వను 152 అడుగులకు పెంచే అంశం న్యాయస్థానాల నిర్ణయాల మేరకే జరగాలని స్పష్టం చేశారు. నీట్ పరీక్షపై తమిళనాడు వ్యతిరేకతను పునరుద్ఘాటించిన ఆయన.. ఇది గ్రామీణ, పేద విద్యార్థులకు నష్టం చేస్తుండటంతో రాష్ట్ర కోటాలోని మెడికల్, డెంటల్, ఆయుష్ సీట్లను 12వ తరగతి మార్కుల ఆధారంగా భర్తీ చేసేందుకు అనుమతించాలని కేంద్రాన్ని కోరారు. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన కారణంగా డీలిమిటేషన్ ప్రక్రియలో ఏ రాష్ట్రం కూడా పార్లమెంటరీ ప్రాతినిధ్యాన్ని కోల్పోకుండా చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. "బలమైన రాష్ట్రాలతోనే దేశం బలోపేతమవుతుంది. విభేదాలను చర్చలు, పరస్పర గౌరవం, చట్ట పాలన ద్వారా పరిష్కరించుకోవడానికి తమిళనాడు సిద్ధంగా ఉంది" అని ఆయన చెప్పుకొచ్చారు.

# బయ్యారం బస్టాండ్ సెంటర్లో ఘనంగా రాజీవ్ గాంధీ 82వ జయంతి



లోకల్ గైడ్ ఆగస్టు 20 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లో బయ్యారం బస్టాండ్ సెంటర్లో భారతదేశ మాజీ ప్రధాని, భారత రత్న, స్వర్గస్తులు రాజీవ్ గాంధీ 82వ జయంతి ని జగ్గు తండా గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు బానోత్ నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బయ్యారం మెయిన్ రోడ్డు నందు గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద బయ్యారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు జూలకంటి సీతారాం రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జూలకంటి సీతారాం రెడ్డి మాట్లాడుతూ.. "రాజీవ్ గాంధీ కంప్యూటర్ విప్లవం, పంచాయతీరాజ్, యువతకు ఆదర్శం అతి చిన్న వయసులోనే భారతదేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ అయ్యారు అని రాజీవ్ గాంధీ గొప్పతనాన్ని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల నాయకులు తిరుమల ప్రభాకర్ రెడ్డి, పగడాల శ్రీను,తమ్మిశెట్టి వెంకటపతి, కొత్త వినయ్ బాబు, కంకటి నారాయణ, లకావత్ వెంకన్న, పోతుగంటి సుమన్, .ప్రమోద్ రెడ్డి, నిమ్మగడ్డ శివకుమార్, మూడ్ వీరన్న, యాకుబ్, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి

ఇమ్మడి తిరుపతిరావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి, ఆగస్టు 20 (లోకల్ గైడ్) :మాజీ ప్రధానమంత్రి, దివంగత స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కారేపల్లి మండల కేంద్రంలోని వినాయక ఫెర్టిలైజర్ షాప్ వద్ద కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ.. భారతదేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దేశంలో సమాచార సాంకేతిక రంగానికి బలమైన పునాది వేసిన ఘనత రాజీవ్ గాంధీదేనని పేర్కొన్నారు. యువతకు సాంకేతిక విద్య, ఆధునిక ఆలోచనలను అందుబాటులోకి తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. రాజీవ్ గాంధీ ఆశయాలు, దేశాభివృద్ధి కోసం ఆయన కలలు కన్న భారతదేశ నిర్మాణం కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ఇమ్మడి తిరుపతిరావు పిలుపునిచ్చారు. ఆయన సేవలను స్మరించుకోవడమే కాకుండా, ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ మణియార్, తోగర శ్రీను, ఎం. మల్లేష్, పాలిక వీరయ్య, కేతిమల సుధాకర్, ఆవుల సాగర్, ఆదేల శ్రీను, రాబోతు కోటయ్య, తురక రవి, యార్నగి ముత్తయ్య, ఆరేళ్ల నర్సయ్య, దుర్గా, అనీల్, పబ్బుల శేషయ్య, ఇదిగాని సీను తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం పరిశోధనలు క్షేత్రస్థాయిలో చేరాలంటే మీడియా పాత్ర ఎంతో కీలకం. పై మీడియా సమన్వయం ఎంతో అవసరం. నార్మ డైరెక్టర్ ఆర్.ఎం సుందరం.




రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): వ్యవసాయ పరిశోధన సంస్థలు క్షేత్రస్థాయిలో చేరాలంటే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర ఎంతో అవసరమని నార్మ్ డైరెక్టర్ ఆర్ ఎం సుందరం అన్నారు. రాజేంద్రనగర్ లోని నార్మ్ లో వ్యవసాయ పరిశోధనలు, మీడియా పాత్ర పై శాస్త్రవేత్తలు జర్నలిస్టులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శాస్త్రీయ అభివృద్ధిని రైతులకు, ఇతర భాగస్వాములకు సమర్థవంతంగా తెలియజేయడానికి మీడియా పాత్ర కీలక మన్నారు. గ్రామీణాభివృద్ధిపై ప్రజలకు సమాచార మార్పిడిని పెంచడం వంటి అంశాలపై చర్చించడానికి మీడియా నిపుణులకు, సమాచార ప్రసార కార్యకర్తలకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. వ్యవసాయ పరిశోధన సంస్థలు అభివృద్ధి చేసిన సాంకేతికతలను సమర్థవంతంగా వ్యాప్తి చేయడంతో పాటు శాస్త్రీయ అభివృద్ధిని సరైన దృక్కోణంలో తెలియజేయడం ఎంతో అత్యవసరమన్నారు. ప్రభావవంతమైన ప్రజా సమాచారానికి వ్యూహాత్మక ప్రసారం, పారదర్శకత ఎంతో అవసరమన్నారు. బిజినెస్ లైన్ కన్సల్టింగ్ ఎడిటర్ డాక్టర్ కుర్మనాథ్ మాట్లాడుతూ మానవ-కేంద్రీకృత కథనాల ద్వారా శాస్త్రీయ ఆవిష్కరణల ప్రాచుర్యాన్ని, ప్రజల అవగాహనను పెంచడానికి వార్తా కథనాలలో డేటా, గణాంకాలు, వాస్తవాలు ఇన్ఫోగ్రాఫిక్స్‌ను చేర్చడం వంటి ప్రాముఖ్యతపై



వివరించారు. నాణ్యమైన ఛాయాచిత్రాలు చిన్న వీడియోలతో సహా అభివృద్ధి చెందుతున్న బహుళ-ఫార్మాట్ ప్రసార పద్ధతులకు న్యూస్‌రూమ్‌లకు అనుగుణంగా మారాల్సిన అవసరాన్ని కూడా ఆయన హైలైట్ చేశారు. అభివృద్ధి చెందుతున్న డిజిటల్, ఏఐ-ఆధారిత మీడియా పర్యావరణ వ్యవస్థలో ఐసీఏఆర్ టెక్నాలజీల ప్రాచుర్యాన్ని వ్యాప్తిని మెరుగుపరచడంలో ఇటువంటి ఫార్మాట్‌లు సహాయపడగలవని ఆయన పేర్కొన్నారు.నార్మ్ లోని ఎక్స్‌టెన్షన్ సిస్టమ్స్ మేనేజ్‌మెంట్ డివిజన్ హెడ్ డాక్టర్ వెంకట్ కుమార్ మాట్లాడుతూ అమలులో ఉన్న ఐసీఏఆర్ సైన్స్ కమ్యూనికేషన్ పాలసీ, సంస్థాగత సమాచారాన్ని బలోపేతం చేయడంలో దాని ప్రాముఖ్యత పై వివరించారు.

# పోగొట్టుకున్న 25 మొబైల్ ఫోన్లు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ.. బాధితులకు అందజేసిన అత్తాపూర్ పోలీసులు.



రాజేంద్ర నగర్ 19 ఆగస్టు ( లోకల్ గైడ్ ) పోగొట్టుకున్న కున్న 25 మొబైల్ ఫోన్లను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ సహాయంతో రికవరీ చేసినట్లు అత్తాపూర్ ఇన్స్పెక్టర్ ఎ. సీతయ్య తెలిపారు. సుమారు ?2,00,000/- (రెండు లక్షల రూపాయలు) విలువ కలిగిన 25 మొబైల్ ఫోన్లను బుధవారం నాడు బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా అత్తాపూర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎ. సీతయ్య మాట్లాడుతూ ఫోన్ బాధితులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, తగిన ఆధారాలు సరిచూసుకున్న అనంతరం వారి మొబైల్ ఫోన్లను నేరుగా అందజేశారు. పోయాయనుకున్న తమ విలువైన ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ, అత్తాపూర్ పోలీసులకు, క్రైమ్ టీమ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఎ. సీతయ్య మాట్లాడుతూ "ఎవరైనా తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్నా లేదా దొంగతనానికి గురైనా కంగారు పడకుండా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో గానీ లేదా ఆన్‌లైన్ ద్వారా క్యూర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసుకోవాలి. సి ఈ ఐ ఆర్ పోర్టల్‌లో ఐఎంఈఐ (ఐ ఎం ఈ ఆర్ నంబర్‌ను బ్లాక్ చేయడం ద్వారా ఫోన్ దుర్వినియోగం కాకుండా చూడటమే కాకుండా, దానిని త్వరగా ట్రాక్ చేసి రికవరీ చేయడానికి సులభమవుతుంది అని సూచించారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రాజు నాయక్ తో పాటు క్రైమ్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ఆశయాలే కాంగ్రెస్‌కు మార్గదర్శకం ఆమనగల్లులో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 20:మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఆమనగల్లు లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు నడిపించడంలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని అన్నారు. ముఖ్యంగా యువతకు అవకాశాలు కల్పించడం, సమాచార సాంకేతిక రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం, దేశ పరిపాలనలో ఆధునిక విధానాలను తీసుకురావడం ద్వారా భవిష్యత్ భారతదేశానికి బలమైన పునాదులు వేశారని కొనియాడారు.రాజీవ్ గాంధీ కేవలం ఒక మాజీ ప్రధానమంత్రి మాత్రమే కాదని, ఆధునిక భారత నిర్మాణానికి దూరదృష్టితో ఆలోచించిన నాయకుడని అన్నారు. యువత దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషించాలని ఆయన కలలు కన్నారని, ఆ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, రాజీవ్ గాంధీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, దేశాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, సర్పంచ్ మండ్లి రాములు, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, ఆదివాసీ రాష్ట్ర నాయకుడు కృష్ణ నాయక్, సీనియర్ నాయకులు ధనుంజయ, కొండల్ రెడ్డి, కాలే మల్లయ్య, ఖాదర్ ఖాద్రి, గాజుల శ్రీను, గాజుల సురేష్, పూసల సత్యం, అబ్దుల్ అలీమ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధనే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు.

# ప్రజల వద్దకే ఆమనగల్లు మున్సిపాలిటీ తండాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న చైర్మన్ పత్య నాయక్, వైస్ చైర్‌పర్సన్ గీతా ఆచారి



లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 20:ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టే లక్ష్యంతో ఆమనగల్లు మున్సిపాలిటీ పాలకవర్గం తండాల బాట పట్టింది. మున్సిపల్ చైర్మన్ నేనావత్ పత్య నాయక్, వైస్ చైర్‌పర్సన్ తల్లోజు గీతా ఆచారి ఆధ్వర్యంలో మూడో వార్డు పరిధిలోని పలు తండాల్లో గురువారం పర్యటించారు.మున్సిపాలిటీ మేనేజర్ ఆంజనేయులు, సిబ్బందితో కలిసి సాకీబండ ఎనకాడి తండా, వేములకుంట తండా, ఎర్రబిక్య తండా, కట్ట్యా తండా, ఊరబాయ్ తండా, నుచ్చుగుట్ట తండా ప్రాంతాల్లో పర్యటించిన పాలకవర్గం.. ఆయా తండాల ప్రజలను నేరుగా కలిసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంది.తండాల్లో పర్యటించిన సందర్భంగా తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు,



డ్రైనేజీ, వీధి దీపాలు తదితర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను స్థానికులు మున్సిపల్ పాలకవర్గం దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు తెలిపిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన చైర్మన్ పత్య నాయక్, వైస్ చైర్‌పర్సన్ గీతా ఆచారి.. సాధ్యమైన మేరకు వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, మున్సిపాలిటీ పాలకవర్గమే ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకునే విధానానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.ప్రజల నుంచి నేరుగా సమస్యలను తెలుసుకోవడం ద్వారా వాటి తీవ్రత, అవసరాన్ని అర్థం చేసుకుని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ప్రాంతం సమానంగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎంకో-కన్వీనర్ రవి రాథోడ్, ఆయా తండాల గ్రామ నాయకులు, తండావాసులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ లక్ష్యం

సంజీవరెడ్డి భవన్‌లో ప్రజావాణి కార్యక్రమం -- రాజీవ్ గాంధీకి ఘన నివాళులు -- వినతులు స్వీకరించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం, ఆగస్టు 20 (లోకల్ గైడ్): జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతిపత్రాలను స్వీకరించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అంతకుముందు మాజీ ప్రధానమంత్రి, దివంగత రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశ అభివృద్ధి, యువత, సాంకేతిక రంగాల్లో రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు స్మరించుకున్నారు.ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలతో నూతి సత్యనారాయణ గౌడ్ నేరుగా ముఖాముఖి వారి సమస్యలను ఓపికగా విని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సమర్పించిన వినతిపత్రాలను స్వయంగా స్వీకరించి, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు.ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, సామాన్య ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, సాధ్యమైనంత త్వరగా సానుకూల పరిష్కారం చూపేందుకు తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా నిలుస్తుందనే స్పష్టమైన సందేశాన్ని పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాయి.

## ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుక కార్యక్రమం నిర్వహించిన......రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార,ఆగస్టు



సత్తుపల్లి పట్టణం - మెయిన్ రోడసత్తుపల్లి,ఆగస్టు,20: లోకల్ గైడ్:మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన.....రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ గారు...లి అనంతరం సత్తుపల్లి మీూా గారి క్యాంప్ కార్యాలయం లో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు తో కలిసి కేక్ కట్ చెయ్యటం జరిగింది... ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి-ూవీజ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుబ్బారెడ్డి, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, అంబఱ అధ్యక్షులు సందీప్ గౌడ్, ప్రజలు పాల్గొన్నారు...

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీతో, పారదర్శకంగా పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ఎస్ఐఆర్ లో భాగంగా నోటీసుల జారీ, ధ్రువపత్రాల పరిశీలన వరకు పక్కాగా చర్యలు చేపట్టాలి

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధృవపత్రాలను పరిగణనలోకి తీసుకోవాలి

వి.వెంకటాయపాలెం గ్రామంలో ఎస్ఐఆర్ లో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్ల నోటీసులు జారీ, దృవీకరణ ప్రతాలు పరిశీలన ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఆగస్టు- 20: లోకల్ గైడ్:ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, తదుపరి ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.గురువారం ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలోని వి. వెంకటాయపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్‌లో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్ల పరిష్కార ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నోటీసులు అందుకున్న ఓటర్లతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. నోటీసుల జారీకి సంబంధించిన రికార్డులను, ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న ధృవపత్రాలను పరిశీలించి, ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్‌లో ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని ఓటర్ల గుర్తింపు, ఓటరు వివరాల్లో వ్యత్యాసాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం నో మ్యాపింగ్, వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని సూచించారు.నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువు సమయంలో హాజరై తమ పౌరసత్వాన్ని నిర్ధారించే సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధృవపత్రాలను నిబంధనల మేరకు పరిగణనలోకి తీసుకుని, ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని స్పష్టం చేశారు.సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించడంతో పాటు, అక్టోబర్ 15 వరకు నోటీసులు జారీ చేసి, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామాల పరిధిలో చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని, నిర్ణీత గడువులో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ అన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు అవసరమైన ధృవపత్రాలతో నిర్ణీత తేదీ, సమయంలో హాజరయ్యేలా బీఎల్‌ఓలు, సంబంధిత అధికారులు ముందస్తుగా సమాచారం అందించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయాన్ని అందించాలని తెలిపారు.గ్రామాలు, మున్సిపల్ పరిధిలో ధ్రువపత్రాల స్వీకరణకు తేదీ, సమయాలను ముందుగానే ఖరారు చేసి, ఓటర్లకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్‌లో గుర్తించిన అనామలీస్ కేసులు, మ్యాపింగ్ కాని కేసులకు సంబంధించి బీఎల్‌ఓల ద్వారా నోటీసు ప్రతిని తప్పనిసరిగా అందజేయాలని చెప్పారు. నోటీసు అందుకున్న ఓటరు నుంచి స్వీకరణ ధ్రువీకరణ తీసుకుని, సంబంధిత రికార్డుల్లో భద్రపరచాలని ఆదేశించారు.నోటీసుల జారీ, ధ్రువపత్రాల స్వీకరణ, పరిశీలన, క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం తదితర ప్రతి దశను అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు. ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సహాయాన్ని అందిస్తూ, ప్రతి కేసును నిబంధనల ప్రకారం పరిశీలించి, నిర్ణీత కాలపరిమితిలో ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీ అన్సారి, వి.వెంకటాయపాలెం గ్రామ సర్పంచ్ కాపా ఆదినారాయణ, బీఎల్‌ఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ కి సిపిఐ సన్మానం



లోకల్ గైడ్ ఆగస్టు 20 కురవి మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన బాలగాని శ్రీనివాస్ గౌడ్ ని సిపిఐ నేతలు ఘనంగా సన్మానం చేశారు కురవి మండల కేంద్రం సిపిఐ పార్టీ కార్యాలయంలో ఇటీవల ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ గారు కురవి మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా బాలగాని శ్రీనివాస్ గౌడ్ ను నియమించగా మండల సిపిఐ నాయకత్వం శాలువా తో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల అర్హులైన పేదలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు చేరే విధంగా, అభివృద్ధి పనులలో పారదర్శకత పాటించేలా చూడాలని, మిత్రపక్షమైన సిపిఐ కి సరైన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో సిపిఐ కురవి టౌన్ కార్యదర్శి తురక రమేష్, బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, కన్నె వెంకన్న, బొల్లం ఉప్పలయ్య, కలగుర నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీపార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత



లోకల్ గైడ్ ఆగస్ట్ 20 చిన్నగూడూరు మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం ఉగ్రంపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే నివాసంలో పుట్టినరోజు వేడుకలు పాల్గొన్న కార్యకర్తలు నాయకులు భారత రాష్ట్ర సమితి డోర్నకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యా నాయక్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మహబూబాబాద్ మాజీపార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత వారి వెంట భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు నాయకులు కటికనేని హరిత డి ఎస్ రాజేంద్ర ప్రసాద్ భారత రాష్ట్ర సమితి నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి ముత్యం వెంకన్న గౌడ్మహబూబ్ పాషా నల్లని నవీన్ రావు పల్ల రామచంద్ర రెడ్డి అయూబ్ పాషా సులోచన తదితరులు....

## పార్టీకి నష్టం కలిగిస్తున్న "నాసర్"పై చర్యలు తీసుకోవాలి.

- పార్టీ కార్యక్రమాలకు అడ్డంకులు సృష్టిస్తున్నారంటూ ఆరోపణలు.
- వెంటనే సస్పెండ్ చేసి బహిష్కరించాలి
- కాంగ్రెస్ పార్టీ ఎనిమిదో వార్డు ఇన్చార్జ్ సాయప్ప.



లోకల్ గైడ్ /తాండూర్: కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తూ, పార్టీలో అనవసర వివాదాలకు కారణమవుతున్నారని ఇందిరమ్మ కాలనీకి చెందిన నాసర్‌పై చర్యలు తీసుకోవాలని ఆ వార్డు ఇన్‌చార్జి సాయప్ప, మాజీ కౌన్సిలర్ వెంకన్న గౌడ్, పలువురు స్థానిక మహిళా నాయకులు పార్టీ అధిష్ఠానాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..."నాసర్" కాంగ్రెస్ పార్టీ నాయకుడినంటూ చెప్పుకుంటూ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. గత ఎమ్మెల్యే, ఎంపీ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరించారని పేర్కొన్నారు. ఇప్పుడేమోవార్డు కమిటీల ఏర్పాటుకు అడ్డంకులు సృష్టిస్తున్నారని తెలిపారు .ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు తాండూర్ పట్టణంలో చేపడుతున్న వార్డు కమిటీల ఏర్పాటుకు నాసర్ అడ్డంకులు సృష్టిస్తున్నారని వారు ఆరోపించారు. ఒకే వార్డులో రెండు కమిటీలు ఏర్పాటు చేయాలంటూ వివాదానికి తెరలేపుతున్నారని, పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలపై అనవసర ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు.పార్టీలో అంతర్గతంగా సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉండగా, బహిరంగంగా వివాదాలు సృష్టించడం వల్ల కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠ దెబ్బతినే అవకాశం ఉందని పేర్కొన్నారు. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే అధిష్ఠానం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.నాసర్ వ్యవహరిస్తున్న తీరుపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో పాటు పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేయనున్నట్లు వార్డు ఇన్‌చార్జి సాయప్ప, మాజీ కౌన్సిలర్ వెంకన్న గౌడ్ తెలిపారు.

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మండల అధ్యక్షులు సమ్మిగౌడ్..




లోకల్ గైడ్ ఆగస్టు 20 కేసముద్రం మండలం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలి చైర్మన్ గంట, మండల అధ్యక్షులు సమ్మిగౌడ్.. కేసముద్రం మున్సిపాలిటీ మార్కెట్‌లో లిమండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి, యువ నాయకుడు రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... యువతపై నమ్మకంతో ఓటు హక్కు వయసును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి ప్రజాస్వామ్యంలో యువతకు భాగస్వామ్యం కల్పించారని తెలిపారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం,నూతన విద్యా విధానం, ఐటీ, సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు.అత్యంత చిన్న వయస్సులోనే ప్రధాని అయ్యిన ఘనత మన రాజీవగాంధీ గారిది అని,దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు అవకాశాల కల్పనలో రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆధునిక భారత నిర్మాణంలో ఆయన చూపిన దూరదృష్టి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. శ్రీలంకలో శాంతి స్థాపనకు కృషి చేసిన రాజీవ్ గాంధీ 1991లో శ్రీపెరంబుదూరులో ఎల్‌టీటీఈ మానవ బాంబు దాడిలో ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు.నవ భారత నిర్మాణానికి కంప్యూటర్ యుగాన్ని పరిచయం చేసి ఈ రోజు భారతదేశ యువత ప్రపంచ నలుమూలల అగ్రగామి లో ఉండేలా చేసిన ఘనత రాజీవ్ గాంధీ అని గుర్తుచేశారు..రాజీవ్ గాంధీ గారి ఆశయాలు, సద్భావన, ఐక్యత, యువత సాధికారతను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,మున్సిపల్ చైర్‌పర్సన్ సునీత వెంకన్న , గూజా వైస్ చైర్మన్అంబటి మహేందర్ రెడ్డి , కౌన్సిలర్లు వల్లందాసు ఉమా రవి,సునీత బధ్యనాయక్, రాంబాబు, రడం వెంకన్న, రడం శ్రీనివాస్, తరాల వీరేష్, దామరకొండ ప్రవీణ్, సామల నర్సయ్య,వసంత రావు,అరిద్రపు కుమార్, పార్వతి, ప్రభావతి,మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ నాయకులు, యువజన, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## అగ్నివీర్ అభ్యర్థులకు శారీరక శిక్షణ



నారాయణపేట ఆగస్టు 20:నారాయణపేట లో లైన్స్ క్లబ్,వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచితంగా అగ్నివీర్ అభ్యర్థులకు శిక్షణ ఇస్తున్నారు.ఈ సందర్భంగా ప్రతిరోజూ వాటికి శారీరక శిక్షణ ఇస్తూ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు.అగ్నివీర్ అభ్యర్థులకు లైన్ క్లబ్ పూర్తి సహకారం అందిస్తుందని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ తెలిపారు.

## కొనసాగుతున్న లయన్స్ క్లబ్ 'అన్నదానం'




నారాయణపేట, ఆగస్టు 20 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా గురువారం 51వ రోజు క్లబ్ అధ్య క్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కొనసాగింది.అలివేలు తల్లి శాంతమ్మ స్మారకార్థం అన్నదానాన్ని స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా 350 మందికి అన్నదానం చేశారు. లైన్స్ క్లబ్ అధ్యక్షు డు రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో అవసరమైన వారికి అండ గా నిలవడం,సామాజిక బాధ్యతగాభావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినారాయణభటాడ్,భీమ్ చందర్ గౌడ్,ఆంజనేయులు,చక్రవర్తి,కృష్ణమూర్తి,కన్నా జగదీష్, శ్రీనివాస్ లాహోటి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## 23 న పేట జిల్లా మహిళా కబడ్డీ జట్టు ఎంపిక



నారాయణపేట ఆగస్టు 20:సూర్యాపేట జిల్లా కోదాడలోసెప్టెంబర్ 11 తేదీ నుండి 13వ తేదీ వరకు జరగనున్న 73వ తెలంగాణ రాష్ట్ర స్థాయి మహిళల కబడ్డీ టోర్నమెంట్లో పాల్గొనే నారాయణపేట జిల్లా మహిళా కబడ్డీ జట్టు ఎంపిక ఈ నెల 23న నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జి.నాగేశ్వర్ రెడ్డి, కార్యదర్శి సి. వెంకటప్ప తెలిపారు.నారాయణపేట మినీ స్టేడియం గ్రౌండ్‌లో ఉదయం 9 గంటలకు ఎంపికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికల్లో పాల్గొనే మహిళ క్రీడాకారులు 75 కిలోల లోపు బరువు ఉండాలని, తప్పనిసరిగా ఆధార్ కార్డు తో హాజరు కావాలని సూచించారు.మరిన్ని వివరాలకు 99591 86668, 94914 89754 సెల్ ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

## ఇక ప్రభుత్వ పరంగా పండుగ సాయన్న జయం తి,వర్ధంతి అధికారిక ప్రకటన



నారాయణపేట ఆగస్టు 20తెలంగాణ రాబిన్‌వుడ్‌గా ప్రజల గుండెల్లో చిరస్థాయి గా నిలిచిన పండుగ సాయన్న జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం జీవో జారీ చేసిం ది.పండుగ సాయన్న జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించా లని కోరుతూ ఇటీవలరాష్ట్ర పశుసంవర్ధక, పాడిపారి శ్రామికాభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నేతృ త్వంలో ముదిరాజ్ సంఘా ల ప్రతినిధులు ముఖ్యమం త్రి ఎ. రేవంత్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో ప్రభుత్వం తాజాగా అధికారిక ఉత్త ర్వులు విడుదల చేసింది.జీవో ప్రకారం ఇకపై ప్రతి సంవత్సరం అక్టోబర్ 22న పండుగ సాయన్న జయం తి, డిసెంబర్ 10న పండుగ సాయన్న వర్ధంతిలనురాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది.ఈ నిర్ణయంపై మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పండుగ సాయన్న వంటి వీరుడి పోరాటాన్ని, త్యాగా న్ని ప్రజా ప్రభుత్వం అధికా రికంగా గుర్తించడం బహు జన సమాజానికి గర్వకార ణమని అన్నారు.

## హైడ్రా పరిరక్షించిన భూముల రక్షణకు చర్యలు



గండిపేట ఆగస్టు 20 (లోకల్ గైడ్): హైడ్రా పరిరక్షించిన భూములను ఆక్రమించేందుకు కొంత మంది వ్యక్తులు మళ్ళీ ప్రయత్నిస్తున్నారని ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీస్ అధ్యక్షుడు అర్వపల్లి వంశీ, తిరుమల హిల్స్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు పరిస్థితిని వివరించారు. గురువారం ఆయనను కలిసి నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ తిరుమల హిల్స్ వెంకటేశ్వర కాలనీ తదితర ప్రాంతాలలో హైడ్రా ఇప్పటికే పరిరక్షించిన భూములను భవిష్యత్తులో ఎలాంటి ఆక్రమణలకు గురికాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రతినిధులు ఆయనను కోరారు. పరిరక్షించిన భూములను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ హామీ ఇచ్చారు. సంబంధిత ప్రాంతాలను హైడ్రా సీనియర్ ఇన్స్పెక్టర్ స్వయంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా, హైడ్రా పరిరక్షించిన భూములలో స్థానిక ప్రజల ప్రయోజనం కోసం పార్కులను అభివృద్ధి చేసేందుకు సహకరించాలని ప్రజాప్రతినిధులు ఆయనను కోరారు. దీనిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందించి, ఈ అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. మణికొండలో హైడ్రా పరిరక్షించిన అన్ని భూములు భవిష్యత్తులో కూడా ఎలాంటి అక్రమాలకు గురికాకుండా సురక్షితంగా ఉండడంతో పాటు ప్రజల ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చెందుతాయని ఫెడరేషన్ ఆశాభావం వ్యక్తం చేశారు. దీనికి కమిషనర్ రంగనాథ్ సమస్యను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు ,ఎలాంటి అక్రమాలకు గురికాకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినందుకు ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీస్, తిరుమల హిల్స్ కాలనీ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీస్ అధ్యక్షుడు అర్వపల్లి వంశీ, తిరుమల హిల్స్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ అవినాష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి సుభాష్, రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో దివ్యాంగుల హక్కుల చట్టం--2016ను పకడ్బందీగా అమలు చేయాలి

**డీజీపీకి వినతిపత్రం సమర్పించిన విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర కమిటీ**

**4 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి.. ప్రతి పోలీస్ స్టేషన్‌లో అవగాహన బోర్డులు, ర్యాంపులు ఏర్పాటు చేయాలి**

**దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా నెలకు ఒకసారి సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి**



కుత్బుల్లాపూర్, ఆగస్టు 20 (లోకల్ గైడ్ ప్రతినిధి):దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు రూపొందించిన దివ్యాంగుల హక్కుల చట్టం--2016ను తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో సమర్థవంతంగా అమలు చేయాలని విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర కమిటీ డీజీపీని కోరింది. దివ్యాంగుల హక్కులు, వారి రక్షణ, గౌరవం, సమానత్వం, ఉపాధి అవకాశాలకు సంబంధించి పోలీస్ శాఖలో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ ఫోరం ప్రతినిధులు హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర డీజీపీని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా దివ్యాంగులు పోలీస్ స్టేషన్లలో ఎదుర్కొంటున్న సమస్యలను డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగుల హక్కుల చట్టం--2016కు సంబంధించిన పుస్తకాన్ని డీజీపీకి అందజేసి, చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరించారు. పోలీస్ శాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందికి దివ్యాంగుల హక్కులపై సమగ్ర అవగాహన కల్పించేందుకు ప్రతి జిల్లా కేంద్రంలో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు.4 శాతం రిజర్వేషన్ అమలు చేయాలిదివ్యాంగుల హక్కుల చట్టం--2016 ప్రకారం బెంచ్‌మార్క్ దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఫోరం డిమాండ్ చేసింది. పోలీస్ శాఖలో దివ్యాంగులకు అనుకూలంగా ఉండే పరిపాలనా, సాంకేతిక, కార్యాలయ పోస్టులను గుర్తించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరింది.ఇప్పటికే ఉన్న బ్యాక్‌లాగ్ ఖాళీలను గుర్తించి ప్రత్యేక నియామక ప్రక్రియ ద్వారా భర్తీ చేయాలని ఫోరం ప్రతినిధులు డీజీపీని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులకు చట్టబద్ధమైన ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, వారి సామర్థ్యాలకు అనుగుణంగా ఉద్యోగాల్లో భాగస్వామ్యం కల్పించాలని కోరారు.ప్రతి పోలీస్ స్టేషన్‌లో అవగాహన బోర్డులురాష్ట్రంలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో దివ్యాంగుల హక్కుల చట్టం--2016లోని ముఖ్యమైన నిబంధనలపై అవగాహన కల్పించే బోర్డులు ఏర్పాటు చేయాలని ఫోరం సూచించింది. ముఖ్యంగా చట్టంలోని సెక్షన్లు 89, 91, 92కు సంబంధించిన వివరాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా ప్రదర్శించాలని కోరింది.దివ్యాంగులపై జరిగే దౌర్జన్యాలు, అవమానాలు, వివక్ష, వేధింపులు, హింస, దాడులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు. బాధిత దివ్యాంగులకు పోలీస్ శాఖ నుంచి సత్వర న్యాయం, రక్షణ అందేలా ప్రత్యేక వ్యవస్థను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు.పోలీస్ స్టేషన్లలో ర్యాంపులు, ప్రత్యేక సౌకర్యాలుదివ్యాంగులు ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్లకు వచ్చినప్పుడు వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఫోరం కోరింది. ప్రతి పోలీస్ స్టేషన్‌లో దివ్యాంగులకు అనుకూలమైన ర్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు, వారి అవసరాలకు అనుగుణంగా ఫిర్యాదులు స్వీకరించే విధానాన్ని అందుబాటులోకితీసుకురావాలని సూచించింది.వినికిడి లోపం ఉన్న దివ్యాంగుల కోసం అవసరమైన సందర్భాల్లో సైన్ లాంగ్వేజ్ ఇంటర్‌ప్రెటర్ సేవలు అందుబాటులో ఉంచాలని, అవసరమైన వారికి సహాయక వ్యక్తి సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీస్ సిబ్బంది దివ్యాంగుల పట్ల సానుభూతితో, గౌరవంతో వ్యవహరించేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి జిల్లాలోఅవగాహన కార్యక్రమాలురాష్ట్రవ్యాప్తంగా పోలీస్ అధికారులు, సిబ్బందికి "దివ్యాంగుల హక్కులు--పోలీసుల బాధ్యతలు" అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఫోరం కోరింది. దివ్యాంగులపై జరిగే నేరాలు, వివక్ష, వేధింపులను అరికట్టడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషించాలని పేర్కొంది.దివ్యాంగుల హక్కుల చట్టం కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఫోరం ప్రతినిధులు స్పష్టం చేశారు. దివ్యాంగులకు రక్షణ, గౌరవం, సమానత్వం, ఉపాధి అవకాశాలు కల్పించడంలో తెలంగాణ పోలీస్ శాఖ దేశానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.నెలకు ఒకసారి దివ్యాంగులతో సమావేశం నిర్వహించాలిదివ్యాంగుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక సమయాన్ని కేటాయించి నెలకు ఒకసారి దివ్యాంగుల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని ఫోరం రాష్ట్ర కమిటీ డీజీపీని కోరింది. జిల్లాల స్థాయిలో కూడా పోలీస్ అధికారులు దివ్యాంగుల ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది.దివ్యాంగుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీలలో దివ్యాంగుల ప్రతినిధులకు కూడా తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ఫోరం వివరించింది. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షుడిగా,జిల్లాఎస్పీఉపాధ్యక్షుడిగా ఉండే వ్యవస్థలో వివిధ శాఖల అధికారులు, దివ్యాంగుల ప్రతినిధులు సభ్యులుగా ఉండే విషయాన్ని డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు.డీజీపీ సానుకూల స్పందనదివ్యాంగుల ఫోరం ప్రతినిధులు సమర్పించిన వినతిపత్రంపై డీజీపీ సానుకూలంగా స్పందించినట్లు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్. అశోక్ తెలిపారు. దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు సంబంధించి పోలీస్ శాఖలో అవసరమైన చర్యలు తీసుకుంటామని, దివ్యాంగుల హక్కుల చట్టం--2016పై పోలీస్ అధికారులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడతామని డీజీపీ హామీ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు.చట్టం అమలుతో పాటు దివ్యాంగుల పట్ల పోలీస్ శాఖలో సానుకూల దృక్పథం పెంపొందించడం, వారికి సమాన అవకాశాలు కల్పించడం, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా చూడటం తమ ప్రధాన లక్ష్యమని ఫోరం ప్రతినిధులు తెలిపారు.ఫోరం ప్రతినిధుల పాల్గొనడంఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్. అశోక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల ఫోరం ఉపాధ్యక్షులు కుర్షిద్ మియా, మహిళా అధ్యక్షురాలు ధనమ్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, ఫోరం సభ్యులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.దివ్యాంగుల హక్కుల చట్టం--2016ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా వారికి న్యాయం, భద్రత, గౌరవం, సమానత్వం, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని ఫోరం నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మాస్టార్జీ 75వ జన్మదినోత్సవం.. విశ్వజన కళామండ స్వర్ణోత్సవ వేడుకలు

సెప్టెంబర్ 7న రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహణ.. వేలాదిగా తరలిరావాలని నిర్వాహకుల పిలుపు



కుత్బుల్లాపూర్ ఆగస్టు 20( లోకల్ గైడ్ ప్రతినిధి)సామాజిక సమానత్వం, బహుజనుల హక్కులు, మానవతా విలువలను తన కళా సాహిత్యంతో ప్రజల్లోకి తీసుకెళ్లిన మహాకవి, గాయకుడు, ప్రజా వాగ్గేయకారుడు డా. గంగాధరి మాస్టార్జీ 75వ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అదే సమయంలో ఆయన స్థాపించిన విశ్వజన కళామండలి 50వ ఆవిర్భావ వార్షికోత్సవాన్ని కూడా ఘనంగా నిర్వహించనున్నారు.ఈ స్వర్ణ, వజ్రోత్సవ వేడుకలు 2026 సెప్టెంబర్ 7న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హైదరాబాద్ రవీంద్రభారతిలో పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ జె.బి. రాజు తెలిపారు. కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.అందుకో దండాలు..బాబాఅంబేద్కరా' పాటతో ప్రత్యేక గుర్తింపు డా. గంగాధరి మాస్టార్జీ 1977లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై 'అందుకో దండాలు--బాబా అంబేద్కరా' అనే పాటను రచించి, స్వయంగా ఆలపించారు. ఈ పాటకు విశేష ఆదరణ లభించడంతో పాటు గుంటూరు జిల్లాకు చెందిన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వెయ్యి మంది కోలాట కళాకారులు సుమారు 16 గంటల పాటు ఈ పాటను ఆలపిస్తూ కోలాటం ప్రదర్శించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించినట్లు నిర్వాహకులు తెలిపారు.సాహిత్యవేత్తగా, సంగీత దర్శకుడిగా, ప్రజా వాగ్గేయకారుడిగా, నాటక రచయితగా, నటుడిగా, సినీ గేయ రచయితగా మాస్టార్జీ విశిష్ట సేవలు అందించారని వారు పేర్కొన్నారు.జనకథ'కు ప్రపంచవ్యాప్త గుర్తింపువిశ్వజన కళామండలి స్థాపించిన అనంతరం బహుజన మహనీయుల ఆశయాలు, వారు చేసిన సామాజిక సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మాస్టార్జీ 'జనకథ' అనే ప్రత్యేక కళారూపాన్ని రూపొందించినట్లుతెలిపారు. ఈ కళారూపంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో ప్రదర్శనలు ఇచ్చారని, దక్షిణాఫ్రికాలోని డర్బన్, ఆస్ట్రేలియాలోని సిడ్నీ, నేపాల్‌లోని లుంబిని వంటి ప్రాంతాల్లోనూ ప్రదర్శనలు నిర్వహించారని వెల్లడించారు.'100 గొంతులు.. 1000 డప్పులు'దేశ మూలవాసుల సంప్రదాయ వాయిద్యమైన డప్పు గొప్పతనాన్ని ప్రపంచానికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో 2010లో '100 గొంతులు.. 1000 డప్పులు' కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక గుర్తింపు పొందారని నిర్వాహకులు తెలిపారు. కళ, సాహిత్యం, సామాజిక చైతన్యాన్ని సమన్వయం చేస్తూ మాస్టార్జీ చేసిన కృషిని మరోసారి ప్రజలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రముఖుల హాజరుకు ఆహ్వానంవేడుకలకు తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్‌టీఎస్ తదితర ఉన్నతాధికారులు, వివిధ రాష్ట్రాలకు చెందిన మాస్టార్జీ అభిమానులు, కవులు, కళాకారులు, గాయకులు, మేధావులు, సాహితీవేత్తలను ఆహ్వానించినట్లు ఉత్సవ కమిటీ తెలిపింది.ఈ చారిత్రక కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ వంతు ఆర్థిక, హార్థిక సహాయ సహకారాలు అందించి వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.అరుదైన ఫొటోలు పంపిన వారికి సన్మానం మాస్టార్జీకి సంబంధించిన అరుదైన ఫొటోలు, విశేషాలు, పాత జ్ఞాపకాలకు సంబంధించిన సమాచారాన్ని అందించే వారికి ప్రత్యేక బహుమతులు అందించడంతో పాటు స్వర్ణోత్సవ వేడుకల్లోఘనంగాసన్మానించనున్నట్లు తెలిపారు.మాస్టార్జీ వాట్సాప్ సెల్: 9866630022 ఉత్సవ కమిటీ చైర్మన్ జె.బి. రాజు: 93947 01059, 99896 62939వేలాదిగా తరలివచ్చి మాస్టార్జీ కళా, సాహిత్య, సామాజిక సేవలను స్మరించుకుంటూ స్వర్ణ, వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# భాగ్యనగర్ కాలనీలో పాముల బెడద



గండిపేట్, ఆగస్టు 20 (లోకల్ గైడ్): రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ హైదర్ షాకోట్ డివిజన్ భాగ్యనగర్ కాలనీలో స్మశాన వాటిక ప్రాంతంలో చెట్లు పొదలతో కమ్ముకొని ఉండడంతో విష సర్పాలు ఇండ్లలోకి వస్తున్నాయని భాగ్యనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి ఎస్ గోపాల చారి ప్రధాన కార్యదర్శి విశ్వనాథం కలిసి గురువారం కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందించారు. స్మశాన వాటిక ప్రాంతంలో ఉన్న చెట్ల పొదలను తొలగించి విష సర్పాల బెడద నుండి కాపాడాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ కమిషనర్ స్పందిస్తూ తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## మక్తల్ మంత్రుల సభకు మాగనూర్ కాంగ్రెస్ శ్రేణులు



నారాయణపేట ఆగస్టు 20: మక్తల్ నియోజకవర్గం కేంద్రంలో గురువారం జరిగిన కాంగ్రెస్ మంత్రుల సభకు మాగనూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివరామ్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు .మక్తల్ నియోజక వర్గంలో గురువారం రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క,పాడి పరిశ్రమ యువజన క్రీడలు మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి 170 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహిం చిన సందర్భంగా జరిగిన సభకు మాగనూర్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు భారీగా తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ,పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత రైతు కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించిన చైర్మన్ బండారి మల్లయ్య



లోకల్ గైడ్ ఆగస్టు 20 బయ్యారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో మరణించిన సభ్యుల కుటుంబాలకు సహకార సంఘం భరోసా.రైతు కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించిన చైర్మన్ మల్లయ్య.రైతుల కోసం ఎల్లప్పుడూ ముందుంటాం .రైతులకు వ్యవసాయ సేవలుతో పాటు, వారి కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తాము.బండారి మల్లయ్య సింగిల్ విండో చైర్మన్ బయ్యారం. రైతుల సంక్షేమం, వారి కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలవడమే సహకార సంఘాల ప్రధాన లక్ష్యమని బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సింగిల్ విండో చైర్మన్ బండారి మల్లయ్య అన్నారు. బయ్యారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యులుగా కొనసాగుతూ ఇటువలే మృతి చెందిన సంగ్యాతండా గ్రామవాసి వాంకుడోత్ బాలు సభ్యుల కుటుంబాలు వాంకుడోత్ బోడి కి డీసీసీబీ ఖమ్మం వారి సౌజన్యంతో సంరక్షణ సంక్షేమ నిధి (గ్రూప్ ఇన్సూరెన్స్) ద్వారా రూ.1,00,000 (లక్ష రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బండారి మల్లయ్య మాట్లాడుతూ సహకార సంఘంలో సభ్యత్వం పొందిన రైతులు, వారి కుటుంబాలకు కష్టకాలంలో ఆర్థిక భరోసా కల్పించేందుకు సంరక్షణ సంక్షేమ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, సభ్యులు అనారోగ్యంతో మృతి చెందిన సమయంలో వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా గ్రూప్ ఇన్సూరెన్స్ ద్వారా రూ.లక్ష ఆర్థిక సహాయం అందించడం కుటుంబానికి కొంతమేర భరోసాను కల్పిస్తుందని, రైతు కుటుంబాల్లో ఆపద సమయంలో సహకార సంఘం ఒక కుటుంబ సభ్యుడిలా అండగా నిలవాలనే ఉద్దేశంతో పనిచేస్తున్నామని బండారి మల్లయ్య తెలిపారు. రైతులకు వ్యవసాయ సేవలు అందించడంతో పాటు, వారి కుటుంబాల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. అనారోగ్యంతో తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన సమయంలో ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన డీసీసీబీ ఖమ్మం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బండారి మల్లయ్య డైరెక్టర్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కసనబోయిన శ్రీనివాస్, సహకార సంఘ కార్యదర్శి రేగళ్ల సురేందర్, స్టాఫ్ అసిస్టెంట్ తుడుం రాజేష్, గట్ల అనూష, రేగళ్ల గణేష్, సిబ్బంది మాలోత్ సురేష్, ఉప్పరిపల్లి వెంకటేష్, నీలారపు సతీష్, సంగీత తదితరులు పాల్గొన్నారు.

# ఊపిరితిత్తుల శస్త్రచికిత్సలకు భయపడాల్సిన అవసరం లేదు




ఖమ్మం,ఆగస్టు,20: లోకల్ గైడ్:ఖమ్మం : ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులకు ప్రస్తుతం అత్యాధునిక శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని , ఊపిరితిత్తుల శస్త్రచికిత్సలు ప్రమాదకరమనే అపోహను ప్రజలు వీడాలని యశోద ఆసుపత్రి సోమాజిగూడ శాఖకు చెందిన థొరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి అన్నారు . గురువారం ఖమ్మం జిల్లా కేంద్రంలో యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ థొరాసిక్ సర్జరీ అంటే కేవలం గుండెకు సంబంధించిన శస్త్రచికిత్స కాదని , గుండెకు సంబంధించిన శస్త్రచికిత్సలను కార్డియో థొరాసిక్ సర్జరీగా పిలుస్తారని తెలిపారు . ఊపిరితిత్తులు , ఛాతీ భాగానికి సంబంధించిన శస్త్రచికిత్సలకు ప్రత్యేకంగా థొరాసిక్ సర్జరీ అనే విభాగం ఉందన్నారు . ముఖ్యంగా కొవిడ్ తర్వాత ఊపిరితిత్తుల వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెరిగిందని చెప్పారు . ఊపిరితిత్తులకు సంబంధించిన అనేక సమస్యలకు ప్రస్తుతం ప్రత్యేక శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని అన్నారు . యశోద ఆసుపత్రి సోమాజిగూడలో పల్మనాలజీ , థొరాసిక్ సర్జరీ సేవలను 24 గంటలూ అందిస్తున్నామని చెప్పారు . అదేవిధంగా ఊపిరితిత్తుల మార్పిడి (లంగ్ ట్రాన్స్‌ప్లాంట్) సేవలను కూడా ప్రారంభించామని , ఇప్పటికే విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించి పలువురు రోగులు కోలుకుని ఆరోగ్యంగా ఉన్నారని వివరించారు . ఎండ్ స్టేజ్ లంగ్ డిసీజ్‌తో బాధపడుతున్న వారికి ఊపిరితిత్తుల మార్పిడి కొత్త జీవితాన్ని అందించే అవకాశముందని డాక్టర్ రోహన్ రెడ్డి తెలిపారు . ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజెస్ , ధూమపానం కారణంగా వచ్చే సీఓపీడీ వంటి వ్యాధుల్లో ఒక దశ తర్వాత ఊపిరితిత్తుల పనితీరు పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉంటుందని చెప్పారు . అలాంటి రోగులు శ్వాస తీసుకోవడానికి కూడా తీవ్ర ఇబ్బందులు పడుతూ, ఆయాసంతో జీవన్మరణ పరిస్థితిని ఎదుర్కొంటారని, వారికి లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు . క్షయ వ్యాధి కారణంగా ఊపిరితిత్తుల్లో కొంత భాగం దెబ్బతినడం, దగ్గులో రక్తం పడటం , ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి సమస్యలకు కూడా శస్త్రచికిత్స అవసరం కావచ్చని తెలిపారు . ప్రస్తుతం ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ఆధునిక పద్ధతుల్లో శస్త్రచికిత్సలు చేస్తున్నామని చెప్పారు . మినిమల్ ఇన్వేసివ్ థొరాసిక్ సర్జరీ ద్వారా చిన్న కోతలతోనే ఊపిరితిత్తుల్లోని వ్యాధిగ్రస్త భాగాన్ని తొలగించే అవకాశం ఉందన్నారు . సాధారణంగా ఒకటి నుంచి రెండు సెంటీమీటర్ల పరిమాణంలో చిన్న కోతలతో శస్త్రచికిత్స చేయడం వల్ల రోగులు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు . దీనికి మరింత ఆధునిక రూపంగా రోబోటిక్ థొరాసిక్ సర్జరీ అందుబాటులోకి వచ్చిందని , యశోద ఆసుపత్రిలో ఈ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు . గతంలో ఊపిరితిత్తుల శస్త్రచికిత్స అంటే చాలా ప్రమాదకరమని భావించి రోగులు భయపడేవారని , ప్రస్తుతం ఆధునిక వైద్య సాంకేతికతతో ఈ శస్త్రచికిత్సలు సురక్షితంగా నిర్వహించగలుగుతున్నామని డాక్టర్ రోహన్ రెడ్డి పేర్కొన్నారు . సూర్యాపేట , ఖమ్మం ప్రాంతాల నుంచి కూడా పలువురు రోగులకు శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు . ప్రజలకు ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు ఉంటే భయపడకుండా నిపుణులైన వైద్యులను సంప్రదించాలని సూచించారు . కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల్లో ఎవరికైనా ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలు ఉంటే ఈ సమాచారాన్ని వారికి చేరవేయాలని మీడియా ప్రతినిధులను కోరారు .ఊపిరితిత్తుల శస్త్రచికిత్సలు ఇకపై భయపడాల్సినంత ప్రమాదకరమైనవి కావు . ఆధునిక మినిమల్ ఇన్వేసివ్ , రోబోటిక్ థొరాసిక్ సర్జరీలతో సురక్షితంగా చికిత్స అందించవచ్చు . అవసరమైన రోగులకు లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ కూడా సాధ్యమే. సరైన సమయంలో నిపుణులను సంప్రదిస్తే మెరుగైన చికిత్స అందించవచ్చు" అని డాక్టర్ రోహన్ రెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమంలో యశోదా ఆసుపత్రి సీనియర్ మేనేజర్ శ్రీధర్ , అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ పథకాల అమలులో వేగం పెంచాలి
# సమన్వయంతో పనిచేసి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలి

సింగరేణి మండల స్థాయి సమీక్షలో డీడబ్ల్యూఓ ప్రమీల

ఖమ్మం జిల్లా, కారేపల్లి : ఆగస్టు 20 (లోకల్ గైడ్) : ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పూర్తిస్థాయిలో చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని డీడబ్ల్యూఓ ప్రమీల సూచించారు. సింగరేణి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి ఆమె ప్రత్యేక అధికారిగా హాజరై వివిధ శాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, గ్రామపంచాయతీల పరిధిలో చేపడుతున్న మౌలిక వసతుల పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై అధికారులు సమగ్రంగా చర్చించారు. ఆయా శాఖల అధికారులు తమ పరిధిలో అమలు చేస్తున్న కార్యక్రమాలు, ఇప్పటివరకు సాధించిన పురోగతి, ఎదురవుతున్న సమస్యల వివరాలను సమావేశంలో సమర్పించారు.ఈ సందర్భంగా డీడబ్ల్యూఓ ప్రమీల మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి జాప్యం లేకుండా అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల నుంచి వచ్చే సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని అన్నారు.

**అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి :**




గ్రామపంచాయతీల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులు సూచించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రతి కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సేవల అందుబాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

శాఖల మధ్య సమన్వయమే కీలకం :

ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని సమావేశంలో అధికారులు పేర్కొన్నారు. ఒక శాఖకు సంబంధించిన సమస్య మరో శాఖ పరిధితో ముడిపడి ఉన్నప్పుడు పరస్పర సమన్వయంతో వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వంపై మరింత నమ్మకం కలిగేలా పారదర్శకంగా సేవలు అందించాలని తెలిపారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ పద్మతో పాటు మండల స్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# చిత్రపురి కాలనీలో ఘనంగా మెగా రక్తదాన శిబిరం

మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదానం.. సినీ కార్మికుల సేవా స్ఫూర్తికి నిదర్శనం

వల్లభనేని అనిల్‌కుమార్, పీఎస్ఎన్ దొర ఆధ్వర్యంలో నిర్వహణ



కుత్బుల్లాపూర్ ఆగస్టు 20 (లోకల్ గైడ్ ప్రతినిధి)సినీ కార్మికుల పక్షపాతి, మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని చిత్రపురి కాలనీలో మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. చిత్రపురి కాలనీ ఎల్ఐజీ ప్రాంతంలో వల్లభనేని అనిల్‌కుమార్, పీఎస్ఎన్ దొర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు, కళాకారులు, కార్మికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేశారు.మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజును కేవలం




వేడుకగా కాకుండా సామాజిక సేవాకార్యక్రమంగానిర్వహించాలనే ఉద్దేశంతో ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, అందుకే చిరంజీవి జన్మదిన వేడుకలకు సేవా కార్యక్రమాన్ని జోడించినట్లు పేర్కొన్నారు.సినీ కార్మికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంతెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు, చిత్రపురి కాలనీ మాజీ అధ్యక్షులు వల్లభనేని అనిల్‌కుమార్ మాట్లాడుతూ సినీ పరిశ్రమ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమన్నారు. చిత్రపరిశ్రమలో పనిచేసే ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.మెగాస్టార్ చిరంజీవి సినీ కార్మికుల పట్ల ఎప్పటికప్పుడు ప్రత్యేకమైన అభిమానాన్ని, ఆప్యాయతను చూపించారని, ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఒకరి రక్తదానం మరొకరి ప్రాణాన్ని నిలబెట్టే గొప్ప సేవ అని, యువత రక్తదాన కార్యక్రమాల్లో మరింతగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.పీఎస్ఎన్ దొర ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంచిత్రపురి కాలనీ, ఫిల్మ్ ఫెడరేషన్ మాజీ సెక్రటరీ పీఎస్ఎన్ దొర మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరానికి సినీ రంగానికి చెందిన వారు, అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో స్పందించడం అభినందనీయమన్నారు.రక్తం కృత్రిమంగా తయారు చేయలేమని, ఒక వ్యక్తి రక్తదానం చేస్తే అది అవసరమైన సమయంలో పలువురికి ఉపయోగపడుతుందని తెలిపారు. ముఖ్యంగా యువతలో రక్తదానంపై అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలుదోహదపడతాయని పేర్కొన్నారు.సినీ ప్రముఖుల సందడిఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు హీరో శ్రీకాంత్‌తో పాటు సినీ రంగానికి చెందిన ప్రముఖులు హాజరై రక్తదాతలను అభినందించారు. అలాగే చిరంజీవి కుటుంబానికి చెందిన సుస్మిత, నిహారిక తదితరులు కార్యక్రమంలో పాల్గొని సేవా కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. సినీ ప్రముఖుల రాకతో చిత్రపురి కాలనీలో సందడి నెలకొంది.రక్తదానం చేస్తున్న ప్రతి ఒక్కరిని నిర్వాహకులు అభినందిస్తూ, సమాజ సేవలో ముందుండాలని కోరారు. రక్తదాతలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిస్థితులను పరిశీలించిన అనంతరం రక్తసేకరణ చేపట్టారు.అభిమానుల నుంచి విశేష స్పందనమెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరానికి అభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. చిరంజీవిపై ఉన్న అభిమానాన్ని సామాజిక సేవగా మలచుకోవడం సంతోషంగా ఉందని పలువురు రక్తదాతలు తెలిపారు.చిరంజీవి పుట్టినరోజు వేడుకలు అంటే కేవలం కేక్ కటింగ్, సంబరాలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మరింత అర్థవంతంగా మారుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.సేవా కార్యక్రమాలకు చిత్రపురి కాలనీ వేదికసినీ పరిశ్రమకు చెందిన వేలాది మంది కార్మికులు, కళాకారులకు చిత్రపురి కాలనీ ఒక ముఖ్యమైన నివాస ప్రాంతంగా ఉంది. ఇక్కడ సామాజిక, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సినీ కార్మికుల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేయవచ్చని నిర్వాహకులు తెలిపారు.భవిష్యత్తులోనూ రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, విద్యా సహాయం, పేదలకు అండగా నిలిచే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని వారు తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ మెగా రక్తదాన శిబిరం సినీ పరిశ్రమలో సేవా స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.సినీ కార్మికుల సంక్షేమం, సమాజ సేవ, మానవతా విలువలను ముందుకు తీసుకెళ్లే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని వల్లభనేని అనిల్‌కుమార్, పీఎస్ఎన్ దొర తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి



## సాంకేతిక భారత నిర్మాణానికి బాటలు వేసిన మహానేత రాజీవ్ గాంధీ

## ఐటీ, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి పునాదులు వేశారు

### యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్ ఘన నివాళి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : ఆగస్టు 20 (లోకల్ గైడ్) : భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. హర్ష నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో ఐటీ, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు నడిపించిన దార్శనిక నాయకుడిగా ఆయన చిరస్మరణీయుడని అన్నారు. టెలికమ్యూనికేషన్స్, వాణిజ్యం, రక్షణ, విమానయాన రంగాల్లో సంస్కరణలకు శ్రీకారం చుట్టి దేశ అభివృద్ధికి నూతన దిశానిర్దేశం చేశారని తెలిపారు. విద్యావకాశాల్లో సమానత్వం కోసం జాతీయ విద్యా విధానానికి ప్రాధాన్యత కల్పించడంతో పాటు యువత, మహిళలు రాజకీయాల్లో మరింతగా భాగస్వాములు కావడానికి రాజీవ్ గాంధీ ప్రోత్సాహం అందించారని అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా అధికార వికేంద్రీకరణకు బలమైన పునాది వేసి, గ్రామీణ స్థాయిలో ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. దేశాన్ని సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లేందుకు రాజీవ్ గాంధీ వేసిన బాటలు నేటి ఆధునిక భారత అభివృద్ధిలో స్పష్టంగా కనిపిస్తున్నాయని హర్ష నాయక్ అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ యువత దేశ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ అమూల్య సేవలను స్మరించుకుంటూ ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు.

## రాజీవ్ గాంధీ ఆశయా సాధనకు కృషి చేయాలి.

### - డీసీసీ అధ్యక్షుడు జాదవ్ ధారాసింగ్ నాయక్.

### - ఇందూర్లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.



లోకల్ గైడ్ /తాండూర్: దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్ అన్నారు. గురువారం పెద్దేముల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి అధ్వర్యంలో ఇందూరు గ్రామంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్ హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జైరామ్ తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారికి పెన్నులు, పెన్సిళ్లు, కాంపాక్స్ బాక్సులు అందజేశారు. ఈ సందర్భంగా ధారాసింగ్ నాయక్ మాట్లాడుతూ... ఆధునిక భారత నిర్మాణంలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని, టెక్నాలజీ అభివృద్ధితో పాటు పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామీణ ప్రాంతాలకు అధికారాలను అందించారని కొనియాడారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ఆయన చూపిన మార్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటయ్య, మండల ప్రెసిడెంట్ మైపాల్ రెడ్డి, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ నర్సింలు, సొసైటీ మాజీ డైరెక్టర్ మల్లేశం, మాజీ మండల ప్రెసిడెంట్ గోపాల్, రియాజ్, జిల్లా, మండల నాయకులు, సర్పంచులు సురేష్ నాయక్, రాములు, యువ నాయకులు మైపూజ్, హర్షవర్ధన్ రెడ్డి, బాలు, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కమిటీలే కాంగ్రెస్ పార్టీకి పునాది.

### - క్షేత్ర స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి:

- డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్



లోకల్ గైడ్/ తాండూర్: గ్రామ కమిటీలే కాంగ్రెస్ పార్టీకి పునాదులు అని డిసిసి అధ్యక్షులు ధారాసింగ్ అన్నారు. గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దేముల్ మండలం జైరామ్ తండా, ఇందూరు గ్రామాల్లో కొనసాగుతున్న బూత్, విలేజ్ కమిటీల నియామక ప్రక్రియను వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్ పరిశీలించారు. ఈ మేరకు,నూతనంగా నియమితులైన బూత్, విలేజ్ కమిటీ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాదవ్ ధారాసింగ్ నాయక్ మాట్లాడుతూ... పార్టీకి బూత్, విలేజ్ స్థాయి కమిటీలే పునాది అని అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు. కాగా కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేస్తే పార్టీని మరింత బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి, కార్యవర్గ సభ్యులు గోపాల్, ఏ-బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సింలు, సర్పంచుల సంఘం అధ్యక్షులు నారాయణ గౌడ్, గ్రామ సర్పంచ్ వెంకట్,సీనియర్ నాయకులు మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, రియాజ్, నర్సింలు, జగన్, శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్, సర్పంచులు సురేష్, రాములు, యువ నాయకులు మహేష్, శ్రావణ్, హర్షవర్ధన్, శాంత్, నరేష్ తదితర గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కమిటీలే కాంగ్రెస్ పార్టీకి పునాది.

- క్షేత్ర స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి:

- డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్



లోకల్ గైడ్/ తాండూర్: గ్రామ కమిటీలే కాంగ్రెస్ పార్టీకి పునాదులు అని డిసిసి అధ్యక్షులు ధారాసింగ్ అన్నారు. గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దేముల్ మండలం జైరామ్ తండా, ఇందూరు గ్రామాల్లో కొనసాగుతున్న బూత్, విలేజ్ కమిటీల నియామక ప్రక్రియను వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్ పరిశీలించారు. ఈ మేరకు,నూతనంగా నియమితులైన బూత్, విలేజ్ కమిటీ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాదవ్ ధారాసింగ్ నాయక్ మాట్లాడుతూ... పార్టీకి బూత్, విలేజ్ స్థాయి కమిటీలే పునాది అని అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు. కాగా కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేస్తే పార్టీని మరింత బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి, కార్యవర్గ సభ్యులు గోపాల్, ఏ-బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సింలు, సర్పంచుల సంఘం అధ్యక్షులు నారాయణ గౌడ్, గ్రామ సర్పంచ్ వెంకట్,సీనియర్ నాయకులు మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, రియాజ్, నర్సింలు, జగన్, శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్, సర్పంచులు సురేష్, రాములు, యువ నాయకులు మహేష్, శ్రావణ్, హర్షవర్ధన్, శాంత్, నరేష్ తదితర గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ కాంగ్రెస్‌లో అంతర్గత కలహాలు.

- పరిష్కారంలో చూపటంలో టౌన్ అధ్యక్షుడు విఫలమవుతున్నారా?
- జయంతి అనంతరం ఇద్దరు కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం.
- సమన్వయ లోపంపై పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి.



లోకల్ గైడ్/ తాండూర్ తాండూర్ పట్టణ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు, నాయకుల మధ్య సమన్వయ లోపం మరోసారి చర్చనీయాంశంగా మారింది. పార్టీ కార్యక్రమాలు సజావుగా సాగాల్సిన సమయంలోనే నాయకుల మధ్య వివాదాలు చోటుచేసుకోవడం పార్టీ శ్రేణుల్లో ఆందోళనకు కారణమవుతోంది. తాజాగా రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమం అనంతరం రాజీవ్ కాలనీలో ఒకే పార్టీకి చెందిన ఇద్దరు సీనియర్ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. నాయకుల మధ్య విభేదాలు.. పెరుగుతున్న అసంతృప్తి. రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమం పూర్తయిన అనంతరం నాయకులు, కార్యకర్తలు అక్కడి నుంచి వెళ్లిన తర్వాత ఈ వివాదం తలెత్తినట్లు తెలుస్తోంది. ఇద్దరు సీనియర్ నాయకుల మధ్య మాటామాటా పెరగడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. అయితే ఈ వివాదానికి అసలు కారణం ఏమిటన్నది స్పష్టంగా తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా, తాండూర్ టౌన్ అధ్యక్షుడిగా బాతుల నాగు బాధ్యతలు చేపట్టిన తర్వాత పట్టణ కాంగ్రెస్‌లో నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం ఆశించిన స్థాయిలో లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పార్టీలో పలు సమస్యలు, అంతర్గత విభేదాలు తలెత్తుతున్నప్పటికీ వాటిని పరిష్కరించి నాయకులు, కార్యకర్తలను ఒక్కతాటిపైకి తీసుకురావడంలో టౌన్ అధ్యక్షుడి పనితీరుపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. సమస్యలకు పరిష్కారం చూపడంలో నాయకత్వ వైఫల్యమా? పార్టీలో అంతర్గతంగా తలెత్తే చిన్నచిన్న సమస్యలను సకాలంలో పరిష్కరించి, అవి పెద్ద వివాదాలుగా మారకుండా చూడాల్సిన బాధ్యత పట్టణ అధ్యక్షుడిపై ఉంటుందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. అయితే సమస్యలు పరిష్కారం కాకుండా తరచూ నాయకుల మధ్య విభేదాలు బహిర్గతం కావడం టౌన్ అధ్యక్షుడి నాయకత్వంపై ప్రశ్నలు తలెత్తేలా చేస్తోందని పలువురు పేర్కొంటున్నారు. పార్టీని బలోపేతం చేయాల్సిన సమయంలో నాయకుల మధ్య విభేదాలు, పరస్పర ఆరోపణలు చోటుచేసుకోవడం కార్యకర్తల్లో అయోమయానికి దారితీస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తక్షణమే అధిష్ఠానం జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని పార్టీ శ్రేణులు కోరుతున్నాయి.

## రాజీవ్ గాంధీ సేవలు దేశానికి చిరస్మరణీయం

### డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి



లోకల్ గైడ్/ సంగారెడ్డి :మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణంలోని ఐబీ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ విగ్రహానికి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ



దేశానికి అందించిన సేవలను ఆమె స్మరించుకున్నారు. దేశాన్ని ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు తీసుకెళ్లడంలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని నిర్మలా జగ్గారెడ్డి పేర్కొన్నారు. యువతకు ప్రాధాన్యతనిస్తూ, సమాచార సాంకేతిక రంగం అభివృద్ధికి ఆయన వేసిన పునాదులు దేశ ప్రగతికి ఎంతో దోహదపడ్డాయని అన్నారు. దేశంలో టెలికాం, కంప్యూటర్ రంగాల విస్తరణకు రాజీవ్ గాంధీ తీసుకున్న చర్యలు భవిష్యత్ భారత నిర్మాణానికి బాటలు వేశాయని తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, యువతకు ఓటు హక్కు కల్పించడం వంటి కీలక నిర్ణయాల ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు రాజీవ్ గాంధీ కృషి చేశారని ఆమె గుర్తుచేశారు. దేశ సమగ్రత, ఐక్యత, అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను, ఆలోచనా విధానాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని నిర్మలా జగ్గారెడ్డి పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్, వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, సంగారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, కౌన్సిలర్ లు గడ్డం రాజు, రమేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తారా?

- జి ఒ 97ను వెంటనే రద్దు చేయాలి
- పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర
- విద్యార్థుల ప్రయోజనాలను దెబ్బతీసే నిర్ణయాలను ప్రభుత్వం విరమించుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జి ఒ 97ను వెంటనే రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యపై ఆధారపడుతున్న వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసేలా ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా అన్ని వర్గాలకు చెందిన వేలాది మంది విద్యార్థులు పాలిటెక్నిక్ విద్యను అభ్యసిస్తున్నారని, డిప్లమా పూర్తి చేసిన వారికి సాంకేతిక రంగంలో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. అలాంటి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, దానికి విరుద్ధంగా +ూ 97 తీసుకురావడం విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేయడమేనని అన్నారు. రాష్ట్ర సాంకేతిక విద్యా పరిధిలో కొనసాగుతున్న పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను యూనివర్సిటీల పరిధిలోకి మార్చే ప్రయత్నాలు చేయడం ద్వారా పాలిటెక్నిక్ కోర్సులను క్రమంగా నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో జాప్యం, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కొరత వంటి సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించకుండా పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థనే దెబ్బతీసే నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పాలిటెక్నిక్ విద్యను యథావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన ఆలోచనా విధానాన్ని మార్చుకొని జి ఒ 97ను తక్షణమే రద్దు చేయాలని కోరారు. విద్యార్థుల ప్రయోజనాలకు భంగం కలిగించే నిర్ణయాలను ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే, విద్యార్థుల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అవసరమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అంజయ్య యాదవ్ హెచ్చరించారు.

## ప్రభుత్వ భూముల కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### తహసీల్దార్‌కు, గ్రామపంచాయతీ సర్పంచ్ కి తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ బృందం వినతిపత్రం





చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :చర్ల మండల కేంద్రంలోని గ్రామ కంఠం ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై రెవెన్యూ, గ్రామపంచాయతీ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం చర్ల మండల కేంద్రంలోని తహసీల్దార్‌కు, గ్రామపంచాయతీ సర్పంచ్‌కు తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ బృందం వినతిపత్రం అందజేసింది. చర్ల గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 117లో సుమారు 378 ఎకరాల భూమి అన్యాక్రాంతానికి గురవుతోందని తుడుందెబ్బ నాయకులు పేర్కొన్నారు. విలువైన గ్రామ కంఠం ప్రభుత్వ భూములు వలస వచ్చిన గిరిజనేతరుల కబ్జాలో ఉన్నాయని ఆరోపించారు. ప్రభుత్వ భూములను గుర్తించి, తహసీల్దార్, గ్రామపంచాయతీ అధికారులు సంయుక్తంగా ప్రభుత్వ భూములుగా సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అమలులో ఉన్న ఎల్‌టీఆర్, 1/70, 1996 పేసా చట్టాలు పూర్తిస్థాయిలో అమలు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని వారు ఆరోపించారు. ఆదివాసీ పోరాట వీరులు సాధించిన హక్కులు, చట్టాల ఫలాలు స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా ఆదివాసీలకు అందని ద్రాక్షగానే మిగిలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఆదివాసీ హక్కుల కోసం పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ పొలిట్‌బ్యూరో సభ్యులు వాసం ముసలయ్య, విద్యార్థి జేఏసీ రాష్ట్ర నాయకులు ఇర్ప ప్రకాష్ దొర, తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, మండల కమిటీ సభ్యులు యాక సురేంద్ర, మడప అనిల్, సారెం హరిదీప్, సోడి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక భూమి ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి




నిజామాబాదు జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 20: నిజామాబాదు జిల్లా బాల్కొండ మండలం బస్సాపూర్ గ్రామానికి చెందిన దళిత స్మశాన వాటికకు సంబంధించిన భూమిని ఆక్రమణకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ గ్రామానికి చెందిన దళితులు గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలోని సర్వే నంబర్ 612లో ఉన్న స్మశాన వాటిక భూమిని ఒకే కుటుంబానికి చెందిన తోట పెంటన్న, తోట గణేష్‌లు ఆక్రమించారని వినతిపత్రంలో పేర్కొన్నారు. స్మశాన వాటిక భూమి విషయంలో ప్రశ్నించేందుకు వెళ్లిన దళితులను బెదిరిస్తూ, భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. గతంలో స్మశాన వాటిక భూమిని పరిరక్షించేందుకు ప్రయత్నించిన దళిత గోసంగిలపై కూడా కేసులు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు. దళిత గోసంగి స్మశాన వాటిక భూమిని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఈ విషయంలో అధికారులు వెంటనే జోక్యం చేసుకుని భూమిని పరిశీలించి ఆక్రమణలు తొలగించాలని కోరారు. స్మశాన వాటిక భూమి విషయంలో సమగ్ర విచారణ జరిపి, భూమిని పరిరక్షించడంతో పాటు ఆక్రమణకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను వారు కోరారు. ఈ సమస్యపై తక్షణమే రెవెన్యూ అధికారులతో సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితిని నిర్ధారించి, దళితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి అధికార ప్రతినిధి గంధం రాజేష్, బేడ బుడగ జంగం జన సంఘం జిల్లా అధ్యక్షులు డొక్క రంజిత్, ఉపాధ్యక్షులు సదుల రాజేశ్వర్, మాజీ సర్పంచులు కర్రే లింగస్వామి, కర్రే గంగయ్య గోసంగి కులస్తులు నడిపి సాయిలు, కర్రే రాజన్న, రాసుల గంగాధర్, గంగయ్య లతో పాటు 50మంది దళిత గోసంగి కులస్తులు పాల్గొన్నారు.

## ఆలూరులో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.......

## ఏపీ మోడల్ స్కూల్లో పోలీసుల ప్రత్యేక అవగాహన సదస్సు.......

ఆలూరు పోలీస్ స్టేషన్ ఎస్.ఐ మన్మథ విజయ్ మరియు సిబ్బంది బుధవారం ఆలూరు పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు. ప్రస్తుత సమాజంలో యువత ఎదుర్కొంటున్న సమస్యలపై పోలీసులు వివరంగా అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చట్టపరంగా నేరమని, సమాచారం కోసం 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఈవ్-టీజింగ్ - పాఠశాలకు వెళ్లే సమయంలో మహిళలు, బాలికల పట్ల అసభ్య ప్రవర్తన చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాలు- సోషల్ మీడియా, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సమస్య వస్తే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళలపై నేరాలు - ఏ సమయంలోనైనా ఇబ్బంది వస్తే 112 ఎమర్జెన్సీ నంబర్‌ను డయల్ చేయాలని వివరించారు. ×ఎ=ూ కాల్స్- పోలీస్ శాఖ నుండి వచ్చే ×ఎ=ూ కాల్స్ ఉద్దేశ్యం గురించి వివరించారు. మాదకద్రవ్యాల నివారణ డ్రగ్స్, గంజాయి, సిగరెట్ వల్ల జీవితాలు నాశనం అవుతాయని, సహాయం కోసం 1972 నంబర్‌ను ఉపయోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడంలి - డ్రంక్ డ్రైవింగ్ వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలు, వాటి పరిణామాల గురించి వివరించారు. అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులను చూసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. చివరగా ఎస్.ఐ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టడంతో పాటు సమాజంలో జరిగే నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా సమస్య వస్తే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. విద్యార్థులకు హెల్ప్ లైన్ నంబర్లు ఉన్న కరపత్రాలను పంపిణీ చేశారు. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేశభక్తి అంటే పాలకులకు భజన చేయడం కాదు-ప్రభుత్వాల వైఫల్యాలను ఎత్తిచూపవడమే:-నేహా బోరా (ఐసా అధ్యక్షురాలు)

కామ్రేడ్ నేహా బోరా తెలంగాణ పర్యటన సందర్భంగా లామాకాన్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో, ఆమె దేశ యువత గురించి ప్రసంగించారు. కామ్రేడ్స్, విప్లవ రంగస్థలం మీద ఎర్రజెండా నీడన నిలబడి మీ అందరికీ నా హృదయపూర్వక విప్లవ జోహార్లు అని ఐసా అధ్యక్షురాలు నేహా బోరా అన్నారు. హైదరాబాద్‌లోని, ఈ ప్రగతిశీల గడ్డ మీద, మీ కళ్లలోకి చూస్తూ మాట్లాడుతుంటే నా గుండెల్లో పోరాట పటిమ మరింత రెట్టింపు అవుతోంది. మొన్నటికి మొన్న ఢిల్లీలోని, జంతర్ -మంతర్ వేదికగా మేము విద్యా రంగాన్ని రక్షించుకోవడం కోసం, పేపర్ లీకేజీల మాఫియాపై, విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న ప్రభుత్వ విధానాలపై సుదీర్ఘ పోరాటం చేసినప్పుడు... అక్కడ మాపై పోలీసుల దమనకాండ సాగింది. లాఠీ దెబ్బలతో మా గొంతు నొక్కాలని చూశారు. ఆ సంక్షోభ సమయంలో ఢిల్లీ వీధుల్లోనే కాకుండా, ఇక్కడ హైదరాబాద్ వీధుల్లో కూడా మీరు మా కోసం గళం ఎత్తారనీ, ఆనాడు మీరు చూపిన ఆత్మీయత, ఆ అచంచలమైన సంఘీభావమే ఢిల్లీ గడ్డపై మా వెన్నంటి నిలిచి మాకు కొండంత బలాన్నిచ్చింది. ఆ పోరాట స్ఫూర్తే ఈరోజు నన్ను మీ ముందు నిలబెట్టిందన్నారు. ఈ దేశాన్ని పాలిస్తున్న పెద్దలకు, పాలకులకు మనమంటే కేవలం ఐదేళ్లకోసారి ఎన్నికల బరిలో గుర్తొచ్చే ఓట్లు మాత్రమే. బ్యాలెట్ పేపర్‌పై పడే ముద్రలే తప్ప, మనకంటూ సొంత ఆలోచనలు ఉండకూడదని, మన గొంతు నొక్కేయాలని చూస్తారు. కానీ నేడు మా తరం ఆ కట్టుబాట్లను, ఆ బానిసత్వపు ధోరణిని బద్దలు కొడుతోంది. ఈ గడ్డపైనే, మా అన్న రోహిత్ వేముల రాసిన ఆఖరి అక్షరాలు మా గుండెల్లో చెరగని గాయంగా, నిత్య చైతన్య దీపంగా నిలిచాయి. 'మనుషులను మనుషులుగా కాకుండా కేవలం ఓట్లుగా, సంఖ్యలుగా చూసే ఈ వ్యవస్థ సమూలంగా మారాలి' అని రోహిత్ కన్న కలలను సాకారం చేసే బాధ్యత ఇప్పుడు మన అందరి భుజస్కందాల మీదా ఉందన్నారు. దేశభక్తి అంటే పాలకులకు భజన చేయడం కాదుఈ దేశాన్ని నిజంగా ప్రేమించడమంటే... ఈ దేశంలో ఉన్న చీకటి కోణాలను, లోపాలను, అసమానతలను, ప్రభుత్వాల వైఫల్యాలను నిర్భయంగా ఎత్తిచూపడమే, నోట్ల రద్దుతో సామాన్యుల జీవితాలు ఎలా తలకిందులయ్యాయో, పౌరసత్వ చట్టాల పేరుతో ఈ దేశ ప్రజలను మనిషికి మనిషికి మధ్య శత్రువులుగా ఎలా విడదీశారో కళ్లారా చూడటమే అసలైన దేశభక్తి అంతేతప్ప, పాలకుల తప్పులను గుడ్డిగా సమర్థించడం దేశభక్తి కాదన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# నిజామాబాదు నగరంలో విషాదం...

### గోడ కూలి వ్యక్తి మృతి



నిజామాబాద్? జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగష్టు 20: పొట్టకూటి కోసం కూలీ పనుల కై వచ్చిన ఓ వ్యక్తి గోడ కూలి మృతి చెందాడు. ఈ ఘటన నగరంలో చోటు చేసుకుంది. నగరంలోని నాల్గో టౌన్ పరిధిలోని వినాయక్?నగర్?లో ఓ ఇంటిపై ఉన్న గోడను కూల్చివేసేందుకు బోధన్? నుంచి వచ్చిన అడ్డా కూలీ వెళ్లాడు. అయితే గోడను కూలగొట్టే క్రమంలో అకస్మాత్తుగా అది అతడిపై పడింది. దీంతో అక్కడికక్కడే సదరు కూలి మృతి చెందాడు. సమాచారం అందుకున్న నాల్గో టౌన్? ఎస్?హెచ్?వో సతీష్? సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేశారు. ఎస్సై సాయన్న కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని జీజీహెచ్?కు తరలించారు.

## అంబ సత్రం భూములపై సమగ్ర విచారణ చేపట్టాలి

### జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు డిమాండ్



లక్ష్మీదేవిపల్లి : లోకల్ గైడ్ న్యూస్ :మండల పరిధిలోని అనిశెట్టిపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా దళితులు సాగు చేసుకుంటున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయానికి సంబంధించిన అంబ సత్రం భూములను తిరిగి దళితులకు అప్పగించాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ అనిశెట్టిపల్లి గ్రామంలోని అంబ సత్రం భూములను స్థానిక దళితులు ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. అయితే కాలక్రమంలో కొందరు అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులు నయానో, భయానో దళితులను బెదిరించి వారి వద్ద నుంచి భూములను స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. అనంతరం కొందరు అధికారులతో కుమ్మక్కై రికార్డులను సైతం తారుమారు చేశారని ఆయన ఆరోపించారు. అంబ సత్రం భూములకు సంబంధించి క్రయవిక్రయాలు జరిగే అవకాశం లేదనే విషయాన్ని అధికారులు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అంబ సత్రం అధికారులు క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించి, సమగ్ర విచారణ చేపట్టి సర్వే నిర్వహించాలని కోరారు. అర్హులైన దళితుల పేర్లను రికార్డుల్లో నమోదు చేసి వారికి భూములను తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే సంబంధిత అధికారులతో పాటు భూములను స్వాధీనం చేసుకున్న వ్యక్తులపై రాష్ట్ర, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్లను ఆశ్రయించి ఫిర్యాదు చేస్తామని వాసుమల్ల సుందర్రావు హెచ్చరించారు. దళితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోకపోతే దశలవారీగా ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.

## తహసీల్దార్ హామీతో ఆమరణ నిరాహార దీక్ష విరమణ

### మాట తప్పితే మరోమారు పోరాటం తప్పదు : మహా రుద్రసేన వ్యవస్థాపకులు కొండా చరణ్





చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :చర్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయానికి సంబంధించిన ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుంచి కాపాడాలని మహా రుద్రసేన ఆధ్వర్యంలో కొండా చరణ్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను తహసీల్దార్ హామీతో విరమించారు. 8వ రోజులుగా కొనసాగిన దీక్ష శిబిరాన్ని ఎనిమిదో రోజు తహసీల్దార్, ఎస్సై నర్సిరెడ్డి సందర్శించారు. దీక్ష డిమాండ్లను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఆక్రమణకు పాల్పడే వారిపై తక్షణమే కేసులు నమోదు చేస్తామని, అక్కడ నిర్మించిన కట్టడాలను త్వరలోనే తొలగిస్తామని, విద్యుత్ మీటర్లను రద్దు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆలయ భూమికి సంబంధించిన అంశంపై ఉన్నతాధికారులతో చర్చించి వారి సూచనల మేరకు నిర్ణయం తీసుకుంటామని, అప్పటివరకు ఎవరూ ఆ భూముల్లోకి వెళ్లరాదని అధికారులు స్పష్టం చేసినట్లు కొండా చరణ్ తెలిపారు. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ ఆక్రమణదారులపై వీలైనంత త్వరగా కేసులు నమోదు చేయాలని, ఇళ్లకు ఏర్పాటు చేసిన విద్యుత్ మీటర్లను వెంటనే తొలగించాలని కోరారు. ఆ భూమి ఆలయానికి సంబంధించినదేనని, దానిని ఆలయ కమిటీకి అప్పగించడమే న్యాయమని అన్నారు. అప్పటివరకు ఆలయ భూమిలో పూజలు నిర్వహించేందుకు అనుమతి కల్పించాలని కోరారు. ఆక్రమణదారులు తప్పు చేసిన నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులను సైతం అక్కడికి వెళ్లకుండా అడ్డుకోవడం సమంజసం కాదని అన్నారు. అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేస్తారనే నమ్మకంతో ప్రస్తుతానికి ఆమరణ నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలిపారు. భూమిని ఎలా కాపాడుకోవాలో తమకు తెలుసని, ఇకపై తమ పోరాటాన్ని మరో రూపంలో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అధికారులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే మరోమారు మహా ఉద్యమం చేపట్టడం తప్పదని హెచ్చరించారు. దీక్ష విజయవంతం కావడానికి సహకరించిన ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హిందూ దేవాలయాల రక్షణతో పాటు హిందువుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు హిందూ సమాజం ఐక్యంగా ఉండాలని, ధర్మ రక్షణ కోసం కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహా రుద్రసేన సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ రెండో వార్డు స్మశాన వాటికలో నీటి కొరత తీరుస్తున్న రెండో వార్డ్ కౌన్సిలర్ బచ్చలి నరేష్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్నగర్ మున్సిపాలిటీ రెండో వార్డు స్టేడియం దగ్గర గల స్మశాన వాటికలో నీటి ఇబ్బంది ఉండడంవల్ల ప్రజల సౌకర్యార్థం ఈరోజు రెండో వార్డ్ కౌన్సిలర్ బొచ్చలి నరేష్ ముందుకు వచ్చి బోర్ పాయింట్ చూపించడం జరిగింది. కౌన్సిలర్ మాట్లాడుతూ రెండో వార్డు పరిధిలో ఎలాంటి సమస్య ఉన్న నా ముందుకు వస్తే ఖచ్చితంగా నెరవేర్చుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బచ్చలి రమేష్, కొండే యాదయ్య, రవికుమార్, బైరమోని రవి, తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ లో ఘనంగా రాజీవ్ గాంధీ 82వ జయంతి

### ఘన నివాళులు అర్పించిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ వేడుకలు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా గురువారం షాద్నగర్ గర్ల్స్ హై స్కూల్ ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి " ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నివాళులు అర్పించారు సద్భావన దివస్" వేడుకలను ఘనంగా నిర్వహించారు .కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సద్భావన ప్రతిజ్ఞ చేయించారు.గవర్నమెంట్ హాస్పిటల్ లో బ్రెడ్ పళ్ళు పంపిణీ చేశారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "రాజీవ్ గాంధీ ఆధునిక భారత నిర్మాత. కంప్యూటర్, టెలికాం విప్లవం, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు, పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాల అభివృద్ధికి ఆయన వేసిన పునాదులు ఈరోజు దేశం గర్వంగా చెప్పుకుంటోంది. యువతను ముందుకు తీసుకొచ్చిన నాయకుడు ఆయన" అని కొనియాడారు.కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగునూరి బసవేశ్వరప్ప కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ అలీఖాన్ కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇబ్రహీం కాంగ్రెస్ శ్రేణులు డంగు శ్రీనివాస్ యాదవ్ చెంది తిరుపతిరెడ్డి ముబారక్ అలీ ఖాన్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఖదీర్ కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి శ్రీశైలం గౌడ్ శంకర్ చందు కత్తి చంద్రశేఖరప్ప గంగ లింగారెడ్డి గూడా ఉప సర్పంచ్ అశోక్ సీతారాం తదితరులు పాల్గొన్నారు



## కలళ ద్వారా సామాజిక చైతన్యానికి పట్టాభిషేకం

### పాఠశాల స్థాయి బాల బాలికలు నాటిక పోటీలకు ఇన్నర్ వీల్ క్లబ్ సన్నాహాలు




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు20(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, నటనా ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడంతో పాటు, వారిని బాధ్యతాయుతమైన సమాజ హితులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఇన్నర్ వీల్ క్లబ్, వరంగల్ ఆధ్వర్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల పాఠశాల స్థాయి బాలల నాటిక పోటీలను నిర్వహించనున్నామని తెలిపారు వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. నాటికలో పాల్గొనే విద్యార్థులందరూ ఒకే పాఠశాలకు చెందినవారై ఉండాలి. ప్రతి నాటిక 30 నుంచి 45 నిమిషాల వ్యవధిలో ఉండాలి. ముందుగా పాఠశాలల ఆధ్వర్యంలో నాటికలను సిద్ధం చేయాలి. అనంతరం ఇన్నర్ వీల్ క్లబ్ ప్రత్యేక న్యాయ నిర్ణేతల బృందం ఆయా పాఠశాలలను సందర్శించి నాటికల నాణ్యతను పరిశీలించి తుది పోటీలకు ఎంపిక చేస్తుంది. కుల వివక్ష నిర్మూలన, మూఢనమ్మకాలు, నరబలి వ్యతిరేకత, ఈవ్‌టీజింగ్, బాలికలపై వేధింపుల నివారణ, కలుషిత ఆహారం, ఆరోగ్య భద్రత తదితర సామాజిక చైతన్య అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ప్రథమ బహుమతిగా రూ.10 వేల నగదు, షీల్డ్, ప్రశంసాపత్రం, ద్వితీయ బహుమతిగా రూ.8 వేల నగదు, షీల్డ్, ప్రశంసాపత్రం అందజేయనున్నారు. ప్రదర్శించిన ప్రతి నాటికకు రూ.5 వేల ప్రోత్సాహక పారితోషికం తో పాటు ఉత్తమ నటీనటులు, సాంకేతిక నిపుణులకు ప్రత్యేక జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేయనున్నారు. రిజిస్ట్రేషన్, ఎంట్రీల దాఖలుకు ఆగస్టు 30 చివరి తేదీ కాగా, నాటికల ప్రాథమిక పరిశీలన అక్టోబర్ 15 నుండి 30 వరకు నిర్వహించనున్నారు. తుది నాటిక పోటీలు, బహుమతుల ప్రదాన కార్యక్రమం నవంబర్ 12,13,14 తేదీల్లో జరగనుందని తెలియజేశారు.

# భూ భారతి చట్టంతో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం... రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

బేతుపల్లి రెవెన్యూ గ్రామంలో ఇప్పటికే 6 వేల ఎకరాల భూ రీ సర్వే పూర్తి

రీ సర్వేలో రైతుల అభ్యంతరాలు పరిష్కరించిన

తర్వాతే తుది హక్కుల నమోదు

వ్యవసాయ భూములకు వెళ్లే దారులను పరిరక్షించాలి..

దారులకు పట్టాలు ఇవ్వొద్దు

చెరువులను పరిరక్షించి అవసరమైన హద్దులు, రక్షణ చర్యలు చేపట్టాలి

రీ సర్వే అనంతరం 30 రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ..

ఆ తర్వాత ఆధార్ తరహాలో భూధార్ కార్డులు

వచ్చే ఏడాదిన్నరలో వ్యవసాయ భూములు, ఆబాది ఆస్తుల రీ సర్వే పూర్తి

అక్రమంగా 22ఏ భూముల క్రమబద్ధీకరణకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు

రాష్ట్రంలో భూ సమస్యలు లేని పరిస్థితి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం

నారాయణపురంలో రైతులతో ముఖా ముఖి

ప్రత్యేక అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రి




సత్తుపల్లి, ఆగస్టు 20: లోకల్ గైడ్:రాష్ట్రంలోని రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే భూభారతి చట్టం లక్ష్యమని, రైతుల భూ హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధి, నిజాయితీతో పనిచేస్తోందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.గురువారం సత్తుపల్లి మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో కడాస్ట్రల్, నాన్-కడాస్ట్రల్ గ్రామాల భూ రీ సర్వేపై నిర్వహించిన రైతుల ముఖాముఖి, ప్రత్యేక అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు.బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని భేతుపల్లి, రామానగరం, తాళ్లమడ, గంగారం, నారాయణపురం, రామగోవిందపురం, పాకాలగూడెం గ్రామాల పంచాయతీ ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.భూ రీ సర్వే ప్రక్రియ, భూ హక్కుల నమోదుపై తమకు ఉన్న సందేహాలు, సమస్యలను రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ భేతుపల్లి రెవెన్యూ గ్రామంలో గత 25 రోజులుగా సుమారు 6 వేల ఎకరాల భూ రీ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. భేతుపల్లి రెవెన్యూ గ్రామంలో మొత్తం 12,047 ఎకరాల భూమి ఉందని, మొత్తం భూమికి రీ సర్వే నిర్వహిస్తున్నా మని చెప్పారు. మిగిలిన మరో 6 వేల ఎకరాల భూమికి కూడా రీ సర్వే పూర్తి చేస్తామని తెలిపారు.రీ సర్వే సందర్భంగా రైతులకు ఏవైనా అభ్యంతరాలు, సందేహాలు లేదా లోపాలు కనిపిస్తే వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. రీ సర్వేలో ఏదైనా తప్పు జరిగితే రైతులు ఆ విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తే సరిదిద్దేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూస్తామని స్పష్టం చేశారు.వ్యవసాయ భూములకు వెళ్లే దారులు తప్పనిసరిగా ఉండేలా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పొలాలకు వెళ్లే దారులకు పట్టాలు ఇవ్వొద్దని, దారులను రైతుల భూముల్లో భాగంగా నమోదు చేయొద్దని స్పష్టం చేశారు. రైతులు తమ పొలాలకు సులభంగా చేరుకునేలా అవసరమైన అప్రోచ్ రోడ్లు, దారులను పరిరక్షించాలని సూచించారు.చెరువులను తప్పనిసరిగా పరిరక్షించాలని మంత్రి అన్నారు. చెరువులకు అవసరమైన హద్దులు, రక్షణ చర్యలు, కాంపౌండ్ నిర్మాణం వంటి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దులను కూడా స్పష్టంగా నిర్ధారించాలని సూచించారు. చెరువులను పరిరక్షిస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు.భేతుపల్లి రెవెన్యూ గ్రామంలో మొత్తం 12,047 ఎకరాల భూమి ఉండగా, సుమారు 2,026 ఎకరాలు అసైన్డ్ భూములుగా ఉన్నాయని ఇందులో సుమారు 980 ఎకరాలను పేదలకు అందించినట్లు చెప్పారు. ఇంకా సుమారు వెయ్యి ఎకరాల అసైన్డ్ భూముల్లో కొంతమంది రైతులు సాగు చేస్తున్నప్పటికీ వారికి పట్టాలు లేవని వివరించారు.అసైన్డ్ భూములకు సంబంధించిన పట్టాలు ఎక్కడా కోల్పోవని మంత్రి స్పష్టం చేశారు. అర్హులైన రైతుల హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతులకు భూమిపై హక్కులు కల్పించే ప్రక్రియలో నిబంధనలకు అనుగుణంగా అన్ని అంశాలను పరిశీలిస్తామని చెప్పారు.గత ప్రభుత్వ హయాంలో నిజంగా భూమిపై ఉన్న రైతులకు హక్కులు దక్కలేదని మంత్రి అన్నారు. భూములు లేని కొంతమందికి కూడా రైతుబంధు ప్రయోజనాలు అందిన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు.నాగార్జునసాగర్ పైలట్ ప్రాజెక్టు పరిధిలో నిర్వహించిన సర్వేలో సుమారు 3,400 వరకు నకిలీగా గుర్తించిన పట్టాదారు పాస్ బుక్‌లు బయటపడ్డాయని చెప్పారు. భూమి రైతులకు అత్యంత భావోద్వేగంతో కూడుకున్న అంశమని, ఇది రాజకీయ అంశం కాదని మంత్రి స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. నిజమైన రైతులకు భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.బేతుపల్లి గ్రామం తనకు కొత్త కాదని మంత్రి అన్నారు. గ్రామంలోని భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు కూడా గ్రామంలోని సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూ రీ సర్వే నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతి రైతు భూమికి ఖచ్చితమైన కోఆర్డినేట్లు, మ్యాప్ రూపొందించి, భూ హక్కులను నమోదు చేస్తామని చెప్పారు. రైతులు తుది టైటిల్స్ కోసం ఎదురుచూస్తున్నారని, రీ సర్వే పూర్తయిన తర్వాత ప్రక్రియను నిబంధనల మేరకు పూర్తి చేసి తుది హక్కులు అందజేస్తామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా భూ రీ సర్వే మొదటి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. వచ్చే ఏడాదిన్నర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ భూములతో పాటు ఆబాది ఆస్తుల రీ సర్వేను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.రీ సర్వే పూర్తయిన తర్వాత 30 రోజుల పాటు రైతుల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తామని మంత్రి తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, పరిష్కరించిన తర్వాతే తుది హక్కులను నమోదు చేస్తామని చెప్పారు. మనుషులకు ఆధార్ కార్డులు ఉన్నట్లుగా రైతుల భూములకు కూడా భూధార్ కార్డులు అందజేస్తామని తెలిపారు.రీ సర్వేలో ప్రతిరోజూ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని మంత్రి చెప్పారు. ప్రస్తుతం భేతుపల్లిలో కూడా ఇదే విధానంలో రీ సర్వే జరుగుతోందని తెలిపారు. రీ సర్వే సమయంలో కొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, రైతులు వాటిని అధికారుల దృష్టికి తీసుకువస్తే సరిచేసి తుది ప్రక్రియలో చేర్చుతామని అన్నారు. భూభారతి చట్టాన్ని తమ ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం తీసుకువచ్చిందని, చిత్తశుద్ధి, నిజాయితీతో భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు, రైతులకు తమ ప్రభుత్వ చిత్తశుద్ధి, నిజాయితీ ఏమిటో తెలుసని అన్నారు.గత ప్రభుత్వం ధరణికి సంబంధించి నిబంధనలు కూడా పూర్తిస్థాయిలో రూపొందించలేదని మంత్రి విమర్శించారు. భూభారతి చట్టానికి మాత్రం కేవలం మూడు నెలల్లోనే నిబంధనలు రూపొందించినట్లు తెలిపారు.భూభారతిచట్టం రైతులకు ఉపయోగపడేలా పనిచేస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా తాను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తున్నానని చెప్పారు. కొంతమంది ప్రతిపక్ష నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు త్వరలోనే వారికి మరోసారి బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు.రైతులే తమకు అత్యంత ముఖ్యమని, రాష్ట్రంలో భూ సమస్యలు లేకుండా చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రతిపక్షాలు ప్రజలను రెచ్చగొట్టి సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేసినా తాము పట్టించుకో బోమని మంత్రి అన్నారు. భూభారతి చట్టం రైతులకు ప్రయోజనం చేకూరేలా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి క్షేత్రస్థాయిలో అమలును పరిశీలిస్తానని చెప్పారు.భూభారతి చట్టం రాబోయే ఎన్నికల్లో తమ ప్రభుత్వానికి ప్రజల తీర్పుకు రెఫరెండంగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని అన్నారు.కొంతమంది భూ ఆక్రమణదారులు అమాయక ప్రజలను అడ్డుపెట్టుకుని 22ఏ భూములను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి ఇలాంటి ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. ఇప్పటికే వారిపై చర్యలు ప్రారంభించామని తెలిపారు.సామాన్య ప్రజలను ముందు పెట్టి అక్రమంగా దోచుకున్న భూములను రెగ్యులరైజ్ చేసుకునేందుకు చేసే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఫలించబోవని మంత్రి స్పష్టం చేశారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ యంత్రాంగం మొత్తం క్షేత్రస్థాయిలో పనిచేసి రైతుల భూ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రతి భూ సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.స్థానిక నాయకులు దయానంద్ మాట్లాడుతూ ధరణి కారణంగా అనేక మంది రైతులు భూ సమస్యలను ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సత్తుపల్లి ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని చెప్పారు. ప్రతి రోజూ సుమారు 200 నుంచి 300 ఎకరాల వరకు భూ రీ సర్వే జరుగుతోందని, ఇప్పటి వరకు సుమారు 6 వేల ఎకరాల సర్వే పూర్తయిందని తెలిపారు. భవిష్యత్తులో మరో 6 వేల ఎకరాల భూమికి సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు.ధరణి సమయంలో భూములు లేని కొంత మంది కూడా నకిలీ పట్టాదారు పాస్‌బుక్‌లు పొందినట్లు గుర్తించామని, అర్హత లేని పాస్‌బుక్‌లను రద్దు చేసి వాటి ఆధారంగా పొందిన రైతుబంధు మొత్తాలను రికవరీ చేయాలని దయానంద్ కోరారు. భూ రీ సర్వేలో రైతులు రెవెన్యూ అధికారులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు.రైతులు మాట్లాడుతూ భూ రీ సర్వే పారదర్శకంగా జరుగుతోందని తెలిపారు. పొరుగు రైతుల సమ్మతితోనే భూముల హద్దులను నిర్ణయిస్తున్నారని చెప్పారు. భూములు ప్రొహిబిటెడ్ లిస్ట్‌లో ఉండటంతో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటు న్నారని, అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్‌బుక్‌లు జారీ చేసి సమస్యను పరిష్కరించాలని రైతులు మంత్రిని కోరారు.యెనుకట్లలోని 33 ఎకరాల చెరువును కొంతమంది ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. చెరువును పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, చెరువును రక్షిస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. పొలాలకు వెళ్లే దారుల కోసం కొంతమంది సర్వే చేస్తున్నారని, ఆ దారులను పట్టాదారు పాస్‌బుక్‌లో భూమిగా నమోదు చేయకుండా చూడాలని కోరారు.కిష్టాపురం గ్రామంలోని సర్వే నంబర్ 263లో 721 ఎకరాల అసైన్డ్ భూమి ఉండగా, 811 ఎకరాలు పంపిణీ చేసినట్లు నమోదైందని రైతులు తెలిపారు. 90 ఎకరాల అదనపు కేటాయింపుపై విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డీఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఇ శ్రీనివాస చారి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారికి ఘన నివాళులు

ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (లోకల్ గైడ్)స్వర్గీయ మాజీ ప్రధాని భారత రత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పెద్దపల్లి పట్టణంలో గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ



చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ప్రభుత్వవిప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు పట్టణ, మండలం అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వంతో ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులునల్ల మనోహర్ రెడ్డి



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (లోకల్ గైడ్)మూడు రోజుల క్రితం గంగా స్నానానికి వెళ్లి తిరిగి వస్తుండగా బసంత్‌నగర్ రహదారిపై లారీ ఢీకొనడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో చికురాయి గ్రామానికి చెందిన పినకాశి సతీష్, స్వప్న, విక్కి తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం వారు కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి వైద్య చికిత్సకు భారీగా ఖర్చు అవుతున్న విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి మానవతా దృక్పథంతో ఆసుపత్రికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.50,000 ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా, ఇకముందు కూడా ఈ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు స్థానిక కాంగ్రెస్ నేతలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఆయన హయాంలోనే భారతదేశం సాంకేతిక విప్లవ రంగంలో అభివృద్ధి సాధించిందని,అంతేకాకుండా దేశ యువత శక్తిని గుర్తించి యువతకు18సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అని అన్నారు.ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,కార్పొరేటర్ తూముల నరేష్,మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి,మంచిర్యాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గజ్జల హేమలత,లక్షెట్టిపేట్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ,జిల్లా నాయకులు పూర్ణచంద్రరావు,పలువురు కార్పొరేటర్లు,లక్షెట్టిపేట్ కౌన్సిలర్లు,సర్పంచ్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,సింగిల్ విండో డైరెక్టర్లు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# చదువుతోనే ఉన్నత భవిష్యత్తు.. విద్యార్థులకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సూచన



ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు లోకల్ గైడ్ ఆగస్టు 20ఉట్నూర్ మండలం:- ఉట్నూర్ మండలంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని తరగతి గదులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడారు.విద్యార్థుల నుంచి వారి విద్యా సమస్యలు, కళాశాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అవసరమైన మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమ సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ గారు మాట్లాడుతూ విద్యార్థి దశే జీవితానికి బలమైన పునాది అని, ఈ సమయంలో కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు. సాంకేతిక విద్య ద్వారా నైపుణ్యాలను పెంపొందించుకుని, భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.అలాగే చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని, సమయాన్ని వృథా చేయకుండా చదువు, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ గారిని కళాశాల సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

# ప్రజా సమస్యల పరిష్కార మే ప్రజా పాలన లక్ష్యం మంత్రి సీతక్క



నారాయణపేట ఆగస్టు 20:ప్రజా సమస్యల పరిష్కా రం, గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం లో రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, సన్నబి య్యం పంపిణీ, మహిళా సంక్షేమం తదితర కార్యక్ర మాలు అమలు చేస్తున్నా మని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. గురువారం నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజక వర్గంలోని 25 గ్రామాలలో 178 కోట్ల 84 లక్షల నిధులతో బీటీ రోడ్లు, పలు అభివృధి పనులకు మక్తల్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో జిల్లా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తో కలిసి సీతక్క శంకు స్థాపన చేశారు. సరిగ్గా 25 సంవత్సరాల క్రితం జిల్లా మంత్రి వాకిటి శ్రీహరి తన రాజకీయ ప్రస్థానం సర్పంచి గా ప్రారంభించిన సందర్భంగా మంత్రి సీతక్క శ్రీహరి లలిత దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. శ్రీహరి 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానం స్ఫూర్తిదాయకం అన్నారు. మక్తల్ ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా ఎదిగిన వాకిటి శ్రీహరి 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానం క్రమశిక్షణ, అంకితభావం, నిరంతర ప్రజాసేవకు నిదర్శనమని ఆమె కొనియాడారు. సర్పంచ్‌గా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం రాష్ట్ర మంత్రిగా ఎదిగే స్థాయికి చేరుకోవడం వెనుక 25 ఏళ్ల కఠోర శ్రమ, ప్రజల పట్ల నిబద్ధత ఉన్నాయని పేర్కొన్నారు.శ్రీహరి సర్పంచ్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన రోజుతో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి రోజుకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాజీవ్ గాంధీ గ్రామ పంచాయతీలకు అధికార



వికేంద్రీకరణ, స్థానిక సంస్థల బలోపేతానికి కృషి చేశారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా శ్రీహరి గ్రామస్థాయి నుంచి ప్రజాసేవలో అడుగులు వేయడం విశేషమని అన్నారు.అభివృద్ధి పనులపై విస్తృత ప్రచారం చేయాలిమక్తల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించేందుకు ప్రత్యేకంగా అభివృద్ధి ప్రగతి నివేదికను రూపొందించాలని సూచించారు. రెండున్నర సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో చేపట్టిన రోడ్లు, భవనాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వంతెనలు, ఇతర మౌలిక వసతుల వివరాలను అందులో పొందుపరచాలని తెలిపారు.ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వాస్తవాలను తెలియజేయాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు.పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలి పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రూపులు, వర్గాలకు అతీతంగా ఐక్యంగా పనిచేయాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మంచి నాయకత్వం అంటే ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకు సాగడమేనని, పార్టీ బలోపేతానికి సమష్టి కృషి అవసరమని అన్నారు.నాయకుల మధ్య అనవసర విభేదాలు అభివృద్ధిపై ప్రభావం చూపుతాయని, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల సాధనపైనే దృష్టి పెట్టాలని సూచించారు. పార్టీ బలంగా ఉంటేనే నాయకులు, కార్యకర్తలకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని తెలిపారు.నిజాలను ప్రజలకు వివరించాలిప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలని ఆమె పార్టీ నాయకులకు సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే ఆరోపణలకు అదే విధంగా స్పందించడం కాకుండా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు.ప్రజల కోసం పనిచేసే ప్రతి నాయకుడికి, కార్యకర్తకు తమ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. రాబోయే కాలంలో మక్తల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శ్రీ వాకిటి శ్రీహరి కుటుంబ సభ్యులను, పార్టీ నాయకులు, కార్యకర్తలను అభినందిస్తూ, ఆయన 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానానికి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.1,500--1,600 కోట్ల పనులుఈ కార్యక్రమంలో రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య శాఖ క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ...25 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ప్రజల ఆశీర్వాదమే తన బలం అని అన్నారు. మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి, వివిధ అభివృద్ధి పనులు చేపడుతోందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. నియోజకవర్గంలో ప్రస్తుతం సుమారు రూ.1,500 నుంచి రూ.1,600 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.తన రాజకీయ ప్రస్థానం 2001 ఆగస్టు 20న మక్తల్ సర్పంచ్‌గా ప్రారంభమైందని, 25 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో ప్రజలు, కార్యకర్తలు అందించిన సహకారాన్ని ఎప్పటికీ మరువలేనని ఆయన పేర్కొన్నారు.ప్రజా సంక్షేమానికి పెద్దపీటప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మక్తల్ నియోజకవర్గంలో రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి పథకం, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు తదితర సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలవుతున్నాయని తెలిపారు.నియోజకవర్గంలో 33,708 మంది రైతులకు రూ.363 కోట్ల రుణమాఫీ, 92,949 మంది రైతులకు రూ.153 కోట్ల రైతు భరోసా అందినట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.500కే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా వేలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతోందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యతగతంలో పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో హామీలు ఇచ్చి అమలు చేయలేదని, ప్రస్తుతం తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా చేపడుతోందన్నారు.మక్తల్ నియోజకవర్గంలో సుమారు 5,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 3,500కు పైగా ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు.రోడ్లు, వంతెనలకు భారీగా నిధులుమక్తల్--నారాయణపేట రహదారి అభివృద్ధికి రూ.237 కోట్ల నిధులు మంజూరు చేసి నాలుగు లేన్ల రహదారిగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. మక్తల్ నియోజకవర్గంలోని గ్రామీణ రహదారులు, సీసీ రోడ్లు, వంతెనల నిర్మాణానికి భారీగా నిధులు మంజూరయ్యాయని చెప్పారు.మక్తల్ నియోజకవర్గంలో కొత్త క్రీడా మైదానానికి రూ.25 కోట్లు, వివిధ గ్రామాల్లో వంతెనలు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు, పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు తదితర పనులు చేపడుతున్నట్లు వివరించారు.మక్తల్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకంతో సాగునీరుమక్తల్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా మక్తల్, నారాయణపేట ప్రాంతాలకు సాగునీటి వసతి మెరుగుపడుతుందని తెలిపారు. ఈ పథకంతో వేలాది ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు.భూసేకరణలో రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, రైతులకు మెరుగైన పరిహారం అందించేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఆత్మకూర్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతఆత్మకూర్ ప్రాంతంలో రూ.123 కోట్లతో వంతెన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.26 కోట్లు, పట్టణ అభివృద్ధికి రూ.15 కోట్లు, క్రీడా మైదానాలకు రూ.4.5 కోట్లు తదితర నిధులు మంజూరయ్యాయని తెలిపారు.అమరచింత, ఉట్కూర్, నర్వ, కృష్ణ, మాగనూరు మండలాల్లో కూడా రోడ్లు, వంతెనలు, పాఠశాలలు, క్రీడా మైదానాలు, ఆసుపత్రులు, పంచాయతీ భవనాలు తదితర అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వివరించారు."ప్రజలే నా బలం.. మక్తల్ అభివృద్ధే నా లక్ష్యంరానున్న రెండున్నరేళ్లలో మరింత వేగంగా అభివృద్ధి పనులు పూర్తి చేసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలబెడతాం" అని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.ఫోటో రైట్ అప్:సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క,7.స్వాగతం పలికిన మంత్రి శ్రీహరి

# విద్యా వ్యవస్థ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం కాసిపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే చర్యలలో భాగంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని తెలిపారు.అదనంగా నిర్మిస్తున్న గదులు,భోజనశాల పనులను త్వరగా పూర్తి చేయాలని,వంటశాలలు,తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పోషకాహారం అందించాలని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఉపాధ్యాయులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని,విద్యార్థుల గైర్హాజరును ప్రతిరోజు పర్యవేక్షిస్తు విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మండలంలోని పల్లంగూడ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం,నూతనంగా నిర్మిస్తున్న విఓ భవనాల పనులను పరిశీలించారు.నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.గ్రామంలోని డంప్ కంపోస్ట్ పిట్ ను పరిశీలించి,వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు.ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న శాశ్వత కూరగాయల పందిరి సాగును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.తాళ్లపల్లి మౌనిక యూనిట్‌లో చేపట్టిన ఈ సాగుకు యూనిట్ వ్యయం 2లక్షల 50వేల రూపాయలు కాగా ఉద్యానవన శాఖ ద్వారా 1లక్ష రూపాయల రాయితీ అందించనున్నట్లు తెలిపారు.రైతులు ఇలాంటి ఆధునిక సాగు పద్ధతులను వినియోగించుకుని అదనపు ఆదాయం పొందేలా ప్రోత్సహించాలని సూచించారు.గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు,ప్రాథమిక పాఠశాల,అంగన్‌వాడీ కేంద్రం,పల్లె దవాఖాన,ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు.ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణాలు,హాజరు,బోధన విధానంపై వివరాలు తెలుసుకుని,విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అంగన్‌వాడీ కేంద్రం,ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,వైద్యులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని,ప్రజలకు అందుబాటులో ఉంటు వైద్య సేవలు అందించాలని తెలిపారు.వర్షాకాలం దృష్ట్యా అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని,వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు.అదేవిదంగా మండలంలోని రేకులగూడలో గల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు.పాఠశాలలో అదనంగా నిర్మిస్తున్న గదులు,వంటశాలను పరిశీలించి నిర్మాణ పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు మెరుగైన వసతులు,నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలోమండల పరిషత్ అభివృద్ధి అధికారిసత్యనారాయణ సింగ్,మండల పంచాయతీ అధికారి సప్తర్ అలీ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు లాప్టాప్, సోలార్ సిసి కెమెరా అందజేసిన

చాట్ల విజయ కృష్ణ



కామారెడ్డి ,జిల్లా ఆగస్టు 20 లోకల్ గైడ్:కామారెడ్డి జిల్లా ,రామారెడ్డి మండలం ఉప్పల్ వాయి గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలకు లాప్టాప్, సోలార్ సిసి కెమెరా, చాట్ల విజయకృష్ణ అందజేశారు, వారు మాట్లాడుతూ మా యొక్క నాన్న చాట్ల నర్సయ్య గారి జ్ఞాపకార్థం ఈ వస్తువులను పాఠశాలకు అందజేయడం జరుగుతుందని, తాను పుట్టిన గ్రామానికి ఏదో రకంగా సేవ చేయాలని సంకల్పంతో పాఠశాలకు, విద్యార్థులకు ఈ వస్తువులు వినియోగించుకోవాలని ఇక మీదట కూడా పాఠశాలకు, గ్రామానికి నా యొక్క సేవలు అందిస్తానని చెప్పారు, ఈ వస్తువులు ఇచ్చినందుకు విజయ్ కృష్ణకు పాఠశాల తరఫున ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆనంద్ రావు, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, చందు, పాఠశాల ఉపాధ్యాయ బృందం అందరు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పని చేయాలి

## సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన




గండిపేట్, ఆగస్టు 20 లోకల్ గైడ్ : ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ఆదేశించారు. గురువారం నార్సింగి సర్కిల్ గండిపేట డివిజన్ ఖానాపూర్ గ్రామ కమ్యూనిటీ హాల్ నిర్వహించిన వన్డే , వన్ వర్డ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు గ్రామాలలో తాగునీటి, విద్యుత్ సరఫరా, అండర్ డ్రైనేజ్, దోమల నివారణ చర్యలు పారిశుధ్య లోపం వీధి దీపాల ఏర్పాటు వంటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కమిషనర్ సృజనకు వివరించారు. దీనికి కమిషనర్ స్పందిస్తూ ప్రజలు వివరించిన సమస్యలను అధికారులు వెంటనే గుర్తించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పరిశుభ్రత ఆరోగ్యం వర్షపు నీటి నిల్వ నివారణ, మురుగునీటి కాలువల నిర్వహణ దోమల నివారణ చర్యలు, విద్యుత్తు సమస్యలు, స్మశానవాటికల్లా అభివృద్ధి, కమ్యూనిటీ వసతులు ప్రజలకు కల్పించాలని అధికారులకు సూచించారు. అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు ప్రజల మౌలిక వసతుల కల్పనకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె సూచించారు. బాధ్యతలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. వార్డు లో మౌలిక సదుపాయాలకు మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అమిత్, డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మహాత్మా గాంధీ పార్కు పునరుద్ధరణ పనులకు శ్రీకారం

ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



గండిపేట, ఆగస్టు 20 లోకల్ గైడ్ : నార్సింగి సర్కిల్ పరిధిలోని మణికొండ అల్కాపూర్ టౌన్‌షిప్‌లో పరిధిలోని మహాత్మా గాంధీ పార్కు పునరుద్ధరణ పనులకు గురువారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానిక ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు పిల్లలు, మహిళలు, వృద్ధులకు ఉపయోగపడేలా పార్కును మరింత అభివృద్ధి చేసి, అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పార్కు పునరుద్ధరణతో స్థానికులకు మెరుగైన వాకింగ్, వ్యాయామం, విశ్రాంతి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి, గుడిమల్కాపూర్ చైర్మన్ మల్లేశ్ ముదిరాజ్ నార్సింగి మార్కెట్ చైర్మన్ వేణుగౌడ్, నార్సింగి మార్కెట్ డైరెక్టర్ లక్ష్మీశ్రీ, బాలారెడ్డి, జితేంద్ర, మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి బషీర్, దాసు, ప్రభావతి, పద్మారావు, శ్రవణ్, నరేష్, పలువురు మణికొండ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## త్వరలో పబ్లిక్ డొమిన్లోకి మూసి డిపిఆర్.

భూములు కోల్పోతున్న వారికి అన్ని విధాలా న్యాయం-

ఎం ఆర్ డి సి ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ నరసింహారెడ్డి భరోసా.




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): మూసి ప్రక్షాళన, గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు సంబంధించి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ త్వరలో పబ్లిక్ డొమిన్ లో ప్రదర్శిస్తామని మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఈ. వి.నరసింహారెడ్డి వెల్లడించారు. మూసి అభివృద్ధి, సుందరీకరణ కోసం భూములు కోల్పోతున్న వారికి ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ మొదటి దశ గాంధీ సరోవర్ ప్రాజెక్టు లో భూములు కోల్పోతున్న ఉప్పరపల్లి, హైదర్గూడా రైతులు , బాధితుల తరపున కొందరు ప్రతినిధులు ఎం ఆర్ డి సి ఎల్ కార్యాలయంలో చైర్మన్ నరసింహారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. తమకు ప్రస్తుత బహిరంగ మార్కెట్ ధరలను అనుసరించి పరిహారం భారీగా ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టు చారిత్రాత్మకమైనదని, హైదరాబాద్ అభివృద్ధిలో కీలకమైన మైలురాయి అని అన్నారు. ఈ ప్రాజెక్టు అభివృద్ధికి రైతులు స్థానిక ప్రజలు ప్రభుత్వంతో సహకరించాలని కోరారు. ఈ ప్రాజెక్టుతో మూసి నది రూపురేఖలు మారిపోతాయని అన్నారు. చట్టాన్ని అనుసరించి భూములు కోల్పోతున్నరైతులకు, వ్యక్తులకు ఆమోదయోగ్యమైన పరిహారమివ్వనున్నట్లు ఆయన భరోసా ఇచ్చారు. ఎవరికి అన్యాయం కాకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. మూసి నది అభివృద్ధికి సంబంధించిన సమగ్ర ప్రణాళిక డీటేల్ ప్రాజెక్టు రిపోర్ట్ సిద్ధమైందని, దానిని త్వరలో పబ్లిక్ డోమెన్, వెబ్ సైట్లో ఉంచనున్నట్లు నరసింహారెడ్డి తెలిపారు.

## దేవరకొండ డీఎస్పీ, డిండి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాలను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,.

కేసుల దర్యాప్తులో నాణ్యత పెంచాలి.. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి .

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.నల్లగొండ జిల్లా పోలీస్ శాఖలో పరిపాలనా పనితీరు, కేసుల దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారు వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం దేవరకొండ డీఎస్పీ కార్యాలయం మరియు డిండి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయాల్లోని వివిధ రికార్డులు, కేసుల దర్యాప్తు వివరాలు, పెండింగ్ కేసుల ఫైల్స్, క్రైమ్ రికార్డులు, పరిపాలనా రికార్డులను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రత్యేకంగా గ్రేవ్ కేసులకు సంబంధించిన క్రైమ్ ఫైల్స్, పెండింగ్ కేసుల రికార్డులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల ఫైల్స్‌ను సవివరంగా పరిశీలించిన ఎస్పీ, ప్రతి కేసులో దర్యాప్తు ఏ దశలో ఉంది, ఇప్పటివరకు సేకరించిన ఆధారాలు, నిందితుల అరెస్టు, చార్జ్‌షీట్ దాఖలు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. హత్యలు, హత్యాయత్నాలు, దోపిడీలు, దొంగతనాలు, మహిళలు మరియు చిన్నారులపై నేరాలు, తదితర తీవ్ర స్వభావం గల నేరాల దర్యాప్తు పురోగతిపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యత క్రమంలో తీసుకుని త్వరితగతిన ఛేదించాలని సూచించారు. ప్రతి కేసులో సంఘటనా స్థలం నుంచి లభించే ఆధారాలను శాస్త్రీయంగా సేకరించి, సాక్ష్యాలను పటిష్టంగా నమోదు చేయాలని తెలిపారు.నిందితులకు చట్టపరంగా శిక్ష పడే విధంగా దర్యాప్తు అధికారులు అన్ని కోణాల్లో దర్యాప్తు నిర్వహించాలని ఎస్పీ స్పష్టం చేశారు. కేవలం కేసును ఛేదించడం మాత్రమే కాకుండా, కోర్టులో నేరం రుజువయ్యేలా నాణ్యమైన దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాధారాల సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే ప్రతి కేసుకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ, రికార్డుల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు, కేసుల దర్యాప్తులో ఆధునిక పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, తమ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలు, నేర ప్రభావిత ప్రాంతాలు, సున్నితమైన ప్రాంతాలపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని ఎస్పీ సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, వాటిని వెంటనే పరిశీలించి చట్టపరమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు.ప్రజలకు పోలీస్ శాఖపై మరింత నమ్మకం కలిగేలా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా, పారదర్శకంగా, ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు.అధికారులు తమ పరిధిలో నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, నేరాలు జరిగిన తర్వాత స్పందించడమే కాకుండా నేరాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ వార్షిక తనిఖీలో దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, డిండి సీఐ బిసన్న, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రాములు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా వీరన్న జన్మదిన వేడుకలు



సింగరేణి, ఆగస్టు 20 (లోకల్ గైడ్): సింగరేణి మండలం భీక్య తండాకు చెందిన గిరిజన యువ నాయకుడు, మండలంలో సుపరిచితుడైన మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీరా వీరన్న జన్మదిన వేడుకలు మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు నాయక్ వీరన్నను శాలువాతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ వీరన్న ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలతో మమేకమై, గిరిజనుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.వీరన్న జన్మదిన వేడుకల సందర్భంగా సింగరేణి మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయుల మధ్య కేక్ కట్ చేసి ఒకరినొకరు అభినందించుకోవడంతో వేడుకలు సందడిగా సాగాయి.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంకుడోత్ నరేష్, నాయకులు భూక్యా రాంకిషోర్ నాయక్, గుగులోత్ హారు, బానోత్ కోటి, జూలూరుపాడు నాయకుడు బాధావత్ నరేష్ తదితరులు పాల్గొని అజ్మీరా వీరన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పట్టణ కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఎన్నిక..




బెల్లంపల్లి (లోకల్ గైడ్) బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పి రఘునాథ్ రెడ్డి సమక్షంలో బెల్లంపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్ పట్టణ నూతన కమిటీని గురువారం ప్రకటించారు.అధికార ప్రతినిధిగా దేవసాని ఆనంద్,ఉపాధ్యక్షులుగా వెంకటస్వామి,ఎండి ఇక్రముద్దీన్,కె శ్యాం కుమార్,అబ్దుల్ ఖలీల్,ఎ మహేష్,ఎండి వాజిద్,జనరల్ సెక్రటరీలుగా డి రమేష్,కె వెంకటేష్,జి రవి,కె వెంకటస్వామి,జి రమేష్,ఎండి జమీల్,కార్యదర్శులుగా పి పరమేష్,కె శ్రీనివాస్,ఎ సాయికిరణ్,ఎం శ్రీనివాస్,జాన్ సుందర్,ఈ శంకర్,ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కె రాజారత్నం,ఆర్ వెంకటి,ఎం కొమురయ్య,డి రాజలింగు,ఎ మొండి,పంగా బొంద్యాలు లను ఎన్నుకున్నట్లు పట్టణ అధ్యక్షులు తెలిపారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతు పార్టీ హైకమాండ్ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటు బెల్లంపల్లి పట్టణంలో కాంగ్రెస్ బలోపేతానికి,ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.

## పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం వద్దు.....నోముల భగత్ ....

జీవో 97 రద్దు కోరుతూ పాలిటెక్నిక్ కళాశాల

విద్యార్థులతో కలిసి బీఆర్ఎస్ శ్రేణుల భారీ ర్యాలీ ధర్నా...



లోకల్ గైడ్ తెలంగాణ నాగార్జునసాగర్ నందికొండ ఆగస్టు 20 :-రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకు వచ్చిన జీవో 97 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ , ఏనుగుల రాకేష్ రెడ్డి,పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పైలాన్ కాలనీ పాలిటెక్నిక్ కళాశాల నుంచి జెన్కో గెస్ట్ హౌస్ వరకు భారీ ర్యాలీగా వచ్చిమాచర్ల హైదరాబాద్ ప్రధాన రహదారి పై బైఠాయించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది పాలిటెక్నిక్ విద్యార్థులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు, నోముల భగత్ మాట్లాడుతూ జీవో 97 ద్వారా పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి లేదా శక్తి డిపార్ట్మెంట్ లోకి విలీనం చేసి ప్రభుత్వ విద్యా సంస్థలను క్రమంగా ప్రవేట్ వర్గాలకు అప్పగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు, మూడేళ్ల డిప్లమా వ్యవస్థ దెబ్బతిని ఈ విలీనం వల్ల బీటెక్ నేరుగా చేరే ఈసెట్ అవకాశాలు, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు పాలిటెక్నిక్ విద్యార్థులు కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను సకాలంలో విడుదల చేయకుండా కొత్త విధానాల పేరుతో పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.పాలిటెక్నిక్ విద్యార్థులు న్యాయమైన పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారురాకేష్ రెడ్డి మాట్లాడుతూప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు, జీవో 97 వల్ల పాలిటెక్నిక్ విద్యార్థుల హక్కులకు భంగం కలుగుతుందని వారి విద్యా ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు, జీవో 97 వల్ల విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుందని, ప్రభుత్వం తక్షణమే ఈ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, హాలియా మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీనాయకులు, పెదవుర మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం.

--- ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం..

---- పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా..

---- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 20:మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు దేశ చరిత్ర లో చిరస్మరణీయమైవని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కొనియాడారు. గురువారం దేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వనపర్తి రాజీవ్ గాంధీ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవలోనే తమ జీవితాలను అంకితం చేసిన కుటుంబమన్నారు. దేశ అభివృద్ధి కోసం ఆ ఆలోచనలు నేటి తరానికి ఆదర్శప్రాయంగా నిలిచాయన్నారు.




కుటుంబం చేసిన త్యాగాలు మరువలేనివ న్నారు. భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక యుగం వైపు నడిపించడంలో రాజీవ్ గాంధీ పాత్ర ఎంతో కీలకమని అన్నారు. దేశంలో కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి పునాదులు వేయడం, సాంకేతిక విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం, యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయడం వంటి అనేక సంస్కరణలు నేటి భారతదేశ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు ఆయన కృషి చేశారని గుర్తు చేశారు. భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లాలన్న రాజీవ్ గాంధీ దూరదృష్టి నేడు సాకారమవుతోందన్నారు.ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు,

### ----- ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం....

18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, యువతతో కలిసి ఫారం-6ను ఎమ్మెల్యే విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది రాజీవ్ గాంధీ నాయకత్వంలోని ప్రభుత్వం అని గుర్తు చేశారు. యువతకు దేశ భవిష్యత్తును నిర్ణయించే ప్రజాస్వామ్య హక్కును అందించాలన్న రాజీవ్ గాంధీ దూరదృష్టికి ఇది నిదర్శనమన్నారు. అనంతరం రాజ్యాంగంలోని 61వ సవరణ ద్వారా ఓటు వయస్సు 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గింది. ఓటు హక్కు ప్రతి పౌరుడి చేతిలో ఉన్న వజ్రాయుధం లాంటిదన్నారు. మన ప్రాంతానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి నాయకత్వాన్ని ఎన్నుకునే శక్తి ఓటు ద్వారా ప్రజలకు లభిస్తుందని అన్నారు.

### --- పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా...

పాలిటెక్నికల్ విద్యార్థుల సమస్యల ను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకపోతానని ఆయన పాలిటెక్నికల్ వి ద్యార్థుల కు హామిచ్చా రు. రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థుల్లో ఆందోళనకు కారణమవుతున్న జీవో నెంబర్ 97 పాలిటెక్నిక్ విద్యాసంస్థలను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లే చర్యలను నిలిపివేయాలని కోరుతూ వనపర్తి పాలిటెక్నిక్ విద్యార్థులు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన విద్యార్థులు జీవో నెంబర్ 97తో తమ విద్యా భవిష్యత్తుపై ఏర్పడుతున్న అనుమానాలు, శక్తి స్కీమ్‌కు సంబంధించిన అంశాలు, పాలిటెక్నిక్ విద్యాసంస్థలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలపై తమ ఆందోళనను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థుల సమస్యలను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే జీవో నెంబర్ 97, శక్తి స్కీమ్‌కు సంబంధించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థులకు ఎలాంటి అన్యాయం జరగకుండా వారి భవిష్యత్తును కాపాడేందుకు ప్రభుత్వ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, పట్టణ అధ్యక్షులు కదిరె రాములు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కమిటీ కార్యవర్గం సభ్యులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య , ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, శ్రీకాంత్, దివాకరు యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## టిఆర్ఎస్ పార్టీలో చేరిన సీనియర్ న్యాయవాది దేవేందర్ గౌడ్

### కామారెడ్డి నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేనకు బలోపేతం



కామారెడ్డి జిల్లా, ఆగస్టు 20 లోకల్ గైడ్ కామారెడ్డి నియోజకవర్గం దొమకొండ మండల కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది దేవేందర్ గౌడ్ తెలంగాణ రక్షణ సేనలో చేరారు. ఈరోజు తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర కార్యాలయంలో పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత సమక్షంలో, కామారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి రవీందర్ గుప్త ఆధ్వర్యంలో దేవేందర్ గౌడ్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేనను మరింత బలోపేతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి వేణు మాధవ్, రాష్ట్ర నాయకులు సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో 1.26 కిలోల గంజాయి స్వాధీనం.

- ముగ్గురు నిందితులు అరెస్ట్.

- న్యాయస్థానానికి తరలింపు- వివరాలు వెల్లడించిన పట్టణ పోలీసులు.



లోకల్ గైడ్/తాండూర్: వికారాబాద్ జిల్లా తాండూరులో గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి, వారి నుంచి 1.26 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం...విలియం మూన్ స్కూల్ గ్రౌండ్ వద్ద అనుమానాస్పదంగా బ్యాగులతో తిరుగుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా గంజాయి లభ్యమైంది. నిందితులపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా, తాండూర్ టౌన్ ఇన్‌స్పెక్టర్ పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలు జయప్రదం చేయండి.

### రాష్ట్ర మహాసభల వాల్పోస్టర్ ఆవిష్కరణ




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.విద్యా వైద్యం ఉపాధి హక్కుల సాధన కోసం యువత ఉద్యమించాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు కోరారు గురువారం సిపిఐ కార్యాలయం మద్దిమ్ భవన్ లో జరిగిన ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఏనమల్ల నవీన్ అధ్యక్ష వహించగ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో విద్యా వైద్యం వ్యాపార రంగంగా మారాయని ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక యువ శక్తి నిర్వీర్యం అయిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు నల్లగొండ జిల్లాలోని స్థానిక పరిశ్రమలలో 80 శాతం ఉద్యోగాలు స్థానిక యువతకు అందించాలని డిమాండ్ చేశారు సెప్టెంబర్ 8 9 10 తేదీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో జరుగు ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర మూడో మహాసభల వాల్ పోస్టర్ ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు మా సభలో యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం నవీన్ సహాయ కార్యదర్శి జెర్రిపోతుల మహేష్ కట్కూరి లింగస్వామి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ఏదిర జిపి లో ప్రపంచ దోమల నిర్మూలన దినోత్సవం...

- గ్రామంలో ఇంటింటి సర్వే చేపట్టి రక్త నమూనాల సేకరణ...

- డాక్టర్. పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జాతీయ క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు..



ములుగు జిల్లా- వెంకటాపురం. లోకల్ గైడ్- ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఏదిర గ్రామపంచాయతీ లో గురువారం ప్రపంచ దోమల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవితేజ ఆదేశాల మేరకు ఏదిర గ్రామపంచాయతీ సర్పంచ్. పర్షిక శ్రీలత సమక్షంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ఇంటింటి మలేరియా సర్వేసేపటి రక్త నమూనాలు సేకరించారు. ఆర్డిటీ నిర్ధారణ పరీక్షలు. డ్రై డే కార్యక్రమం. పరిసరాల పరిశుభ్రత . సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని వైద్య సిబ్బంది సూచించారు. సర్పంచ్. పర్శిక శ్రీలత. వైద్యాధికారి డాక్టర్ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జాతీయ క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. రాత్రిపూట జరం. రెండు వారాలకు మించి దగ్గు. కపం లో రక్తం పడడం. బరువు తగ్గడం. రాత్రిపూట చెమటలు పట్టడం. ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉన్న వారికి ఎక్రే స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. గ్రామస్తుల కోసం హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి 63 మందికి ఆరోగ్య పరీక్షలు. 69 మందికి ఎక్సరే స్కీనింగ్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ - పర్షిక శ్రీలత.. డాక్టర్ పవన్ కళ్యాణ్. ఆరోగ్య విస్తరణ అధికారి. కు ప్పిలి కోటిరెడ్డి. ఎస్టిఎస్ . వెంకటేశ్వరరావు. ఏఎన్ఎం లు కృష్ణకుమారి.. లక్ష్మి. ఆరోగ్య సహాయకులు రాంబాబు. చిన్న వెంకటేష్. ఎల్ టి. ప్రవీణ్ కుమార్. టీబి ఇండియా కోఆర్డినేటర్ . రాజు. ఎక్సరే టెక్నీషియన్ సంతోష్. విజయ్ కుమార్. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....



## "నారాయణ పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు"



ఖమ్మం,ఆగస్టు20: లోకల్ గైడ్:ఖమ్మం : నారాయణ పాఠశాలలో తెలంగాణ సంస్కృతి , సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు . విద్యార్థులు , ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని బోనాల పండుగ విశిష్టతను తెలియజేసే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు . విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని వేడుకలకు పోతురాజు వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు . తెలంగాణ జానపద సంస్కృతి , సంప్రదాయాలను ప్రతిబింబించే కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి .ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జి . నవీన్ కుమార్ విద్యార్థులకు బోనాల పండుగ ప్రాముఖ్యతను వివరించి, మన సంస్కృతి మరియు సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు . విద్యార్థులు , ఉపాధ్యాయుల సమిష్టి కృషితో బోనాల వేడుకలు ఎంతో వైభవంగా, ఆనందోత్సాహాలతో జరిగాయి .

## బెల్లంపల్లిలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతు భారతదేశంలో కంప్యూటర్,టెలికమ్యూనికేషన్స్, సాంకేతిక రంగాల అభివృద్ధికి బలమైన పునాది వేశారని,18సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించడం ద్వారా యువతకు ప్రజాస్వామ్యంలో మరింత



భాగస్వామ్యాన్ని అందించవచ్చని కల్పించిన మహనీయుడు అని అన్నారు. విద్య,విజ్ఞానం,సాంకేతికత,గ్రామీణాభివృద్ధి,పరిపాలనలో ఆధునిక మార్పులకు ప్రాధాన్యత ఇచ్చారని,భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి నడిపించిన గొప్ప నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మత్తమారి సూరిబాబు,చిలుమల శంకర్,కౌన్సిలర్లు చింతల వసంత,జంగం కల్పన,దేవసాని ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మాగనూర్ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రులకు కృతజ్ఞతలు శివరామ్ రెడ్డి



నారాయణపేట ఆగస్టు 20: మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం అభివృద్ధికి కృషి చేస్తున్న రాష్ట్ర మంత్రులు సీతక్క, వాకిటి శ్రీహరి కి మాగనూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షు డు శివరామ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మండలం లోని ఆరు గ్రామాలకు అడవి సత్యారం నుండి పెగడబండకు నాలుగు కోట్లు,అమ్మపల్లి నుండి పరమహం దొడ్డి వరకు మూడు కోట్లు, నేరేడుగాం దొడ్డి నుండి తాళం కేర్ కి బ్రిడ్జ్ 50 లక్షలు,పిడబ్ల్యుడి రోడ్డు నుండి మంది పల్లి వరకు 13 కోట్లు,మాగనూరు నుండి నేరెడ్గం వరకు 8 కోట్లు,నేరేడుగం నుండి నేరేడుగం.దొడ్డి వరకు ఐదు కోట్లు మొత్తం ఆరు రోడ్లకు గాను సుమారు 35 కోట్లు మాగనూరు మండలంలోని వివిధ గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణం కొరకు మంజూరు చేసిన తెలంగాణ పంచా యతీరాజ్ మంత్రి సీతక్క, మంత్రివాకిటి శ్రీహరి మండలంలోని అన్ని గ్రామాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి జన్మదిన వేడుకలు



నారాయణపేట ఆగస్టు 20:నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో పార్టీ నాయకులు,అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేనమామ మాజీ డిసిసి అధ్యక్షుడు కే.శివకుమార్ రెడ్డి కేక్ కట్ చేసి కార్యక ర్తలకు తినిపించారు. ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సి వి ఆర్ భవన్ లో పెద్ద ఎత్తున అన్నదానం చేశారు.

## విద్య, వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట...

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

సత్తుపల్లి మునిసిపల్ పరిధిలో రూ.1.83 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

రూ.40 లక్షలతో కమ్యూనిటీ హాల్‌కి శంకుస్థాపన, రూ.1.43 కోట్లతో అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభించిన మంత్రి



సత్తుపల్లి, ఆగస్టు - 20: లోకల్ గైడ్:ప్రజారోగ్యం, విద్యారంగాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యమిస్తోందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌తో కలిసి సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ. 1.83 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, పట్టణ పేదలకు నాణ్యమైన ఉచిత ప్రాథమిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఎన్టీఆర్ నగర్‌లో రూ. 1.43 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. హెల్త్ సెంటర్ కావాల్సిన వైద్యాధికారులు, సిబ్బంది నియామకానికి చర్యలు చేపడతామన్నారు. అలాగే శివసాయి నగర్‌లో రూ. 40 లక్షల నిధులతో నిర్మించనున్న మల్టీపర్పస్ మున్సిపల్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజల సామాజిక కార్యకలాపాలకు, శుభకార్యాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు.

## టైగర్ నరేంద్ర పోరాట స్ఫూర్తి తరతరాలకు ఆదర్శం

### 80వ జయంతి సందర్భంగా ఘన నివాళులు --- ఆయన ధైర్యం, స్థైర్యం, పోరాట పటిమను యువత ఆదర్శంగా తీసుకోవాలి



కుత్బుల్లాపూర్ ఆగస్టు 20 (లోకల్ గైడ్ ప్రతినిధి)ప్రజా జీవితంలో పదవుల కంటే ప్రజా లక్ష్యమే గొప్పదని చాటిచెప్పిన 'టైగర్ నరేంద్ర' పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని వక్తలు పేర్కొన్నారు. టైగర్ నరేంద్ర 80వ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన ఆశయాలు, పోరాట ప్రస్థానం భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.టైగర్ నరేంద్ర అనే పేరులో గర్వం కంటే ధైర్యం, స్థైర్యం, పోరాట పటిమ దాగి ఉన్నాయని వారు పేర్కొన్నారు. నమ్మిన లక్ష్యం కోసం భయమెరుగక నిలబడటం, విభేదాలు--విమర్శలను ధైర్యంగా ఎదుర్కోవడం, పదవి పోతుందనే భయంతో నిర్ణయాల నుంచి వెనక్కి తగ్గకపోవడం ఆయన ప్రత్యేకతలని గుర్తుచేశారు.విజయం వచ్చినప్పుడు ఎంత సమానంగా స్వీకరించారో, ఓటమిని కూడా అంతే హుందాగా స్వీకరించారని, రాజకీయ పరిస్థితులు మారినా ప్రజా జీవితాన్ని కొనసాగిస్తూ ప్రజల ఆకాంక్షల కోసం పనిచేశారని వక్తలు కొనియాడారు. పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేయాలన్న ఆయన ఆలోచన నేటి రాజకీయ నాయకులు, యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు.వారసత్వం అంటే పేరును మోసుకెళ్లడం కాదు.. సొంత ముద్రతో ముందుకు సాగడం' అనే భావనను నరేంద్ర జీవితం చాటిచెప్పిందని పేర్కొన్నారు. చరిత్రలో పేరు సంపాదించుకోవడం కోసం కాకుండా, చరిత్రలో మార్పు తీసుకురావడం కోసం పోరాడిన వ్యక్తిగా ఆయనను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.టైగర్ నరేంద్ర పోరాట స్ఫూర్తి మరుగున పడకుండా, ఆయన చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో ఆలోచన సాధన సమితి కార్యక్రమాలను కొనసాగిస్తుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగ్ రావు తెలిపారు. ఆయన ధైర్యం, స్థైర్యం, పోరాట పటిమ యువతకు నిరంతరం మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. సమితి ఆశయం, ఆలోచన, ఆచరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత ఆర్య 33 జిల్లాల మహాసభ గౌరవ అధ్యక్షుడు, మాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కొంపోజ్ నరహరి చారి, పెద్ద వూరి బ్రమ్మయ్య, ఒట్టె జానయ్య, అఖిలభారత సంఘం పద్మశాలి మహిళా విభాగం కార్యదర్శి కృష్ణ సంతోషి, బీసీ సంఘంసెక్రెటరీ ,జాతీయ బి సి సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొని టైగర్ నరేంద్రకు ఘన నివాళులు అర్పించారు.టైగర్ నరేంద్ర జీవితం, ఆయన పోరాటం, ప్రజల పట్ల ఆయన నిబద్ధతను నేటి యువత తెలుసుకోవాలని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని వక్తలు పేర్కొన్నారు.

## ఈ నెల 24న నీటి పారుదల శాఖ మంత్రిచే కర్నే తాండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రారంభం.

--- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి .





వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 20:రైతుల సాగునీటి కల సహకారం చేసేందుకు ఈ నెల 24న కర్నె తాండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజె క్ట్ ను రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభిస్తారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. అదే విధంగా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి ,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా క్టర్ మల్లురవి, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్లు కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, మార్కెట్ యార్డు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, రైతు సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షులు, యువత, మహిళలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు, పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలునిచ్చారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
శుక్రవారం - 21 -ఆగష్టు - 2026

# 2 గంటలకో స్కామ్ మెసేజ్

## సందేశం, మెయిల్, సోషల్ మీడియా రూపంలో రాక లింక్ లేకుండా మెసేజ్‌లతో వల వేస్తున్న నేరగాళ్లు బాధితులను మళ్లీ లక్ష్యంగా చేసుకుంటున్న స్కామర్స్



ఆన్‌లైన్ వినియోగం విపరీతంగా పెరుగుతుండడంతో డిజిటల్ మోసాలు ఆందోళనకర స్థాయిలో అధికమవుతున్నాయి. నమ్మదగిన సందేశాలు, డీప్‌ఫేక్ వాయిస్, క్యూఆర్ కోడ్స్‌తో సైబర్ నేరగాళ్లు వల వేస్తున్నారు. తమను మోసగాళు లక్ష్యంగా చేసుకున్న విషయం అత్యధికులు గ్రహించడం లేదు. నష్టం జరిగాకే తాము మోసపోయినట్టు గుర్తిస్తున్నారు. కొత్త నంబర్లు, మెసేజ్‌ల ద్వారా మొబైల్‌కు వచ్చే లింక్స్‌ను తెరవకూడదని ఆర్‌బీఐ, బ్యాంకులు, ప్రభుత్వ విభాగాలు హెచ్చరిస్తున్నా, నేరాల సంఖ్య తగ్గడం లేదు.

రోజుకు సగటున 13 మెసేజ్‌లు..: సందేశం, ఈ--మెయిల్ రూపంలో, సోషల్ మీడియా యాప్స్‌లో సగటున రోజుకు 13 మోసపూరిత (స్కామ్) మెసేజ్‌లను భారతీయులు అందుకుంటున్నారు. అంటే రెండు గంటలకో స్కామ్ సందేశం వస్తోందన్న మాట. ఆన్‌లైన్‌లో ఏది నిజమైనదో, ఏది నకిలీదో తెలుసుకోవడానికి సగటున ఒక్కో వ్యక్తి సంవత్సరానికి 102 గంటలు సమయం వెచ్చిస్తున్నారని ఆన్‌లైన్ ప్రొటెక్షన్ సేవలు అందిస్తున్న అంతర్జాతీయ దిగ్గజం మ్యాకఫీ '2026 స్టేట్ ఆఫ్ ద స్కామివర్స్'నివేదిక వెల్లడించింది. స్కామర్స్ కేవలం 30 నిమిషాలు లేదా అంతకంటే తక్కువ సమయంలోనే స్కామ్ పూర్తి చేస్తున్నారని తెలిపింది. బాధితులు సగటున రూ.93,915 నష్టపోయినట్టు వెల్లడించింది.

### లింక్ లేకుండానే..

డెలివరీ నోటీసులు, సబ్‌స్క్రిప్షన్ పునరుద్ధరణ, బ్యాంక్ అలర్ట్ వంటి సందేశాలు కస్టమర్ల నమ్మకాన్ని పొందడానికి సైబర్ నేరగాళ్లు ఉపయోగించే సాధారణ వ్యూహాలుగా మారాయి. కొత్త ఎత్తుగడ ఏమంటే అనుమానాస్పద సోషల్ మీడియా సందేశాలలో 20% ఎటువంటి లింక్ లేకుండా వస్తున్నాయి. 66% మంది వినియోగదారులు ఈ లింక్ రహిత సందేశాలకు స్పందించారు. స్కామర్ల ఉచ్చులో పడడానికి ఈ అంశం కూడా కారణమైంది. రోజుకు కనీసం నాలుగు డీప్‌ఫేక్ వీడియోలు తమకు ఎదురవుతున్నట్టు వినియోగదారులు చెబుతున్నారు. డీప్‌ఫేక్ వీడియోల్లో 65% ఇన్‌స్టాగామ్ వేదికగా దర్శనమిస్తున్నాయి. ప్రతి ఐదుగురిలో ఒకరు వాయిస్--క్లోన్ స్కామ్‌ను ఎదుర్కొన్నారు. వాయిస్--క్లోన్ అంటే కుటుంబ సభ్యులు, సన్నిహితులు, బ్యాంక్ లేదా ప్రభుత్వ అధికారుల గొంతును అనుకరిస్తూ చేసే వాయిస్ మెసేజ్ అన్నమాట.

### అధునాతన వ్యూహాలతో..

సర్వేలో పాల్గొన్న భారతీయుల్లో 70% మంది గత సంవత్సరం తమ సోషల్ మీడియా ఖాతాలు సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లాయని తెలిపారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చిన సందేశాలను తెరవడంలో ఏడాది క్రితం కంటే ఎక్కువ జాగ్రత్తగా ఉన్నామని 82% మంది చెప్పారు. అయినా, స్కామర్లు అధునాతన వ్యూహాల ద్వారా ఇటువంటి వినియోగదారులను కూడా బోల్తా కొట్టిస్తున్నారు. నెటిజన్లను నమ్మించేందుకు సైబర్ నేరగాళ్లు ఏఐ, అధునాతన డిజిటల్ సాధనాలను ఉపయోగిస్తూ ఆర్‌బీఐ, బ్యాంకులు, ట్రాయ్, ఆధార్, ఇతర ప్రభుత్వ సంస్థల పేర్లతో సందేశాలను పంపడంతోపాటు సామాజిక మాధ్యమాలను విరివిగా వాడుతున్నారు.

### సర్వే గురించి..

**నివేదిక పేరు: మ్యాకఫీ 2026 స్టేట్ ఆఫ్ ద స్కామివర్స్**

**ఎందుకు: ఆన్‌లైన్ మోసాలకు సంబంధించి నేరగాళ్ల వైఖరి, ప్రవర్తన, బాధితుల అనుభవాలను తెలుసుకోవడానికి**

**ఏఏ దేశాలు: భారత్, యూఎస్, ఆస్ట్రేలియా, యూకే, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్**

**ఎప్పుడు: 2025 నవంబర్‌లో సర్వే నిర్వహణ**

**ఎవరెవరు: 18 ఏళ్లు పైబడిన 7,592 మందిపై**

### విధానం: ఆన్‌లైన్ వేదికగా

**సర్వేలో పాల్గొన్న 87% మంది భారతీయులు తాము వ్యక్తిగతంగా ఆన్‌లైన్ స్కామ్‌ను అనుభవించామని చెబుతున్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో ఆర్థికంగా నష్టపోయినట్టు 51% మంది వెల్లడించారు.**

**ఒక స్కామర్ తన లక్ష్యాన్ని మోసం చేసి డబ్బు లేదా సమాచారాన్ని దొంగిలించడానికి పట్టిన సమయం కేవలం 5 నిమిషాలే.**

**ఒక సంవత్సరం క్రితం కంటే నేడు తమ వ్యక్తిగత సమాచారం ప్రమాదంలో ఉందని 63% మంది నమ్ముతున్నారు.**

**స్కామ్ బాధితుల్లో 24% మందిని ఏడాదిలోపే సైబర్ నేరగాళ్లు మళ్లీ లక్ష్యంగా చేసుకున్నారు.**

**90% మంది మోసపూరిత క్యూఆర్ కోడ్ అందుకున్నారు. స్కాన్ చేయగానే ప్రమాదకర స్థాయికి 38% మంది చేరుకున్నారు.**

**డీప్‌ఫేక్ స్కామ్‌ను గుర్తిస్తామన్న నమ్మకం లేదని, తమను తాము రక్షించుకోలేమని మూడింట ఒక వంతుకుపైగా మంది తెలిపారు.**

# థైరాయిడ్ ఉన్నవారు బరువు తగ్గాలనుకుంటే ఈ సూచనలు పాటించడం తప్పనిసరి

థైరాయిడ్ తో బాధపడే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని చెప్పవచ్చు. ఒక్కసారి ఈ సమస్య బారిన పడితే జీవితాంతం మందులు మింగాల్సిన పరిస్థితి నెలకొంది. మందులు వాడుతున్నప్పటికీ థైరాయిడ్ తో బాధపడే వారు కొన్ని సమస్యలను ఎదుర్కోవాల్సిందే. వాటిల్లో అధిక బరువును తగ్గించుకోవడం కూడా ఒక్కటి. థైరాయిడ్ సమస్యలతో బాధపడుతున్న వారికి బరువు తగ్గడం అంత సులభమైన విషయం కాదని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా తక్కువ తినండి, ఎక్కువ కదలండి అనే ఫార్ములా అందరికీ పనిచేస్తుందని భావిస్తారు. కానీ హైపోథైరాయిడిజం ఉన్నవారిలో ఈ విధానం కొన్నిసార్లు ప్రతికూల ఫలితాలు ఇస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. థైరాయిడ్ సమస్య ఉన్నవారు ఆహారం తీవ్రంగా తగ్గిస్తే, శరీరం దానిని ఒత్తిడిగా భావిస్తుంది. అప్పుడు శరీరం ఫ్యాట్‌ను కరిగించడం తగ్గించి సర్వైవల్ మోడ్ లోకి వెళుతుంది.



### హార్మోన్ల పనితీరుపై ప్రభావం..

ఈ పరిస్థితిలో శరీరంలో కొన్ని ముఖ్యమైన మార్పులు జరుగుతాయి. ముఖ్యంగా థైరాయిడ్ హార్మోన్‌ల పనితీరు మందగిస్తుంది. టి4 హార్మోన్ నుంచి టి3 హార్మోన్ గా మారే ప్రక్రియ తగ్గిపోతుంది. అదే సమయంలో రివర్స్ టి3 అనే రూపం పెరిగి, ఫ్యాట్ బర్నింగ్ ప్రక్రియను అడ్డుకుంటుంది. ఫలితంగా మెటబాలిజం తగ్గిపోవడం, అలసట పెరగడం వంటి సమస్యలు కనిపిస్తాయి. దీంతో, తక్కువ తిన్నప్పటికీ బరువు తగ్గకపోవడం, మరింత నిరుత్సాహం కలగడం జరుగుతుంది. ఇది క్రమశిక్షణ లోపం కాదు, శరీర సంకేతాల సమస్య అని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అంటే, శరీరం బరువు తగ్గడాన్ని అడ్డుకోవడం కాదు, అది తనను తాను రక్షించుకోవడానికి ప్రయత్నిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

### సరైన పోషకాహారం తీసుకోవాలి..

ఈ సమస్యకు పరిష్కారం ఆహారం తగ్గించడం కాదు, సరైన పోషకాహారం తీసుకోవడమని కూడా వారు తెలియజేస్తున్నారు. ముఖ్యంగా ప్రోటీన్ సరిపడా తీసుకోవడం ద్వారా మెటబాలిజం మెరుగుపడుతుంది. అలాగే మైక్రోన్యూట్రియెంట్స్ (విటమిన్లు, ఖనిజాలు) హార్మోన్‌ల పనితీరుకు సహాయపడతాయి. ఇక ఒత్తిడిని నియంత్రించడం కూడా చాలా కీలకం. నిరంతరం ఒత్తిడిలో ఉంటే శరీరం సర్వైవల్ మోడ్ లోనే కొనసాగుతుంది. అందుకే సరైన ఆహారం, విశ్రాంతి, మానసిక సమతుల్యత అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. అంతేకాకుండా థైరాయిడ్ సమస్య ఉన్నవారు త్వరగా ఫలితాలు ఇవ్వగల క్రాష్ డైట్స్‌కి దూరంగా ఉండాలి. శరీరాన్ని పోషించడం ద్వారా మాత్రమే దీర్ఘకాలికంగా మంచి ఫలితాలు సాధ్యమవుతాయి. థైరాయిడ్‌కు ఆకలి కాదు, పోషణ అవసరమని నిపుణులు చెబుతున్నారు.

# ఓపెన్ ఏఐ మరో షాక్.. ఇక స్మార్ట్ ఫోన్‌లకు చెక్!




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) తన నూతన ఆవిష్కరణలతో ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా దూసుకుపోతోంది. ఇప్పటివరకూ సాఫ్ట్‌వేర్ వరకే పరిమితమైందనుకుంటున్న ఓపెన్ ఏఐ ఇ?ప్పుడు హార్డ్‌వేర్ రంగంలోకీ గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. 'డైమ్' అనే కోడ్ నేమ్‌తో కంపెనీ తన మొట్టమొదటి హార్డ్‌వేర్ ఉత్పత్తిగా ఏఐ ఆధారిత ఇయర్‌బడ్స్‌ను తీసుకురానున్నట్లు 'మింట్'తన కథనంలో పేర్కొంది. 'డైమ్' ఇయర్ బడ్స్ కేవలం సంగీతం వినడానికే పరిమితం కాకుండా, వాయిస్ కమాండ్స్ ద్వారా ఏఐ మోడళ్లను నియంత్రించేలా, హ్యాండ్స్-ఫ్రీ అసిస్టెన్స్‌ను అందించేలా రూపొందించారు. ఈ ఏడాది చివరిలో వీటిని ప్రపంచానికి పరిచయం చేసి, 2027 ప్రారంభంలో మార్కెట్లోకి వీటిని విడుదల చేసే అవకాశం ఉంది. 'స్మార్ట్ పికాచు' అందించిన సమాచారం ప్రకారం చైనాలో ఇటీవల దాఖలైన ఒక పేటెంట్ ఫైలింగ్‌లో 'డైమ్' అనే పేరు వెలుగులోకి వచ్చింది. భారీ స్థాయిలో హార్డ్‌వేర్ పరికరాలను నేరుగా మార్కెట్లోకి తెచ్చే కంటే, వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ఇయర్‌బడ్స్ లాంటి సాధారణ పరికరంతో రంగప్రవేశం చేయాలని ఓపెన్ ఏఐ భావిస్తోంది. తక్కువ ఖర్చుతో సాంకేతిక ఇబ్బందులు లేకుండా హార్డ్‌వేర్ మార్కెట్‌ను చేజిక్కించుకోవడమే కంపెనీ వ్యూహమని తెలుస్తోంది. ఇవి వాయిస్ ఇంటరాక్షన్లపై దృష్టి సారిస్తూ, వినియోగదారులకు రియల్ టైమ్ ఏఐ సేవలను నేరుగా చెవి దగ్గరికే చేర్చనున్నాయి. గతంలో ఓపెన్ ఏఐ స్మార్ట్‌ఫోన్ తరహాలో ఉండే శక్తివంతమైన ఏఐ డివైజ్‌ను తీసుకువస్తుందనే ప్రచారం జరిగింది. అయితే హై బ్యాండ్‌విడ్త్ మెమరీ (హెచ్‌బీఎం)కొరత కారణంగా విడిభాగాల ధరలు విపరీతంగా పెరగడంతో ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం వాయిదా పడినట్లు సమాచారం. తయారీ వ్యయం కారణంగా కంపెనీ ప్రస్తుతానికి తన నిర్ణయాన్ని మార్చుకుని, 2026లో సరళమైన వెర్షన్ (డైమ్ ఇయర్‌బడ్స్)ను లాంచ్ చేయాలని నిశ్చయించుకుందని సమాచారం. ఓపెన్ ఏఐ చీఫ్ గ్లోబల్ అఫైర్స్ ఆఫీసర్ క్రిస్ లెహనే గతంలోనే కంపెనీ తొలి హార్డ్‌వేర్ ఉత్పత్తిపై పనిచేస్తున్నట్లు ప్రకటించారు. అయితే అప్పట్లో దాని ఆకారం లేదా ఫీచర్ల గురించి ఎటువంటి స్పష్టత ఇవ్వలేదు. ఈ ఏడాదిలోనే ఆ పరికరాన్ని ఆవిష్కరిస్తామని ఆయన పేర్కొన్నప్పటికీ, లాంచ్ తేదీని వెల్లడించలేదు. ప్రస్తుతం 'డైమ్' బ్రాండింగ్‌తో వస్తున్న ఇయర్‌బడ్స్ వార్తలపై ఓపెన్ ఏఐ ఇంకా స్పందించాల్సి ఉంది. ఆపిల్ మాజీ డిజైన్ హెడ్ జోనీ ఐవ్ నేతృత్వంలో ఈ నూతన పరికరాలు రూపుదిద్దు కుంటున్నాయనే వార్తలు టెక్ ప్రపంచంలో సంచలనంగా మారాయి. కాగా డైమ్ ఇయర్‌బడ్స్ అందుబాటులోకి వస్తే, అవి స్మార్ట్ ఫోన్ల వినియోగానికి చెక్ పెట్టనున్నాయనే వాదన వినిపిస్తోంది.

# ఏఐ పెట్టుబడుల్లో భారత్ - 8

**అగ్రస్థానాల్లో అమెరికా, సింగపూర్**
**వరల్డ్ ఎకనమిక్ ఫోరం తాజా నివేదిక**
**2035 నాటికి భారత జీడీపీకి ఏఐ ఊతం**
**జీడీపీలోకి రానున్న రూ.50 లక్షల కోట్లు**
**పీడబ్ల్యూసీ**

కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో ప్రపంచ దేశాల మధ్య పోటీ వేగంగా పెరుగుతున్న వేళ.. పెట్టుబడుల పరంగా భారత్ కూడా ఈ రేసులో ముందంజలోనే ఉందని వరల్డ్ ఎకనమిక్ ఫోరం వెల్లడించింది. 2010 నుంచి 2024 వరకు ఏఐలో అత్యధిక పెట్టుబడులు (జీడీపీలో శాతంగా లెక్కించినప్పుడు) పెట్టిన 11 దేశాల జాబితాలో భారత్‌కు 8వ స్థానం దక్కింది. మరోపక్క.. ఏఐ మనదేశ ఆర్థిక వ్యవస్థకు భారీ ఊతమివ్వనుందని పీడబ్ల్యూసీ ఇండియా తెలిపింది. 2035 నాటికి ఏఐ వల్ల దేశ జీడీపీలోకి సుమారు రూ.50 లక్షల కోట్లు అదనంగా చేరే అవకాశం ఉందని అంచనా వేసింది.

దావోస్‌లో.. ప్రముఖ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ సంస్థ బెయిన్ అండ్ కంపెనీతో కలిసి వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఓ శ్వేత పత్రం విడుదల చేసింది. దాని ప్రకారం.. 2010 నుంచి 2024 వరకు ఏఐలో పెట్టుబడుల పరంగా అమెరికా, సింగపూర్, దక్షిణ కొరియా, చైనా తొలి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. ఇదే సమయంలో.. భారత్‌లో ఏఐ పెట్టుబడులు జీడీపీలో 1.2 నుంచి 1.8 శాతం వరకు ఉన్నాయి. అమెరికాలో ఇది రికార్డు స్థాయిలో 3.4 నుంచి 5.1 శాతం, సింగపూర్‌లో 3.1 నుంచి 4.6 శాతం వరకు ఉంది.



### అమెరికా, చైనా దూకుడు

2010--2024 మధ్య కాలంలో ఏఐ రంగంలో పెట్టుబడులు ఏడాదికి సగటున 33 శాతం చొప్పున పెరిగాయని శ్వేతపత్రం తెలిపింది. ఏఐ రంగం అత్యంత ఖరీదైనదనీ, భారీగా పెట్టుబడులు అవసరమైనప్పటికీ తక్షణ లాభాలపై స్పష్టత లేదని పేర్కొనడం విశేషం. కానీ, అమెరికా, చైనా ఈ రంగంలో భారీ పందాలు కాస్తున్నాయి. 2010 నుంచి ఇప్పటివరకు పెట్టిన మొత్తం ఏఐ పెట్టుబడుల్లో 65 శాతం ఈ రెండు దేశాలదే కావడమే అందుకు నిదర్శనం.

### మూడేళ్లలో రూ. 6 లక్షల కోట్లు

భారత్‌లో వచ్చే మూడేళ్లలో రూ.6.14 లక్షల కోట్లకుపైగా ఏఐ పెట్టుబడులు వాస్తవ రూపం దాల్చనున్నాయని వరల్డ్ ఎకనమిక్ ఫోరం అంచనా వేసింది. అలాగే ఏఐకి అవసరమైన అధునాతన చిప్‌లకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, హార్డ్‌వేర్ రంగంలో పెట్టుబడులు ఏటా 15 నుంచి 25 శాతం వరకు పెరిగే అవకాశముందని తెలిపింది.

### ఆర్థిక వ్యవస్థకూ ఊతం

భారత్ ఆర్థిక వ్యవస్థకు ఏఐ భారీ ఊతమివ్వనుందని పీడబ్ల్యూసీ ఇండియా అంచనా వేసింది. 2035 నాటికి ఏఐ వల్ల దేశ జీడీపీలోకి రూ.50 లక్షల కోట్లకుపైగా అదనంగా వచ్చి చేరే అవకాశం ఉందని వెల్లడించింది. వ్యవసాయం, విద్య, ఇంధనం, ఆరోగ్యం, తయారీ రంగాల్లో ఏఐ వినియోగం వేగంగా పెరిగితే ఈ వృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంది. 2050 నాటికి 160 కోట్ల జనాభాకు ఆహారం అందించాలంటే వ్యవసాయ ఉత్పత్తిని 70 శాతం వరకు పెంచాల్సి ఉంటుందని, దీనికి డిజిటల్ సాంకేతికతలు, ముఖ్యంగా ఏఐ అవసరమని పేర్కొంది. అలాగే విద్య, వైద్య రంగాల్లోనూ ఏఐ కీలకపాత్ర పోషించనుందని వివరించింది.

**ఏఐ.. పెట్టుబడులు ఇంతింతై!**

| | దేశం | జీడీపీలో పెట్టుబడి శాతం |
|---|---|---|
| 1 | అమెరికా | 3.4 - 5.1 |
| 2 | సింగపూర్ | 3.1 - 4.6 |
| 3 | దక్షిణ కొరియా | 2.2 - 3.3 |
| 4 | చైనా | 1.7 - 2.6 |
| 5 | యూఏఈ | 1.5 - 2.3 |
| 6 | జపాన్ | 1.5 - 2.2 |
| | కెనడా | 1.5 - 2.2 |
| 7 | యూకే | 1.4 - 2 |
| 8 | భారత్ | 1.2 - 1.8 |
| 9 | యూరప్ (యూకే మినహా) | 1.1 - 1.6 |
| 10 | బ్రెజిల్ | 0.7 - 1.1 |

ఆధారం: వరల్డ్ ఎకనమిక్ ఫోరం శ్వేతపత్రం

ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్ల వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం ఇప్పటివరకు మొత్తంగా రూ.55 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారు.

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న 'భారీ డేటా సెంటర్ల' సంఖ్య 1,136 కాగా 2030 నాటికి ఇది 2,000 దాటొచ్చని అంచనా.

## నిరుపేద పద్మశాలి కుటుంబానికి ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం రూ. 8,000 ఆర్థిక సాయం



ముదిగొండ , ఆగస్టు 20 : లోకల్ గైడ్:ముదిగొండ: ముదిగొండ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన నిరుపేద పద్మశాలి ఆడెపు వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందగా, వారి అంత్యక్రియల (దహన సంస్కారాల) నిమిత్తం ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం రూ. 8,000 ఆర్థిక సహాయాన్ని అందించింది. తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు ఈ మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ఆర్థిక సహకారాన్ని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కమిటీ మరియు విశ్రాంత ఉద్యోగ విభాగం సమకూర్చాయి. ఈ సందర్భంగా తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి మాట్లాడుతూ: గత 15 సంవత్సరాలుగా సంఘం ఆధ్వర్యంలో నిరంతరం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆపదలో ఉన్న పద్మశాలి కుల బాంధవులను అన్ని విధాలా ఆదుకుంటామని, ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు పెండం జనార్ధన్, విశ్రాంత ఉద్యోగ విభాగ ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి కొండలరావు, యూత్ విభాగం అధ్యక్షుడు పులిపాటి సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శి చందా వీరభద్రం, నాయకులు మసనం సీతారాములు, పంతంగి అశోక్, వేణు, మోరం పాపారావు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భీమారం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిసిపి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం మంచిర్యాల జోన్,జైపూర్ సబ్‌డివిజన్ పరిధిలోని భీమారం పోలీస్ స్టేషన్‌ను మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ గురువారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిశుభ్రత,రికార్డుల నిర్వహణ వివిధ విభాగాల పనితీరు,సిబ్బంది కిట్ సామగ్రి,దుస్తుల ధరింపు,క్రమశిక్షణ తదితర అంశాలను పరిశీలించారు.పోలీస్ అధికారులు,సిబ్బందితో మాట్లాడి విధుల నిర్వహణ,పనితీరు,సంక్షేమానికి సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలు,ముఖ్యమైన రికార్డులు,కేసు దస్త్రాలను పరిశీలించారు.పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులు,కేసులను సకాలంలో పరిష్కరించాలని,కేసులు ఇతర వివరాలను సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.నాణ్యమైన దర్యాప్తు చేపట్టి,న్యాయస్థానాలతో సమన్వయంతో పనిచేస్తు కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి,బాధితులకు రక్షణ కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని డీసీపీ పేర్కొన్నారు.ఈ తనిఖీలో జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు,సిఐ నవీన్,ఎస్ఐ రాజేందర్ పాల్గొన్నారు.

## 84 అవార్డులు సాధించడం గర్వకారణం

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.ఫోటోగ్రఫీ వృత్తిలో సుదీర్ఘకాలంగా విశేష ప్రతిభ కనబరుస్తూ జాతీయ రాష్ట్ర స్థాయిలో 84 అవార్డులు సాధించడం గర్వకారణమని రాష్ట్ర రోడ్లు--భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీల్లో రెండు అవార్డులు సాధించిన సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కంది భజరంగ్ ప్రసాద్ను గురువారం మంత్రి తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఫోటోగ్రఫీని వృత్తిగా ఎంచుకుని సమాజంలోని అనేక ముఖ్యమైన సంఘటనలను తన కెమెరా ద్వారా ప్రజల ముందుకు తీసుకువచ్చిన భజరంగ్ ప్రసాద్ సేవలు అభినందనీయమన్నారు. ఫోటోగ్రఫీ రంగంలో కొనసాగుతూ 84 అవార్డులు సాధించడం ఆయన ప్రతిభకు, అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఒక మంచి ఫోటో ఒక సంఘటనను మాత్రమే కాకుండా, ఆ కాలాన్ని, సమాజ పరిస్థితులను భవిష్యత్ తరాలకు గుర్తుండేలా చేస్తుందని మంత్రి అన్నారు. ఫోటో జర్నలిస్టులు ఎదుర్కొనే సవాళ్లను అధిగమిస్తూ నిబద్ధతతో పనిచేస్తున్న భజరంగ్ ప్రసాద్‌ను అభినందించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని అవార్డులు సాధించి నల్లగొండ జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.తాజాగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీల్లో రెండు అవార్డులు సాధించడం పట్ల మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుమ్మల మోహన్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ కార్పొరేటర్లు అల్లి సుభాష్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు వంగాల అనిల్ రెడ్డి, అల్లి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## విషాదం వెంట విషాదం.. తల్లిదండ్రులను కోల్పోయిన కుటుంబం

### భార్య మృతిని మరువకముందే భర్త మృతి

### నరసింహారావు మృతి బాధాకరం: మెరుగు సత్యనారాయణ



ఖమ్మం జిల్లా, కారేపల్లి, ఆగస్టు 20 (లోకల్ గైడ్) : కారేపల్లి గ్రామానికి చెందిన భవనాసి నరసింహారావు (70) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. కొద్ది రోజుల క్రితమే ఆయన సతీమణి లక్ష్మి మృతి చెందగా, ఆ విషాదం నుంచి కుటుంబం కోలుకోకముందే నరసింహారావు కూడా మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ నరసింహారావు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ.. కొద్ది రోజుల వ్యవధిలోనే భార్యాభర్తలు మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. నరసింహారావు మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు కుమారులు, ఒక కుమార్తెకు ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు.నివాళులర్పించిన వారిలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, స్థానిక సర్పంచ్ మేదరి వీరప్రతాప్ టోనీ, ముక్క సీతారాములు, షేక్ బందెల్లి, పాసిని నాగేశ్వరరావు, ఇమ్మడి తిరుపతిరావు, షేక్ తాజుద్దీన్, నల్లబెల్లి ప్రతాప్, బట్టు రామ, మోతిలాల్, సుశీల తదితరులు ఉన్నారు.

## నగర మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ

చిన్న వయసులోనే దేశానికి నాయకత్వం వహించి దేశ అభివృద్ధి కోసం ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన రాజీవ్ గాంధీ సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఆయన ఆశయ సాధనం కోసం మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు లిఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసిలు గుమ్మల మోహన్ రెడ్డి,వంగూరి లక్ష్మయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, కార్పొరేటర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసాని వేణుగోపాల్ రెడ్డి, బొజ్జ శంకర్ ,అల్లి సుభాష్ యాదవ్, మామిడి కార్తీక్, ఇటికాల శ్రీనివాస్, రేగట్టే లింగస్వామి గౌడ్, గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి,కత్తుల కోటి, పాదం అనిల్, సంకు ధనలక్ష్మి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కె.వి.ఆర్ సతీష్, వంగాల అనిల్ రెడ్డి,కంచర్ల ఆనంద్ రెడ్డి, ముజ్జు, సిద్ధార్థతో పాటు పలువురు మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సాంకేతిక రంగాల మూలపురుషుడు రాజీవ్ గాంధీ.

### నల్గొండ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82 వ జయంతి పురస్కరించుకొని నల్గొండ జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్ లో వారి చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించిన నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత.అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు దేశం ఆర్థికంగా,శాస్త్ర,సాంకేతికంగా పురోగమించడానికి రాజీవ్ గాంధీ కృషి చేశాడని కొనియాడారు టెలిఫోన్,కంప్యూటర్ లాంటి ఆధునిక సాంకేతిక రంగాలను భారత్ లో ప్రవేశపెట్టి దేశ అభివృద్ధికి పాటుపడిన గొప్ప నేత అని అన్నారు.21 సంవత్సరాలకు ఉన్న ఓటు హక్కును 18 సంవత్సరాలు చేసి యువతను దేశ రాజకీయాల్లో భాగస్వామ్యం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. దేశం కోసం బలి ధనం చేసిన రాజీవ్ గాంధీని దేశం ఎప్పటికీ మరువబోదని అన్నారు. .ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు జిల్లాపల్లి పరమేష్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు చింత యాదగిరి,జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ముంతాజ్ అలీ,జిల్లా ప్రధాన కార్యదర్శి దొండ రమేష్,జిల్లా కార్యదర్శి దామనూరి అశోక్, పగిళ్ల రాజు,చర్లపల్లి గౌతమ్,పళ్ళ రవితేజ,ఎండి అజీజ్,మట్టపల్లి నాగరాజ్,శ్రీనివాస్,వేముల గోపీనాథ్,ఇందనూరి శ్రీను, బోడ అరుణ్,జమ్మూ అశోక్,లింగస్వామి,యాదగిరి,మాచగిరి,గణపురం మహేష్,పున్న గణేష్,కత్తుల గణేష్,అనిల్ కుమార్,నల్లబోతు శంకర్, అకంటి సైదులు,యశ్వంత్, రాజేష్,బాలకృష్ణ,పులుసు నాగార్జున,సచిన్,వినీత్, శరత్, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతల ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘం కృషి

### 10 మంది రైతులకు రూ.62.80 లక్షల దీర్ఘకాలిక రుణాల చెక్కుల పంపిణీ

):ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు దీర్ఘకాలిక రుణాల చెక్కులను గురువారం పంపిణీ చేశారు. సంఘ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి 10 మంది రైతులకు మొత్తం రూ.62.80 లక్షల విలువైన దీర్ఘకాలిక రుణాల చెక్కులను అందజేశారు.ఈ రుణాల ద్వారా ఎల్లారెడ్డిపేటకు చెందిన ముగ్గురు, నారాయణపూర్‌కు చెందిన ఒకరు, బొప్పాపూర్‌కు చెందిన ఇద్దరు, పదిరకు చెందిన ఒకరు, బండలింగంపల్లికి చెందిన ఇద్దరు, సింగారానికి చెందిన ఒక రైతు లబ్ధి పొందారు.ఈ సందర్భంగా గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రైతుల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడటంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి సహకార సంఘం ద్వారా పెద్దఎత్తున దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నామని తెలిపారు. రైతులు వ్యవసాయంతో పాటు డైరీ, గొర్రెల పెంపకం, పట్టు పురుగుల పెంపకం, కోళ్ల పెంపకం వంటి అనుబంధ రంగాల్లోనూ అభివృద్ధి సాధించాలని సూచించారు.బోరు మోటార్లు, పైప్‌లైన్లు, భూమి అభివృద్ధి, కర్షకమిత్ర, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు తదితర అవసరాల కోసం సహకార సంఘాల ద్వారా అందిస్తున్న దీర్ఘకాలిక రుణాలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు కనకట్ల సుధాకర్, గంద్ర ప్రభాకర్‌రావు, రైతులు దొమ్మటి లక్ష్మి--దేవయ్య, బందారపు భానుచందర్, బాధ రాజయ్య, ద్యాగాల లక్ష్మి, లంబ పర్వతాలు, సంఘ సెక్రటరీ అజయ్‌కుమార్, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాచర్ల బొప్పాపూర్‌లో వెంచర్ల హద్దుల తొలగింపు.

### పంచాయతీ స్థలాల పరిరక్షణకు నూతన పాలకవర్గం చర్యలు.

ఎల్లారెడ్డిపేటఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో గత పంచాయతీ పాలకవర్గం హయాంలో ఏర్పాటు చేసిన వెంచర్లలో ప్లాట్ల హద్దు రాళ్ల తొలగింపు, గ్రామ పంచాయతీకి కేటాయించిన స్థలాల పరిరక్షణ అంశం చర్చనీయాంశంగా మారింది. నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గంలోని సర్పంచ్ భర్త, పలువురు వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కలిసి కొన్ని వెంచర్లలోని ప్లాట్ల హద్దు రాళ్లను తొలగించినట్లు గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు తెలిపారు.వెంచర్లు ఏర్పాటు చేసిన సమయంలో ఒక వెంచర్‌లో గ్రామ పంచాయతీకి కేటాయించిన సుమారు 700 గజాల స్థలాన్ని కాపాడేందుకు నూతన పాలకవర్గం హద్దు రాళ్లు ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి భర్త, బీఆర్ఎస్ నాయకుడు ఇల్లందుల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.పంచాయతీ స్థలం లేకపోవడంతో హద్దు రాళ్ల తొలగింపు.గండి కోట రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెంచర్లలో గ్రామ పంచాయతీకి కేటాయించాల్సిన స్థలం లేకపోవడంతో, ప్లాట్ల హద్దు రాళ్లను గ్రామ పంచాయతీ పాలకవర్గం సహకారంతో పూర్తిగా తొలగించినట్లు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అదే సమయంలో మంద రాజుకు సంబంధించిన స్థలంలో ఏర్పాటు చేసిన వెంచర్‌లో గ్రామ పంచాయతీకి కేటాయించిన 700 గజాల స్థలాన్ని పరిరక్షించేందుకు హద్దు రాళ్లు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.పంచాయతీ కార్యదర్శి పాత్రపై గ్రామస్థుల విమర్శలు.ఈ వెంచర్లు ఏర్పాటు చేసిన సమయంలో రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన సంతోష్ ప్రస్తుతం కూడా ఇదే గ్రామంలో విధులు నిర్వహిస్తున్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఆయనకు తెలియకుండా వెంచర్లు ఎలా ఏర్పాటయ్యాయి? గ్రామ పంచాయతీకి కేటాయించిన స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ వాటి పరిరక్షణలో నిర్లక్ష్యం

## ఇందిరమ్మ కాలనీలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు.

ఆగస్టు 20: ఎల్లారెడ్డిపేట మండలంలోని ఇందిరమ్మ కాలనీలో ఇష్టానుసారంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు, అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన మరమ్మతు సమస్యలను పరిష్కరించాలని గ్రామసభలలో పలుమార్లు గ్రామపంచాయతీ దృష్టికి తీసుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు.అలాగే సమస్యలను గ్రామపంచాయతీ గ్రూపుల్లో కూడా పలుమార్లు ప్రస్తావించి, విద్యుత్ స్తంభాలు, వైర్లను సక్రమంగా అమర్చడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన మరమ్మతులు చేపట్టాలని కోరినట్లు పేర్కొన్నారు.ఈ సమస్యలపై స్పందించిన గ్రామ సర్పంచ్, ఎన్‌పీడీసీఎల్ ఏఈ, లైన్‌మెన్లు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఇందిరమ్మ కాలనీలో విద్యుత్ సమస్యలను పరిశీలించారు. సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టారు.కాలనీవాసులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై స్పందించి, పరిష్కారానికి చర్యలు తీసుకున్న గ్రామ సర్పంచ్, ఎన్‌పీడీసీఎల్ ఏఈ, లైన్‌మెన్లు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో పలువురు ఎస్ఐల బదిలీలు

ఆగస్టు 20: రాజన్న సిరిసిల్ల జిల్లాలో పలువురు సబ్‌ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గురువారం మధ్యాహ్నం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో పోలీస్ శాఖలో పరిపాలనా అవసరాల దృష్ట్యా ఈ బదిలీలు చేపట్టారు.వేములవాడ రూరల్ ఎస్ఐగా పనిచేస్తున్న వెంకట్రాజంను సిరిసిల్ల టౌన్ ఎస్ఐగా బదిలీ చేశారు. అలాగే ఉపేంద్ర చారిని తంగళ్లపల్లి నుంచి ఇల్లంతకుంట ఎస్ఐగా, అశోక్‌ను ఇల్లంతకుంట నుంచి తంగళ్లపల్లి ఎస్ఐగా బదిలీ చేశారు.అదేవిధంగా ప్రశాంత్‌రెడ్డిని కొనరావుపేట నుంచి వేములవాడ రూరల్ ఎస్ఐగా, రామ్మోహన్‌ను వేములవాడ టౌన్ నుంచి కొనరావుపేట ఎస్ఐగా బదిలీ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన అధికారులు వెంటనే తమకు కేటాయించిన స్థానాల్లో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

## నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు

గౌరవ డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి గారి ఆదేశాల మేరకు డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి ఇటీవల హుస్సేన్‌నగర్ సర్పంచ్ మల్లేష్ అమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకుని, వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే తాళ్లరామడుగులో ఇటీవల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండారి నరేష్ తండ్రి ఇటీవల మరణించిన విషయాన్ని తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మాజీ సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంగారం రవి , తాళ్లరామడుగు సర్పంచ్ బకారం వరలక్ష్మి సంతోష్ , ఉపసర్పంచ్ నవీన్ , నిజామాబాద్ రూరల్ యూత్ అధ్యక్షులు తుంపల్లి మహేందర్ , కిషోర్ గౌడ్ , గడుకోల్ సర్పంచ్ లతా శంకర్ , గడ్డమీద తండా సర్పంచ్ కేతావత్ రాంసింగ్ , సర్పంచ్ తండా సర్పంచ్ మలావత్ శోభా జీవన్ నాయక్ , పాపా గంగారెడ్డి గారు, హుస్సేన్ గంగారెడ్డి, జీజదీవినోద్ తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక ప్రజా ఉద్యమాలకు సంసిద్ధమవుదాం

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20: ఎమ్మార్పీఎస్ సంస్థాగత నూతన నిర్మాణంలో భాగంగా ఎల్లారెడ్డిపేట పట్టణ కమిటీని ఏర్పాటు చేశారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా ఇన్‌చార్జి పుట్ట రవి మాదిగ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పట్టణ అధ్యక్షుడిగా జేరిపోతుల సతీష్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ కుల, వర్గ, లింగ, మత వివక్షలకు వ్యతిరేకంగా పీడిత వర్గాల హక్కుల కోసం నిరంతరం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సామాజిక, ఆర్థిక వివక్షలు లేని సమాజ నిర్మాణానికి దీర్ఘకాలిక పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు.సమావేశంలో నూతన కమిటీ సభ్యులు, కులబంధువులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 22.న సబ్ జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్ల ఎంపికలు.

ఈ నెల 22న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా బాలుర మరియు బాలికల బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపికలను విజయ్ హై స్కూల్ ఆర్మూర్ లో నిర్వహించడం జరుగుతుంది.ఎంపికలో పాల్గొనే క్రీడాకారుల వయస్సు 02/01/ 2011 తేదీ తర్వాత జన్మించిన వారు అర్హులు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 28వ తేదీ నుండి 30వ తేదీ వరకు సంగారెడ్డి

## తిమ్మాపూర్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు20(లోకల్ గైడ్ న్యూస్):పల్లె పల్లెకు పొన్నం అన్న పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష.హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో పల్లె పల్లెకు పొన్నం అన్న -పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో గ్రామంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.అనంతరం గ్రామ ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తిమ్మాపూర్‌లో ప్రభుత్వ పథకాల అమలు-ప్రగతి నివేదికగ్రామంలో ఇప్పటివరకు అమలైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు ప్రగతి నివేదికను మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సమర్పించారు.పెన్షన్లు: 289 మందికి నెలకు రూ.6.92 లక్షల మేర పెన్షన్లుఅందుతున్నాయి.ఇందిరమ్మ ఇళ్లు: 14 ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటికే పూర్తయ్యాయి. త్వరలో రెండో దశ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ ప్రారంభం కానుందని మంత్రి తెలిపారు.గృహజ్యోతి: 217 కుటుంబాలకు రూ.21.11 లక్షలువిడుదలయ్యాయి.రూ.500కే గ్యాస్ సబ్సిడీ: 272 కుటుంబాలకు రూ.5.96 లక్షలువిడుదలయ్యాయి.ఆయిల్‌పామ్ సబ్సిడీ: ఇద్దరు రైతులకు రూ.93 లక్షలువిడుదలయ్యాయి.ఇతర పథకాలు: రూ.14 లక్షలువిడుదలయ్యాయి.మహిళా సంఘాల బ్యాంక్ లింకేజీ: రూ.65.18 లక్షలు విడుదలయ్యాయి.రైతు భరోసా: గ్రామంలో ఇప్పటివరకు రూ.22.22 కోట్లు విడుదలయ్యాయి.రైతు బీమా: ఒక రైతు కుటుంబానికి రూ.5 లక్షలుమంజూరయ్యాయి.రైతు రుణమాఫీ: గ్రామంలో రూ.2.11 కోట్ల రుణమాఫీ పూర్తయింది.సన్న వడ్ల బోనస్:రూ.49 లక్షలువిడుదలయ్యాయి.నూతన రేషన్ కార్డులు: 46 కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయి.భూభారతి: 13 దరఖాస్తులు క్లియర్ చేయబడ్డాయి.కళ్యాణలక్ష్మి: 18 మందికి చెక్కులు విడుదలయ్యాయి.గ్రామ సమస్యలపై మంత్రి హామీలుతిమ్మాపూర్ గ్రామంలో అంతర్గత రోడ్లు నిర్మించాలని, స్మశానవాటిక ఏర్పాటు చేయాలని, మహిళా సంఘాలకు వీఓ భవనాలు నిర్మించాలని గ్రామస్థులు మంత్రిని కోరారు. పాఠశాల ప్రాంతంలో వీఓ భవనం నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరగా మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పోచమ్మ ఆలయానికి రోడ్డు నిర్మాణం చేపడతామని తెలిపారు.నీటి సంరక్షణ, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి,జలసిరి కార్యక్రమం కింద ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత నిర్మించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.ఇందుకోసం ప్రభుత్వం రూ.6,500 ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ప్రతి పొలంలో ఫామ్ కుంటలునిర్మించుకోవాలని రైతులకు సూచించారు.రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. తిమ్మాపూర్ గ్రామంలో కొత్తగా 14 ఫామ్ కుంటలు మంజూరైనట్లు తెలిపారు.అర్హులందరూ పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలి,ఈ నెల 31వ తేదీ వరకు పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి వెల్లడించారు. వితంతువులు, ఒంటరి మహిళలు, హెచ్ఐవీ బాధితులు, తలసేమియా బాధితులు, దివ్యాంగులు తదితర అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆయిల్‌పామ్, సోలార్‌పై అవగాహన,రైతులు ఆయిల్‌పామ్ సాగును పెంచుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆయిల్‌పామ్ సాగు ద్వారా దీర్ఘకాలికంగా నెలవారీ ఆదాయం వచ్చేలా రైతులకు ప్రయోజనం ఉంటుందని తెలిపారు.అలాగే పీఎం సూర్య ఘర్ పథకం కింద ఇళ్లపై సోలార్ విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముప్పు మానస- మహేందర్, గూడెం సుమలత ఉపసర్పంచ్, వీరమల్ల రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తిమ్మాపూర్ గ్రామ వార్డు మెంబర్లు, బండి పుష్పలీల, గాజుల రఘునా, కొలుగూరి రమేష్, దామెర తరుణ్, శ్రీరాముల కృష్ణమూర్తి, పులి చేరు మౌనిక తో పాటు, జడ్పీ సీఈవో , జిల్లా అధికారులు, వివిధ శాఖల మండల అధికారులు, గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి సాంకేతిక విప్లవాన్ని తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్.దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.భారత మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా గురువారం నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో రాజీవ్ గాంధీ విగ్రహానికి మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, పలువురు పార్టీ నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ నవభారత నిర్మాత, యువ సాధికారతకు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. దేశంలో ఐటీ రంగానికి ఆనాడే పునాదులు వేసి సాంకేతిక విప్లవానికి నాంది పలికాడని అన్నారు. గ్రామాల అభివృద్ధి,పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశాడని పేర్కొన్నారు.దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విశ్వసించిన రాజీవ్ గాంధీ యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించాడని తెలిపారు. దేశానికి ఆయన చేసిన సేవలు స్ఫూర్తిదాయకం, చిరస్మరణీయమని అన్నారు.దేశం కోసం రాజీవ్ గాంధీ ప్రాణాలర్పించారని, ఆయనది త్యాగాల కుటుంబమని పేర్కొన్నారు.రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ పార్టీ ఏకైక లక్ష్యమని,ఆ దిశగా పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.దేశ ఐక్యత కోసం రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత్ జూడో యాత్ర నిర్వహించారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని, అన్ని మతాలను, కులాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు.ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కులాలు,మతాల పేరుతో ఓట్లు అడుగుతూ మతోన్మాదిగా వ్యవహరిస్తుందని విమర్శించారు.సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిన దేవత అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు పోతుందన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\